
శ్యామలా నగలు
శ్రీ శ్యామలా గోల్డు కవరింగ్ వర్క్సు

స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక అనుబంధంతో సహా
VISALAANDHRA Phone No. 5301
ఉ ద య ం
★ ★ Regd No. H. 203

విశాలాంధ్ర

703301

రుచిలో! శుచిలో!! మీ అందరి మన్ననల పొందిన!!!
హోటల్ నవయుగ } మింటరీ భోజన విశ్రాంతి భవనం
నాజ్ సెంటర్ :: స్టేషను రోడ్ :: గుంటూరు-1
PHONE : 21315.
గార్డెన్ వసతి గలదు
త్వరలో 'బార్' ప్రారంభించబడును

సంపుటి 20 సంచిక 129 ‖ విజయవాడ 15-8-1970 శనివారం ‖ 16 పేజీలు 18 పై.

లక్నోలో కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ డాంగే అరెస్టు

బీహార్‌లో ఒక్కరోజులోనే 2 వేల ఎకరాల ఆక్రమణ

న్యూఢిల్లీ, ఆగస్టు 14

బీహార్‌లోని దర్భాంగా, హజారీబాగ్, బాగల్‌పూర్, మాంఘీర్, షాహాబాద్, పాట్నా వగైరా జిల్లాలలో నిన్న ఒక్కరోజునే 2 వేల ఎకరాల భూమిని భూమిలేని పేదలు, పేద రైతులు ఆక్రమించుకున్నారని కమ్యూనిస్టు పార్టీ పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

భూస్వామి ఆక్రమించుకున్న భూదాన్ భూములను పునరాక్రమించుకునే సందర్భంగా ఆరుగురు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను తీవ్రంగా కొట్టటం జరిగిందని ఆ ప్రకటనలో తెలియజేశారు. ఈ సంఘటన దాఘారి అంచాల్‌లోని జైఘాట్‌లో జరిగింది.

స్వతంత్ర [illegible] శాసన సభ్యులు శ్రీ యశ్వంత్‌కుమార్ చౌదరికి చెందిన 250 ఎకరాల గైర్‌మజూరా భూములను కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు నేడు ఆక్రమించుకున్నారు.

దర్భాంగా జిల్లాలోని దిల్సింగ్‌సరాయ్‌వద్ద యీ ఆక్రమణ జరిగింది.

హర్యానాలో 111 మంది అరెస్టు

హర్యానాలో యింతవరకు భూ ఆక్రమణోద్యమం సందర్భంగా యీ రోజు వరకు 111 మందిని అరెస్టుచేశారు.

హిస్సార్ జిల్లాలోని ఒక గ్రామంలో భూమిని ఆక్రమించుకున్న సందర్భంగా 21 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలను అరెస్టు చేశారు.

బీహారులో అరెస్టుల సంఖ్య పెరుగుదల

బీహారులో భూ ఆక్రమణోద్యమ సందర్భంగా అరెస్టు అయిన వారి సంఖ్య 903 కి పెరిగింది.

రాష్ట్ర వ్యాపితంగా పరిస్థితి ప్రశాంతంగానే వున్నదని అధికార ప్రకటనలో తెలియజేశారు.

హైదరాబాద్‌లో 9 మంది విద్యార్థుల అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 14

భూ ఆక్రమణ ఉద్యమాన్ని బలపరుస్తూ నేటి ఉదయం యిక్కడ సచివాలయం ఎదుట విద్యార్థి ఫెడరేషన్ నాయకత్వాన జరిగిన ప్రదర్శన సందర్భంగా 9 మంది విద్యార్థులను అరెస్టుచేశారు.

అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ యిచ్చిన పిలుపు ననుసరించి సంఘీభావ దినోత్సవం జరిగింది.

బంజరు భూములను, ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయాలని ప్రదర్శకులు నినాదాలు యిచ్చారు.

భూ ఆక్రమణోద్యమం సందర్భంగా

లక్నో, ఆగస్టు 14

లఖింపూర్‌లోని బిర్లా క్షేత్రం ఆక్రమణకు నాయకత్వం వహించేందుకు నేటి ఉదయం ఇక్కడికి వచ్చిన భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ శ్రీపాద అమృత డాంగేను నేటి మధ్యాహ్నం ఇక్కడ పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు.

ఢిల్లీలో 11 మంది ధర్నా

న్యూఢిల్లీ, ఆగస్టు 14

భూ ఆక్రమణ ఉద్యమానికి సంఘీభావంగా నేటి ఉదయం యిక్కడ పాత సచివాలయం ఎదుట యువజన, విద్యార్థి సమాఖ్యలకు చెందిన 11 మంది ధర్నా ప్రారంభించారు.

ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ ధర్నా సాయంత్రం 5 గంటలకుముగిసింది. తదుపరి జరిగిన బహిరంగసభలో పార్లమెంటు సభ్యులు శ్రీ యస్. యం. బెనర్జీ తదితరులు ప్రసంగించారు.

చిట్టినగర్‌లో 8 ఎకరాల ఆక్రమణ

విజయవాడ, ఆగస్టు 14

విజయవాడ పాతబస్తీలోని చిట్టినగర్‌లో 400 వందలమంది పేదప్రజలు 8 ఎకరాల భూమిని ఆక్రమించారు.

ఈ సందర్భంగా పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బండి సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ మన్నెం నారయ్యతో సహా 15 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సంఘటన సాయంత్రం 5 గంటలకు జరిగింది.

పేద ప్రజలు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన 'భూ ఆక్రమణ ఉద్యమం' వర్ధిల్లాలి అని నినాదాలిచ్చుకుంటూ ఆ భూమిని ప్రవేశించి ఇండ్లు వేసుకొనడానికి కర్రలు పాతారు.

అరెస్టుచేసిన వారిని విజయవాడ తాలూకా పోలీసుస్టేషనులో ఉంచారు.

శ్రీ మైనేని లక్ష్మణస్వామి అరెస్టు

విజయవాడ, ఆగస్టు 14

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మైనేని లక్ష్మణస్వామిని ఈమధ్యాహ్నం నేడు అరెస్టు చేశారు.

శ్రీ లక్ష్మణస్వామిని విజయవాడ 3 వ టౌన్ పోలీసుస్టేషన్‌లో వుంచారు.

శ్రీ రాజేశ్వరరావు కార్యక్రమం

విజయవాడ, ఆగస్టు 14

భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు ఆగస్టు 19 వ తేదీ సాయంత్రం కృష్ణాజిల్లా మైలవరంలో జరిగే బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

ఒంగోలు సమీపాన లారీ ప్రమాదం

ముగ్గురు మృతి

హైదరాబాద్, ఆగస్టు 14

గుంటూరుజిల్లా ఒంగోలుకు 12 మైళ్ళ దూరంలో ఒక లారీకి టూరిస్టుబస్సు గుద్దుకొన్న ఫలితంగా ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. 12 మంది గాయపడ్డారని నేడిక్కడ పోలీసు కేంద్రకార్యాలయానికి అందిన సమాచారం తెలియజేసింది.

ఒంగోలు నుండి కావలి వెడుతున్న టూరిస్టు బస్సు వెనకవైపుగా లారీని గుద్దిన ఫలితంగా 14 మంది ప్రయాణీకులు గాయపడ్డారు.

సెలవు

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ రోజున మా కార్యాలయానికి సెలవు. ఆగస్టు 16 వ తేదీ విశాలాంధ్ర వెలువడదు. పునర్దర్శనం ఆగస్టు 17న.

మేనేజరు:
విశాలాంధ్ర

దేశాన్ని పీడిస్తున్న దారిద్ర్య, నిరుద్యోగ అరిష్టాలు

నిర్మూలనకు బృహత్పథకం అవసరమని రాష్ట్రపతి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 14

దారిద్ర్యం, నిరుద్యోగం అనే రెండు అరిష్టాలు దేశాన్ని పట్టి పీడిస్తున్నవనీ, వీటి నిర్మూలనకై బృహత్పథకం ఒకటి అవసరమని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు తమ స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో తెలియజేశారు.

ఎలాంటి దోపిడీలేని నూతన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాల్సిందిగా దేశప్రజలకు రాష్ట్రపతి పిలుపు ఇచ్చారు.

భారత స్వాతంత్ర్య దినోత్సవ 23 వ వార్షికోత్సవం సందర్భంగా దేశ ప్రజనుద్దేశించి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుండి ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

సత్వర ఆర్థికాభివృద్ధికి గాను మన దేశంలోని మానవ శక్తి నంతటినీ పూర్తిగా వినియోగించుకొనే ప్రధాన ఆశయంతో కార్యాచరణతో కూడిన కార్యక్రమాన్ని మనం రూపొందించాల్సి ఉందని ఉద్ఘాటించారు.

నిరుద్యోగం, పేదరికం అనే దుష్ట ద్వయం గుప్పెట్లో దేశం నలుగుతున్నదని రాష్ట్రపతి ఆవేదన ప్రకటించారు.

గత 23 సంవత్సరాలుగా భారతదేశం గొప్ప అభివృద్ధిని సాధించినప్పటికీ నిరుద్యోగం పేదరికం దేశాన్ని వెనక్కు లాగి వేస్తున్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు.

నిరుద్యోగం, పేదరికం నిర్మూలనకు సాహసంతోకూడిన బృహత్పథకం అవసరం అని రాష్ట్రపతి ఉద్ఘాటించారు.

దేశంలో ఏ విధమైన దోపిడీలేని స్వేచ్ఛాయుత నూతన సమాజాన్ని నిర్మించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో కృషిచేయాల్సిందిగా ఆయన దేశ ప్రజలకు పిలుపిచ్చారు.

కోట్లాది ప్రజల పేదరికంపై సుస్థిరమైన సామాజిక వ్యవస్థను నిర్మించడం సాధ్యపడదు. పేదరికం విద్వేషానికి, విద్వేషం దౌర్జన్యానికి కారణమౌతుంది అని రాష్ట్రపతి అన్నారు.

నిరుద్యోగాన్ని ఆదరణాత్మకమైన,

(మిగతా 2వ పేజీలో)

ఇదిగో
మీ పట్నానికి వస్తున్నది



ప్రారంభోత్సవం
ఆగష్టు 16 ఆదివారం
సాయంత్రం 4 గంటలకు
విశాఖపట్నం
అలంకార్ థియేటర్

శ్రీ జలగం వెంగళరావుగారు
ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి
ప్రారంభిస్తారు.

శ్రీ సాగి సూర్యనారాయణరాజుగారు
ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖామాత్యులు
అధ్యక్షత వహిస్తారు.

మార్గదర్శి ఉత్తమ సేవానిరతిని చూరగొనే మొదటివారు మీరేకండి! ఇప్పుడే మార్గదర్శి సభ్యులుగా చేరండి!!

ఉత్తమ సేవాసక్తి

మా ఖాతాదార్లకు ఉత్తమ సేవను సమర్పించడానికి మార్గదర్శిలోని మేమంతా గర్విస్తూ వుంటాం. అనుక్షణ సేవాసక్తి....విధేయత – కార్యదక్షత, ఈ లక్షణాలను మార్గదర్శి సభ్యులుగా మీరు మానుంచి ఆశించవచ్చును. మీకు ప్రత్యేక సమస్యలేవైనా ఉంటే, వాటిని గురించి చర్చించడంకన్న మా కానందం మరొకటి లేదు. ఏ చీటి మీ అవసరాలకు అనువైనదో తెల్సుకొనేందుకు మేం మీకు తోడ్పడతాం! మార్గదర్శి చిట్‌ఫండ్ ఉత్తమ సేవాసక్తిలో మిన్న అని గుర్తుంచుకోండి.

సంపూర్ణవిశ్వాసం

మార్గదర్శి చిట్‌ఫండ్ చిరకాలం నుంచీ సత్సాంప్రదాయాలకు, సేవాసక్తికి, విశ్వాస పాత్రతకు పేరుపొందిన సంస్థ. సంతృప్తి పొందిన సహస్రాది ఖాతాదార్లే, మార్గదర్శి విశ్వాస పాత్రతకు, విఖ్యాతికి సాక్షులు.

మంచి పెట్టుబడి

మార్గదర్శి చిట్‌ఫండ్ మీ పెట్టుబడికి అద్భుతమైన ఆదాయాన్నిస్తుంది. నెలనెలా సులభమైన వాయిదాలలో మీరు చక్కని పెట్టుబడి పెట్టవచ్చును. అయినా మీ డబ్బు మూలపడి ఉండదు. అక్కర పడినప్పుడు పాటద్వారా, మీరొక్కసారే లాభాన్ని పొందవచ్చును. మీ డబ్బు మూలపడి ఉండేలాగ ఎందుకు చేసుకొంటారు? మీ డబ్బు చేతికంది వచ్చేలా చూడండి. మార్గదర్శి చిట్‌ఫండ్‌లో చేరండి!

వివరాలకోసం మా కార్యాలయానికి దయచేయండి మా స్కీము వివరాలు మీకందించడం మా కానందం

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ ✻ విజయవాడ ✻ మెయిన్ రోడ్డు, విశాఖపట్నం 4

విశాలాంధ్ర

1970 ఆగస్టు 15 శనివారం

ఆగస్టు 15

ఈరోజే దేశమంతటా స్వతంత్ర దినోత్సవాలు జరుపుకోవలసిన రోజు.

ఉత్సవాలూ, వేడుకలూ జరగవలసిన రోజున దేశంలో అరెస్టులూ, దమనకాండ జరుగుతున్నదీ 24 వ స్వాతంత్ర్యోత్సవానికి ?

బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు-నెహ్రూ మాటల్లోనే-కావలి కుక్కలుగా వ్యవహరించిన సంస్థానాధిపతులకూ, జమీందార్లకూ భరణాల క్రిందా, భత్యాల క్రిందా ఆరువందల కోట్ల రూపాయలు చెల్లిస్తున్నారు.

సామాన్యుని మీద నడుము విరిగే పన్నుల భారంమాత్రం పడింది.

ప్రథమ స్వాతంత్ర్య దినోత్సవంనాడు పందొమ్మిదికోట్ల పెట్టుబడి గలిగిన బిర్లా ఈనాడు 575 కోట్ల పెట్టుబడికి అధినాథుడయ్యాడు.

ఆనాడు ఇరవై లక్షల్లోవున్న నిరుద్యోగుల సంఖ్య ఈనాటికి రెండు కోట్ల ఇరవై లక్ష లయింది.

ప్రణాళికలవల్ల దేశంలో పెరిగిన ఆదాయంలో నగానికిసగం 75 కుటుంబాలు దిగమింగుతున్నాయి.

మిగతా నగం యాభైకోట్ల జనసామాన్యం పంచుకోవాలి. పూట పస్తుల్తో కాలం గడిపాలి.

సారవంతమైన నేల - నిండు నీటి వనరులు - మెండు ఖనిజాలు - వున్న దేశం మూడు ప్రణాళికలు ముగిసినా తిండి గింజల కోసం దేశాల వెంట తిరిపెమెత్తుకోవటం తప్పలేదు, సుక్షేత్రాల వంటి భూములు బీళ్లుగానే పడివున్నాయి.

అరకబట్టి మెరకదున్నే శ్రమజీవికి సేద్యానికి చేతిలో భూమి లేదు. ఎలపటు దాపటుంటే ఏమో ఎరగని బిర్లాకు 80 వేల ఎకరాల భూమి భుక్తం చేశారు.

కరాచీ కాంగ్రెసు మహాసభలో ఆమోదించిన ప్రాథమిక హక్కుల తీర్మానం ఏమయింది?

ఫెయిజ్ పూర్ కాంగ్రెసు తీర్మానాలేమైనాయి?

అవడినుండి భువనేశ్వర్ దాకా ఏటేటా చేస్తున్న తీర్మానాలేమిటి? ఎన్నికలలో చేస్తున్న వాగ్దానాలేమిటి ? అధికారంలో వుండి ఇరవై మూడేళ్ళ ఆచరణ ఏమిటి ?

సామ్రాజ్యవాదుల కర్కశత్వాన్నెదిరించి అశేష త్యాగాలు చేసి సాధించిన స్వాతంత్ర్యానంతరం మన మాతృభూమిని గురించి కన్న కలలివేనా? ఊహించుకున్న స్వతంత్ర భారత స్వరూపం ఇదేనా ?

మన జాతీయోద్యమ లక్ష్యాలేమిటి?

దేశభక్తి అనీ, జాతీయతనీ, ప్రజాస్వామ్యమనీ, తియ్యని మాటలతో కమ్మని కబుర్లు చెప్పే ప్రబుద్ధులంతా ఈ ప్రశ్నలకు సంజాయిషీ చెప్పాలి. ఇంకెంత కాలమో జనాన్ని దగా చేయలేరు.

"హానికరమైన జాతకఫలాలకూ దాసులై బతికేకంటే కార్యాచరణ అనే మహా ప్రస్థానంలో కొత్త పుంతలు తొక్కి రణరంగంలో దూకి ఏదో కొంత చేయటం మంచిది" అన్నాడొకప్పుడు నెహ్రూ.

అక్రమాలను ఇరవైమూడేళ్ళు సహించింది దేశం. ఇక క్షణం సహించదు. మూగజీవాలు మాట నేర్చాయి. గళం విప్పి గర్జిస్తున్నాయి. ఇంకానా! ఇకపై ఈ ఆటలు సాగవు.

---

356 ఎకరాల బంజరు ఆక్రమణ

నెల్లూరుజిల్లా కావలితాలూకాలో

కావలి, ఆగస్టు 13

నెల్లూరు జిల్లా, కావలి తాలూకాలో అల్లమడుగు రిజర్వు ఫారెస్టు భూములలో 356 ఎకరాల ఫారెస్టు భూములను కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన ఆక్రమించుకోవడం జరిగింది.

బిట్రగుంట, బోగోలు, బేతానియపేట, రామస్వామి పాలెం, విశ్వనాథరావుపేట, కొత్తూరు, కొండబిట్రగుంట గ్రామాలకు చెందిన 300 మంది వ్యవసాయ కార్మికులు ఈ ఆక్రమణ ఉద్యమంలో పాల్గొన్నారు.

బోగోలు, బిట్రగుంట, రామస్వామి పాలెం, బోగోలు, బేతానియపేట, కొత్తూరు గ్రామాల ప్రదర్శన జరుపుకుంటూ వచ్చిన ఆక్రమణదార్లు, నినాదాలు చేసుకుంటూ భూములలో ప్రవేశించి, చిన్నచెట్లను కొట్టివేసి దున్నడం ప్రారంభించారు.

భూములలోకి ప్రవేశించిన అనంతరం సాగుదార్ల నుద్దేశించి తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వి. వి. నరసింహాచార్యులు ప్రసంగించారు. ఈ ఆక్రమణ ఉద్యమానికి జిల్లా రైతు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ మద్దినేని వెంకటసుబ్బయ్య, జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ యన్నబత్తిన బాలయ్య, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష, కార్యదర్శులు బొలిగర్ల గంగయ్య, షేక్ ఖాశింలు నాయకత్వం వహించారు.

మార్పును వాంఛించని నాల్గవ ప్రణాళిక

శ్రీ మోహన్ ధారియా విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

నాల్గవ ప్రణాళిక యథాస్థితిని కొనసాగించే పత్రమేనని నేడు రాజ్యసభలో యంగ్‌టర్క్ నాయకులు శ్రీ మోహన్ ధారియా విమర్శించారు.

నాల్గవ ప్రణాళికపై తిరిగి నేడు ప్రారంభమైన చర్చలో పాల్గొంటూ ఈ ప్రణాళిక ప్రకారం ప్రస్తుత గృహ అవసరాలు యింకా వెయి సంవత్సరాల తరువాత మాత్రమే తీరగలవని ఆయన అన్నారు.

ఈ ప్రణాళిక పూర్తిగా గుత్తపెట్టుబడిదారులకు, పేదరికానికి లొంగిపోయిందని శ్రీ ధారియా విమర్శించారు.

శ్రీ ధారియా తమ ప్రసంగంలో యింకా ఈ క్రింది విధంగా ప్రసంగించారు.

ఈ ప్రణాళికను ప్రజల ప్రాథమిక అవసరాలైన ఆహారం, దుస్తులు, వుండటానికి వసతిని తీర్చే హామీ లేదు. దీనిని సమూలంగా మార్పుచేసే ప్రణాళికకు ఏమైనా అర్థముంటుంది. ప్రభుత్వం ఈ త్రోవని నిర్ణయాలు తీసుకోవాలి.

పట్టణ, గ్రామీణ ఆస్తులపై గరిష్ట పరిమితి విధించి అటువంటి ఆస్తిని ప్రాథమిక హక్కుగా గుర్తించాలి. మిగతా ఆస్తిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

మిక్కిలి ధనవంతులైన వారు చనిపోయినచో వారి కుటుంబావసరాలు పోగా మిగతా ఆస్తిపై అత్యధిక మరణ సుంకం విధించాలి.

అన్యాయమైన పద్ధతుల్లో ఆస్తులుగా కూర్చుకున్న గుప్త ధనంపై గట్టి నిఘావేసి బయటికి లాగాలి.

బంగారంపై కూడ ఒక్కొక్క గృహిణికి 20 తులాల గరిష్ట పరిమితిగా విధించి మిగతా బంగారం స్వాధీనం చేసుకున్న పక్షంలో అభివృద్ధి ప్రణాళికలకు రూ. 5,000 నుండి రు 6,000 కోట్లు లభ్య మౌతాయి.

దేశంలోని భూమినంతా జాతీయం చేయాలని విన్న ఒక కాంగ్రెసు సభ్యుడు చేసిన సూచనను శ్రీ ధారియా వ్యతిరేకిస్తూ భూమిలేని దున్నే వానికి పంచిపెట్టాలని సూచించారు.

ప్రధాని సమాధానం

నిరుద్యోగం, ప్రాంతీయ అసమానతలు, ఇంకా తదితర సమస్యలను పరిష్కరించే వుద్దేశంతో, వాస్తవికతా ప్రాతిపదికపై నాలుగవ పంచవర్ష ప్రణాళిక రచించబడిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు రాజ్యసభలో సమాధానమిచ్చారు.

ప్రజల కోర్కెలను, అవసరాలను తీర్చే నిమిత్తం మనం అతి త్వరితంగా, రాజ్యాంగ బద్ధంగా సమాజంలో మార్పులు తీసుకురావాలని నాలుగవ ప్రణాళికపై గత మూడు రోజులుగా జరుగుతున్న చర్చకు సమాధానంగా ప్రధాని తెలియ చేశారు.

తమ 50 నిమిషాల ప్రసంగంలో ప్రధాని ఇందిరాగాంధీ పారిశ్రామిక లైసెన్సు విధానం గూర్చి, భూ ఆక్రమణ ఉద్యమం గూర్చి కూడా ప్రస్తావించారు.

భూ ఆక్రమణ ఉద్యమం సక్రమమైంది కాదని, ప్రజాతంత్ర పద్ధతులకు వ్యతిరేక స్వభావం కలదని ఆమె ఆరోపించారు.

కాల నిర్ణీత కార్యక్రమం ప్రాతిపదికపై భూ సంస్కరణ చట్టాలను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని ఈవిషయమై రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాముఖ్యతను ప్రదర్శిస్తున్నట్టు తాము భావిస్తున్నామని కూడా ప్రధాని చెప్పారు.

దోష భూయిష్టమైన మిశ్రమ ఆర్థిక విధానం

మిశ్రమ ఆర్థిక విధానాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, మిశ్రమ ఆర్థిక విధానంలో లెక్కలేనన్ని దోషాలున్న విషయం తమకు తెలుసునని, సామాన్య మానవుని మెరుగుదలకు ప్రయత్నిస్తూనే గుత్తధోరణులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆమె చెప్పారు.

ధరల పెరుగుదలపట్ల ప్రభుత్వం ఉదాసనపైఖరిని అవలంబిస్తున్నదన్న విమర్శను ప్రధాని నిరాకరించారు.

నాలుగవ ప్రణాళికా లక్ష్యాలు పూర్తిగా సాధింపబడతాయనే ఆశాభావాన్ని ప్రధాని తమ ప్రసంగంలో వ్యక్తం చేశారు.

మైలవరం ఏరియాలో 200 ఎకరాలు ఆక్రమణ

విజయవాడ, ఆగస్టు 14

కృష్ణా జిల్లా, మైలవరం సమితి ఏరియాలోని పర్వతాపురం, కనిమెర్ల బంజరు భూములను, వెల్వడం [illegible] పేద ప్రజలు 60 మంది వెళ్ళి, దాదాపు 200 ఎకరాలు ఆక్రమించుకున్నారు.

ఈ ఆక్రమణకు శ్రీ పెల్లంకి విశ్వేశ్వరరావు నాయకత్వం వహించారు.

జనగాం తాలూకాలో ప్రదర్శనలు

జనగాం తాలూకా బచ్చన్నపేటలో ఈ నెల 9 వ తేదీన 500 మంది ప్రజలు కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మికసంఘం, యువజన సంఘాల ఆధ్వర్యాన ప్రదర్శన చేశారు.

తాలూకా వ్యవసాయకార్మికసంఘ కార్యాలయంనుండి బయలుదేరిన ప్రదర్శన అంగడి బజారులో బహిరంగ సభ స్థలము వద్దకు చేరుకున్నది.

దాదాపు 3 వేల మంది హాజరైన సభకు తాలూకా వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ చల్ల నర్సింహారెడ్డి అధ్యక్షత వహించారు. 40 గ్రామాలనుండి ప్రజలు ఈ బహిరంగసభలో పాల్గొన్నారు. స్త్రీలుకూడ పాల్గొన్నారు.

భూ ఆక్రమణ పోరాటంపై తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ టి. మోహనరెడ్డి, యువజనసంఘం కన్వీనర్ శ్రీ మందాల భూమయ్య, శ్రీ నర్సింహారెడ్డిలు ప్రసంగించారు. సభ అనంతరం టౌను గుర్రం రాజయ్య దళం బుర్రకథ చెప్పింది.

తమిళనాడులో ఆక్రమణ ఉద్యమం కొనసాగింపు

కమ్యూనిస్టు పార్టీ పునరుద్ఘాటన

మద్రాసు, ఆగస్టు 14

నాయకులను, వాలంటీర్లను పెద్దయెత్తున అరెస్టు చేసినప్పటికీ ఆగస్టు 15 వ తేదీనుండి 17 వ తేదీవరకు ఎన్నిక చేసుకున్న పెద్ద క్షేత్రాలను ఆక్రమించే కార్యక్రమం కొనసాగుతుందని తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ నేడిక్కడ ఒక ప్రకటనలో పునరుద్ఘాటించింది.

హింసాత్మక చర్యలను నివారించడానికి పెద్దయెత్తున అరెస్టులు జరిగాయనే వాదన పచ్చి అబద్ధమైన విషయమని భూ ఆక్రమణకార్యాచరణ కమిటీ కార్యదర్శి శ్రీ యం. కత్తముత్తు తెలిపారు.

ఆందోళనను ప్రతిఘటించడానికి పెద్ద భూస్వాములు కిరాయి మనుష్యులను ఏర్పాటు చేశారని ముఖ్యమంత్రియే అంగీకరించారు. అలాంటప్పుడు వారిని ఎందుకని గాను అరెస్టు చేయలేదని ఆయన ప్రశ్నించారు.

ఆందోళన శాంతి యుతంగా ఉంటుందని ఆయన తెలిపారు.

శ్రీ కల్యాణ సుందరం ప్రభృతుల అస్వస్థత

మద్రాసు, ఆగస్టు 14

భూ ఆక్రమణ ఆందోళన సందర్భంగా తిరుచినాపల్లి జిల్లాలో అరెస్టయిన తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యం. కల్యాణసుందరం, పార్టీ నాయకులు శ్రీకంఠస్వామి, ఎ. యస్. కె. అయ్యంగార్లను జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు.

వారి అస్వస్థతకు కారణమేమిటో వెంటనే తెలియరాలేదు.

మహారాష్ట్రలో సన్నాహాలు

బొంబాయి, ఆగస్టు 13

మహారాష్ట్రలో ఆగస్టు 15 నుండి కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ప్రారంభం కాబోయే భూ ఆక్రమణ ఉద్యమానికి రాష్ట్రంలో ఎల్లెడలా సన్నాహక కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయి.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్, సహకారశాఖమంత్రి శ్రీ మోహితే, సమాచారశాఖమంత్రి శ్రీ పర్వేకర్, రాష్ట్రంలోని మరో ఇరువురి పెద్ద భూస్వాముల భూములను 10 వేలమంది భూమిలేని పేదలు ఆక్రమిస్తారని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియచేశారు.

భూ సంస్కరణ చట్టాలను అపహాస్యం చేసే విధంగా, మహారాష్ట్ర మంత్రులకూ, భూస్వాములకూ పరిమితిలేని భూములు ఉన్నవని ఆ ప్రతినిధి తెలియచేశారు.

ఐ.ఎస్.పి.లో చీలిక

మార్క్సిస్టుల పొత్తు పట్ల అత్యధిక సభ్యుల విముఖత

పాల్ఘాట్, ఆగస్టు 13

కేరళ ఐ. యస్. పి. లో చీలిక సంభవించనున్నట్టు పాల్ఘాట్ జిల్లా సమావేశాన్ని బట్టి తెలుస్తున్నది.

కేరళ ఐక్యసంఘటననుండి నిష్క్రమించినందుకు, ఇప్పుడు మార్క్సిస్టులతో ఎన్నికల పొత్తు కుదుర్చుకోడానికి చేసిన నిర్ణయానికి నిరసనగానూ పెక్కుమంది ఐ. యస్. పి. జిల్లా కమిటీ సభ్యులు నేడు సమావేశం నుంచి వాకౌట్ చేశారు.

ఆ సభ్యులు ఛైర్మన్ శ్రీ సుందరమ్ నాయకత్వాన వాకౌట్ చేశారు.

సభ్యులు వాకౌట్ చేసిన తర్వాత, శ్రీ మాధవన్ నాయర్‌ను ఛైర్మన్‌గా నియమించి జిల్లా కమిటీని పునర్నిర్మించారు.

విదేశీ మారక ద్రవ్య వ్యవహారాలు

ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 14

విదేశీ మారకం, తదితర వ్యవహారాలలో ప్రభుత్వం తీసుకునే చర్యలకు రాజకీయ కారణాలేమీ [illegible] ప్రధాని శ్రీమతి గాంధీ నేడు లోక్‌సభలో స్పష్టీకరించారు.

అధికార కాంగ్రెసుతో సంబంధాలున్న కొన్ని రాజకీయ పార్టీలకు విదేశీ మారక ద్రవ్యానికి చెందిన వ్యవహారాలతో సంబంధ ముందా? అని శ్రీ నాయర్ ప్రశ్నించగా ప్రధాని ఈ సమాధానం చెప్పారు.

న్యాయ నిర్వహణకు రాజకీయ కారణాలు అవరోధం కల్గించరాదని ఆమె అన్నారు.

అంతకుముందు యీ ఆరోపణలకు దేశీయ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ రామనివాస్ మిర్ధా సమాధానమిచ్చారు. ఈ విషయమై జూన్ 18 వ తేదీ, జూలై 2 వ తేదీల మధ్య 20 దాడులు జరిగాయన్నారు. ఈ దాడుల్లో మొత్తం రు. 5 లక్షల 8 వేల 7 వందల భారత కరెన్సీ స్వాధీన మయ్యిందని, 14 మంది అరెస్టు చెయ్యబడ్డారని తెలిపారు.

ఇందులో కొంత ద్రవ్యం సింగపూర్ నుండి వచ్చినట్లు తెలిసిందని శ్రీ మిర్ధా చెప్పారు.

కొన్ని మత తత్వ సంస్థలు, అరాచకవాదులు ఈ దొంగ రవాణాలో పాల్గొంటున్నారని, వారిపై తగు చర్యలు తీసుకోవాలని శ్రీ లక్కప్ప డిమాండ్ చేశారు.

ఇంతలో ప్రధాని జోక్యం చేసుకుని, అట్టి ఘటనలు బహిర్గతమైతే దృఢమైన చర్యలు తీసుకోగలమని హామీ ఇచ్చారు.

కోయంబత్తూరులో కొన్ని వ్యాపార గృహాలపై కూడా దాడులు జరపబడ్డాయనీ కొన్ని పత్రాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ శ్రీ మిర్ధా తెలిపారు.

సభలు - సమావేశాలు

విశాఖపట్నంలో మార్గదర్శి చిట్‌ఫండ్ కంపెనీ బ్రాంచిని ఈ నెల 16 వ తేదీ సాయంత్రం 4 గంటలకు ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం చేస్తారు.

ఏ.పి.సి.సి. సమావేశం

హైదరాబాదు, ఆగస్టు 13

ఏ పి సి. సి కార్యవర్గ సభ్యులు, జిల్లా పరిషద్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల సమావేశం ఆగస్టు 17 న ఉదయం 10 గంటలకు జరుగుతుందని ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు చెప్పారు.

విశాలాంధ్ర

పాఠకులకు రచయితలకు
ప్రకటన కర్తలకు ఏజంట్లకు

స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షలు

తంతి - తపాలా జాతీయ సమాఖ్య నూతన కార్యవర్గం

(విశాలాంధ్ర ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 14

నేటి ఉదయం ఇక్కడ తంతి-తపాలా జాతీయ సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులు శ్రీ కె జి. బోస్, ఉపాధ్యక్షులు శ్రీయుతులు శ్రీ ఆర్. ఎస్. యాదవ్, ఆర్. మునిరత్నం సెక్రటరీ జనరల్ శ్రీ ఏ. ఎస్. రాజన్, సెక్రటరీ ఆర్. పి. చటర్జీ, కోశాధికారి శ్రీ సదావర్ తల్వార్ ఎన్నికైనారు.

రాష్ట్రపతి సందేశం

(1వ పేజీతరువాయి)

విధ్వంసాత్మకమైన మార్గాలలో పరిష్కరించేందుకు [illegible] లభించగలవన్న ఆశాభావాన్ని ఆయన ప్రకటించారు.

ప్రధానంగా నాయకులు తమ దృష్టిని అధికారంనుండి మళ్లించి, [illegible] జాతి సంక్షేమానికి ఉత్పత్తిచేసే [illegible] కేంద్రీకరించాలని రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు.

[illegible] ఒకనాటి పరిష్కరించినట్లయితే, దేశం సాంఘిక వ్యతిరేకశక్తులను వేరుచేయడం సాధ్యమవుతుంది అని రాష్ట్రపతి అన్నారు.

సీతారాంపురంలో బంజరు ఆక్రమణ

హరిజనులపై పోలీసులచే లాఠీచార్జి

రామన్నపేట, ఆగస్టు 14

రామన్నపేట తాలూకా, సీతారాంపురం గ్రామంలో 7 ఎకరాల 35 గుంటల బంజరు భూమిని భూమిలేని నిరుపేదలైన హరిజనులు ఇటీవల ఆక్రమించుకున్నారు.

తాలూకాలోని ఇనాం భూస్వామి శ్రీ శేషగిరిరావు [illegible] రామచంద్రరావు, మరిపెద్ది రామరెడ్డి ఈ భూమిని కాజేయాలని ప్రయత్నిస్తున్నారు.

మోత్కూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌ను వెంట తీసుకువచ్చి, బంజరు ఆక్రమించిన హరిజనులపై విపరీతంగా ఆగస్టు 6 వ తారీఖున లాఠీచార్జి చేయించారు. హరిజనులు వేసిన పైరును గొర్లు కట్టి దున్నించారు. హరిజనులను నిర్బంధించి పోలీసు స్టేషన్‌కు తీసుకుపోయారు. పేద ప్రజలు బంజరు భూములనుండి బేదఖల్ కావాలని బెదిరిస్తున్నారు. ఈ దురాగతాలను హెడ్‌కానిస్టేబుల్ దగ్గరవుండి చేయించారు.

త్రిపాఠీతో దీక్షిత్ భేటీ

లక్నో, ఆగస్టు 13

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠీతో రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిపై చర్చించారు.

విల్లీ బ్రాంట్ బాన్ ఆగమనం

బాన్. ఆగస్టు 14

మాస్కో-బాన్ బలప్రయోగ విసర్జన ఒప్పందంపై సంతకాలు పెట్టిన పిమ్మట పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ విల్లీ బ్రాంట్ నిన్న మాస్కో నుండి యిక్కడికి వచ్చారు.

సెనెట్ రద్దుకు సింహళం నిర్ణయం

కొలంబో, ఆగస్టు 13

కొత్త రాజ్యాంగం అమలులోకి రాకపూర్వమే, సింహళ పార్లమెంటులోని సెనేట్ (ఎగువ సభ)ను రద్దు చేయడానికి సింహళ మంత్రివర్గం నిర్ణయించిందని సింహళ విద్యుత్, ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ మైత్రిపాలసేనానాయకే నేడిక్కడ వెల్లడించారు.

ప్రభుత్వ సోషలిస్టు విధానాలను అమలు పరచడంలో సెనెట్ అవరోధాలు కల్పిస్తున్నదని, ఆ కారణంగా సెనెట్‌ను రద్దు చేయడానికి మంత్రివర్గం నిర్ణయించిందని ఆయన నేడిక్కడ ఒక బహిరంగసభలో తెలియచేశారు.

గత మాసంలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లును సెనెట్ తిరస్కరించిన విషయం పాఠకులకు విదితమే.

సింహళం ప్రతినిధుల సభలో ప్రభుత్వానికి శక్తివంతమైన మెజారిటీ ఉన్నందున, ప్రస్తుత రాజ్యాంగం మేరకే, సెనెట్ (ఎగువ సభ)ను రద్దుచేయడానికి ప్రభుత్వానికి హక్కువున్నదని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

మెజారిటీవర్గాలకు ప్రాతినిధ్యం యివ్వడానికి సెనెట్ (ఎగువసభ)ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేస్తూ సింహళ ప్రతిపక్ష నాయకులు శ్రీ జయవర్ధన్ సింహళ రాజ్యాంగ నిర్మాణ సభకు ఒక మెమొరాండం సమర్పించ నున్నారు.

తంతి - తపాలాశాఖ

కోదాడులో ఇన్‌టర్నల్ సర్వీసులతో కలుపుకుని కోయాక్సియల్ రిపీటర్ స్టేషన్ బిల్డింగ్, మరియు III టైపు క్వార్టర్లు నిర్మించుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ డివిజన్, (పి. అండ్ టి.) హెచ్. నెం. 3.4.847 బరకత్‌పురా హైదరాబాద్ - 27 వారిచే టెండర్లు తీసుకొను గడువు, మరియు టెండర్లు తెరచు గడువులు ది. 24-8-70 న వరుసగా సాయంత్రము గం॥ 3-00ల నుండి మరియు సాయంత్రం గం॥ 3-30 నిమిషములవరకు పొడిగించబడినది. ఎస్టిమేటెడ్ మొత్తం రు. 1,69,020-00 లు; ఎర్నెస్టుమనీ రు. 4,226-00 లు; టెండరు ఫారం ఖరీదు రు. 10 00 లు; టెండరు డాక్యుమెంట్లు ఒరిజినల్ ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్ మరియు ఎన్‌లిస్‌మెంట్ ప్రూఫు పంపి దిన. 22-8-70 వ తేదీవరకు పొందవచ్చును. ఇతర షరతులలో మార్పులేదు.

davp - 710 (277)/70

శ్రీ శ్రీ సాహిత్యం

శ్రీ శ్రీ రచించిన నానావిధ సాహిత్య ప్రకియల సంకలనం

ఇందులో ....

మహాప్రస్థానం,
ఖడ్గసృష్టి, లిమరిక్కులు
మొదలగు కావ్యాలు
గేయాలు
సినిమా పాటలు
కథలు
నాటకాలు - నాటికలు
లేఖలు
విమర్శలు
ఉపన్యాసాలు .... ఎన్నో.

ప్రతి ఒక్కరు భద్రపరచు కొనవలసిన సాహిత్య సంకలనం

ఐదు సంపుటాలు రు. 45-00
Sri Sri Miscellinary Rs. 5-00
(శ్రీ శ్రీ ఇంగ్లీషు రచనల సంపుటి)

ప్రతులకు :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్డు — విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్
సుల్తాన్ బజార్ — హైదరాబాద్

తెలుగులో
కొత్త సోవియట్ పుస్తకాలు

		పేజీలు	రు. పై.
1. చిన్నారి చిరుతలు	—ఎ. లాప్టెవ్	24	0-70
2. మొసలి కాజేసిన సూర్యుడు	—చుకోవ్‌స్కీ	24	0-50
3. కొమ్ముల గొర్రెపిల్ల	—ఎస్. హెచ్. బెయ్‌షెనాలియేవ్	24	0-80
4. హనీకేక్స్ పెడతానూ తాయం పెడతానూ	—తత్యానామావ్రినా	24	1-00
5. నిత్య జీవితంలో భౌతిక శాస్త్రం పార్టు II	—వై. పెరెల్మాన్	294	3-70
6. అమ్మ	—యం. గోర్కీ	391	3-00
7. నీలం నోట్‌బుక్	—ఇ. కజకేవిచ్	188	2-50
8. సామ్రాజ్యవాదమూ-సోషలిజంలో చీలిక	—వి. ఐ. లెనిన్	24	0-30
9. కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక	—కె. మార్క్స్& ఎఫ్. ఎంగెల్స్	94	0-30

ప్రతులకు :

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్ బజార్ — హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

Grams : Metal House.
మద్దిరెడ్డి ఈశ్వరరావు
ముచ్చనపల్లి నరసింహారావు
ఇత్తడి, రాగి, పాత సామాగ్రి టోకు, చిల్లర వ్యాపారం.
6/174 గుండువారివీధి, రాజమండ్రి-1.

శ్రీదుర్గా స్టెయిన్‌లెస్‌స్టీలు స్టోర్స్,
పేరుపొందిన అన్ని బ్రేడ్ మార్కుల
స్టెయిన్‌లెస్ స్టీల్ సామాగ్రి టోకు, చిల్లర వ్యాపారం.
9-12-15 గుండువారి వీధి, రాజమండ్రి-1.

Phone 408.
శ్రీ రాజా మెటల్ ఇండస్ట్రీస్,
(రిజిష్టర్డు)
ఇత్తడి పోత, రేకు సామాగ్రి
గ్రాఫైట్ మూసల తయారీ
బుల్స్ బ్రాండ్
ఇండస్ట్రియల్ ఏరియా, రాజమండ్రి-3.

Phone : 388 Res. 619.
శ్రీ దుర్గా
అల్యూమినియం స్టోర్స్,
అల్యూమినియం పోతరేకు చిల్లర, టోకు వ్యాపారం,
గుండువారివీధి, రాజమండ్రి-1.

జనతా ఆటో ఇంజనీరింగ్ వర్క్సు
స్పెషల్, లాంచి ఇంజన్లు, గేర్ బాక్సులు మరియు
హ్యాడ్షాఫ్ట్ గేర్‌బాక్సులు, అన్నివిధముల మోటార్‌సామాను
గ్యారంటీగా రిపేరు చేసి యివ్వబడును.
జనతా ఆటో ఇంజనీరింగ్ వర్క్సు
లాల్‌బహద్దూర్ మార్కెట్ గుంటూరు-1 (A. P.)

ఆంధ్ర ప్రజానీకానికి 24వ స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ భారత ఎలక్ట్రికల్ స్టోర్సు
సప్లయర్సు & కాంట్రాక్టర్సు
లీలా మహల్ రోడ్ — కొత్తపేట
గుంటూరు-1

విశ్వనాథ ప్రసన్న
స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు
దేవీచౌక్‌లో అశేషప్రజానీకం, కాలేజీ విద్యార్థుల
ఆదరాభిమానాలు పొందుతూ
రుచికి, శుచికి, కాఫీ, భోజన, లాడ్జింగ్ సౌకర్యాలకు
పేరుపడ్డ ఏకైక హోటల్
ఆర్యభవన్ [ఉడిపి హోటల్]
దేవీచౌక్ - రాజమండ్రి

గుర్తుంచుకోండి. మంచి వస్తువుల ధర ఎక్కువ.



సోల్ రిప్రజెంటేటివ్లు: ఆనంద్ ఏజెన్సీస్,
డి. 1/28 పట్టాభిపురం, గుంటూరు-1

విచిత్ర నాగలి
ఒకే దినము 1½ ఎకరముల మాగాణిగాని, లేక మెట్టగాని ఒకే నాగటితో చాలు చాలుకు మధ్య ఎడము లేకుండ చక్కగా దున్నవచ్చును.



NEWLY PATENTED
బోస్ సూపర్ జంట నాగలి

బోస్ సూపర్ జంట నాగలితో 12 మొదలు 18 అంగుళముల వెడల్పున 4 లేక 5 అంగుళముల లోతుగా దుక్కి దున్నవచ్చును.

1. మాగాణి భూములకు నెం. 3, నెం. 33 జంట నాగలి పనికివచ్చును.

2. గరప, నల్లరేగడి మెట్ట భూములకు నెం. 303, నెం. 303 స్పెషల్ జంట నాగలి బాగుగా పనిచేయును.

గమనిక: ఈ నాగళ్ళకు మధ్యరకపు ఎద్దుల జత చాలును.

వివరములకు: ఈ క్రింది వంపిణీదార్లను సంప్రదించండి.

1. బోస్ నాగలి డిపో-లీలామహల్, రింగ్‌రోడ్, పట్టాభిపురం, గుంటూరు.

వ్యాపార వివరాలకు:
వి. ఎం. తేవర్ అండ్ సన్స్
మేలూరు (మధురై జిల్లా) తమిళనాడు

విజయవాడలో ఇండ్లస్థలాల ఆక్రమణ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 13

ఒకప్రక్క రాజప్రాసాదాలను మరపించే భవనాలు. మరోప్రక్క క్రిక్కిరిసిన గుడిసెలు, ఇరుకువాడలతో మురికి కూపాలను పోలిన కార్మిక పేటలుగల విజయవాడలో నేటి సాయంత్రం దాదాపు 18 ఎకరాల ఖాళీస్థలాన్ని నివాస స్థలాలకై పేదలు ఆక్రమించారు.

అద్దెల భారంతో నడుంవిరిగిన, దారినపోయే సామాన్య, మధ్య తరగతి కుటుంబీకులు ఆక్రమణ దృశ్యాన్ని కనుల పండువుగా తిలకించారు.

పట్టణంలోని మాచవరం ప్రాంతంలో, ఏలూరురోడ్డు ప్రక్కనే కాలేజీనగర్, చుట్టుగుంట సమీపానగల దాదాపు 13 ఎకరాల జాగీర్దార్ భూమిని పేదప్రజలు నివాస స్థలాలకై ఆక్రమించారు.

ఈ జాగీర్దార్ భూమి జాగీర్దార్ కంటే ఎక్కువ భూమికల్గిన ఒక పెద్దభూస్వామి ఆక్రమణలోవుంది.

వేయిమందికిపైగా పేద ప్రజలు అరుణ పతాకాలను చేబూని పేద ప్రజలకు ఇళ్ళస్థలాలివ్వాలి, భూస్వాములు, జాగీర్దారులు నశించాలి. అని దిక్కులు పిక్కటిల్లేటట్లు నినాదాలిస్తూ, జాగీర్దార్ భూమిలో ప్రవేశించారు.

భూమిలో ప్రవేశించిన వెంటనే కనురెప్పపాటులో తమవెంట తెచ్చిన వెదురుకర్రలను తాము కేటాయించుకొన్న స్థలాలకు హద్దులుగా పాతడం జరిగింది.

ఒక్కొక్క కుటుంబానికి 144 గజాల చొప్పున 340 కుటుంబాలవారు ఈ భూమిలో ఇళ్ళు నిర్మించుకొనుటకు ఉద్యమించారు.

పట్టణంలో తొలిసారిగా ప్రారంభమైన ఈ నివేశన స్థలాల ఆక్రమణ ఉద్యమానికి పట్టణ కమ్యూనిస్టు సమితి సహాయకార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు శ్రీ లంక గోవిందరాజులు నాయకత్వం వహించారు.

కృష్ణలంక, శీతారాంపురం, దుర్గాగ్రహారం, అరండల్‌పేట, మాచవరం ప్రాంతాలకు చెందిన నిరుపేదలు ఈ ఆక్రమణ జరిపారు.

ఈ ఆక్రమణ జరుగుతుండగా ఏలూరు రోడ్డు మీద వచ్చేవారూ, పోయేవారితో బాగా సందడిగావుంది. ఎక్కడివారక్కడ రోడ్లకిరుప్రక్కల నిలబడి ఈ ఆక్రమణ ఉద్యమాన్ని కుతూహలంగా తిలకించడం జరిగింది.

ఆక్రమణ జరిగిన దాదాపు 2 గంటలు గడచిన తరువాత పోలీసులు ఆ ప్రదేశానికి వచ్చారు. అదనపుపోలీసు బలగాన్ని వ్యానులో దించిహంగామా చేయడం ప్రారంభించారు.

కస్తూరిబాయిపేటలో మరొక 5 ఎకరాలు ఆక్రమణ

కస్తూరిబాయిపేటలో ప్రభుత్వం శ్రీ వేముల కూర్మయ్యకు అక్రమంగాదానపత్రం చేసిన 5 ఎకరాలనివేశన స్థలాన్నిసాయంత్రం 6 గంటలకు 200 కుటుంబాల పేదలు ఆక్రమించారు.

ఈ నివేశన స్థలాల ఆక్రమణ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిలర్, శ్రీ బెల్లపు శ్రీరాములు, శ్రీ అమరాపు లక్ష్మణస్వామి (పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యులు) శ్రీ రెడ్డి శ్రీహరి (కౌన్సిల్ సభ్యులు) శ్రీ వేము కృష్ణ, కె.రాములు నాయకత్వం వహించారు.

అరెస్టులు

ఆ తరువాత కమ్యూనిస్టుపార్టీ, యువజనసంఘ నాయకులు నలుగురిని-శ్రీ కొల్లి నాగేశ్వరరావు శ్రీ లంక గోవిందరాజులు, శ్రీ కూచిమంచి సూర్యనారాయణ, శ్రీ వెల్లంకి నారాయణను-అరెస్టుచేసి తీసుకెళ్ళారు.

రాత్రి ప్రొద్దుపోయిన తరువాత శ్రీయుతులు బెల్లపు శ్రీరాములు, ఎ. లక్ష్మణస్వామిని పోలీసులు అరెస్టు చేశారు. శ్రీ శ్రీరాములు మున్సిపల్ కౌన్సిలర్.

అరెస్టుచేసిన వారిలో ఇంకా శ్రీయుతులు మంద రమణారావు, పానగంటి కొండయ్య, పురంశెట్టి అర్జునరావు, మార్నేటి పుల్లయ్య, ఎస్. బాబి, ఒంటే వీరయ్య, మందివెంకాలు, అకారం నరసమ్మ, ఎత్తల నర్సమ్మ, ఎస్. మిరమ్మ తదితరులు ఉన్నారు.

పోలీసుల అమానుషం

అరెస్టు చేసిన 20 మందిని విజయవాడ 3 టౌన్ పోలీసుస్టేషన్లో పెట్టారు. నలుగురికి సరిపోయే భోజనము మాత్రమే తెప్పించి అందరినీ తినాల్సిందిగా చెప్పటం జరిగింది. కనీసం మంచినీళ్ళ సదుపాయాలు కూడా కల్గించకుండా బాధపెట్టారు.

శ్రీ కాయితాల కృష్ణమూర్తి అరెస్టు

విజయవాడ, ఆగస్టు 14

విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కాయితాల కృష్ణమూర్తిని నేటి తెల్లవారు ఝామున 3 గంటలకు ఇంటి వద్ద అరెస్టుచేశారు. 15 వ తేదీన ప్రారంభించవలసిన భూపోరాట సందర్భంగా ఈ అరెస్టు జరిగింది.

పట్టణ కమ్యూనిస్టు సమితి ఖండన

విజయవాడ, ఆగస్టు 14

విజయవాడలో పేద ప్రజలు ప్రారంభించిన ఇళ్ళస్థలాల ఆక్రమణ సందర్భంగా పోలీసులు చేసిన అరెస్టులను పట్టణ కమ్యూనిస్టు సమితి తీవ్రంగా ఖండించింది.

అక్రమంగా అరెస్టుచేసిన పేదలు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, నాయకులను వెంటనే ఎట్టి షరతులు లేకుండా విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

భూఆక్రమణ కార్యక్రమం నిర్వహణలో పాల్గొన్న కార్యకర్తలందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపింది.

హైదరాబాద్‌లో ఎ.ఐ.ఎస్.ఎఫ్., టి. సి. నాయకుడు శ్రీ రాములు తదితర ప్రెస్ యూనియన్ నాయకుల అరెస్టులను కూడా పట్టణ కమ్యూనిస్టు సమితి ఖండించింది.

విజయవాడలో అరెస్టయిన ఎ. టి. సి. కృష్ణా జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ వెల్లంకి నారాయణ, రిక్షా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బెల్లపు శ్రీరాములు, లంక సంఘ నాయకులు శ్రీ గోవిందరాజులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీ లక్ష్మణస్వాములను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

శ్రీ చలసాని ఖండన

నేడు విజయవాడలో ఇళ్ళస్థలాల ఆక్రమణ సందర్భంగా అనేకమంది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, నాయకుల అరెస్టులను పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చలసాని వెంకటరత్నం తీవ్రంగా ఖండించారు.

అనేకమంది రాత్రి ఇళ్ళలో నిద్రిస్తుండగా ఈ అరెస్టులు జరిగాయి చివరికి స్త్రీలనుకూడా విచక్షణా రహితంగా అరెస్టు చేశారని ఆయన తెలిపారు.

భూస్వాములు ఎలాంటి హక్కులు లేకుండానే అన్యాక్రాంతంగా ఆక్రమించిన ప్రభుత్వభూముల్ని ఇళ్ళులేని పేదప్రజానీకం ఆక్రమిస్తే, వారిమీద ఈ దమనకాండ జరపడాన్ని ఆయన తీవ్రంగా నిరసించారు.

ఇప్పటికైనా ప్రభుత్వం, భూములాక్రమించిన పేదలకు ఆ భూములను పంపకం చేయాలనీ అంతవరకు ఆందోళన కొనసాగించి తీరుతుందనీ ఆయన స్పష్టం చేశారు.

కేరళ భూసంస్కరణల చట్టంలోని కొన్ని సెక్షన్ల కొట్టివేత

రాష్ట్ర హైకోర్టు తీర్పు

కొచ్చిన్, ఆగస్టు 1

కేరళ భూ సంస్కరణల చట్టంలోని 29 (ఎ) 32, 45 (ఎ), 50 (ఎ) (2), 73, 85 (1), 125 (7) సెక్షన్లను కేరళ హైకోర్టు నేడు కొట్టివేసింది.

హైకోర్టు పుల్‌బెంచి యీ తీర్పు యిచ్చింది.

కొంత మంది పెట్టుకొన్న పిటీషన్‌పై హైకోర్టు యీ తీర్పు యిచ్చింది.

భూ సంస్కరణల చట్టపు గరిష్ట పరిమితికి మించిగల భూమిని స్వాధీనం చేసుకోవడానికి సంబంధించిన 73 వ సెక్షన్ను కొట్టివేయటాన్ని వ్యతిరేకిస్తూ, మిగతా సెక్షన్లను కొట్టివేయటాన్ని సమర్థిస్తూ ముగ్గురు న్యాయమూర్తులలో ఒకరైన శ్రీ కె. కె. మాథ్యూ ప్రత్యేకంగా తీర్పు యిచ్చారు.

73 వ సెక్షన్ను కొట్టివేయటాన్ని శ్రీ మాథ్యూ వ్యతిరేకించినప్పటికీ మెజారిటీ నిర్ణయంపై ఈ సెక్షన్నుకూడ కొట్టివేశారు.

పూరి గుడిసెలలో నివసించేవారికి భూస్వాములుగా సంబంధాలకు సంబంధించిన సెక్షన్లు యథావిధిగానే వున్నాయి.

ప్రజాతంత్ర వ్యవస్థ ద్వారానే లక్ష్యసాధన

పాక్ అధ్యక్షుని సందేశం

కరాచి, ఆగస్టు 14

'పూర్తిగా ప్రజాతంత్ర వ్యవస్థను నెలకొల్పడం ద్వారానే పాకిస్తాన్ లక్ష్యం సాధించబడుతుంది' అని పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ నేడు దేశ ప్రజలకు సందేశమిచ్చారు.

పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతికి సందేశమిచ్చారు.

ఈ లక్ష్యం వైపే మన ప్రయత్నాలన్నీ ఉద్దేశించబడినవి. ఇందుకుగాను మనమంతా నమ్రతతో, పరస్పర సహకారంతో పని చేయవలసివుంది. ప్రపంచ దృష్టి మనపై వుంది. మనం పొరపాటు చేయరాదు అని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం ఒక సవాలు వంటిదని. మన చిరకాల వాంఛితమైన ఆదర్శాలను విజయవంతంగా ఆచరణలో పెట్టడానికి మనశక్తి సామర్థ్యాలన్నింటినీ సమీకరించాలన్నారు.

తూర్పు పాకిస్తాన్లో ఇటీవల వరదలకు గురైన లక్షలాది ప్రజలపట్ల సానుభూతిని ప్రకటించారు. వరదలు జాతీయ సమస్యగా వుంది. శాశ్వత ప్రాతిపదికపై వరద సమస్యను పరిష్కరించడానికి జాతీయంగా, అంతర్జాతీయంగా లభ్యమయ్యే వనరులన్నింటినీ సమీకరించడానికి తన ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదన్నారు

వివరం
పై వారం

పోయినది

నేను 11-8-70 వ తేదీన గుంటూరు మచిలీపట్నం ప్యాసింజరు 493 వ నెంబరుగల ట్రెయినులో ప్రయాణము చేస్తూండగా నాకు చెందిన S. S. L. C. బుక్కు (ని. No. 04552-F) గల చేతిసంచి పోయినది. సదరు బుక్కు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు పంపించు లేక తీసుకొనివచ్చిన తగిన బహుమతి యివ్వగలవాడను.

అడ్రసు:
M. V. D. నాగేశ్వరరావు,
కౌతే దింటక్కు
(వయా) అంగలూరు
గుడివాడ తాలూకా.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షల నందజేస్తున్నాం.



స్వాతంత్ర్య పోరాటంలో అశువులర్పించిన అమరవీరులకు మా జోహార్లు

ఆరోగ్యానికి, రుచికి, శుచికి,
అతిథిమర్యాదలకి మా ప్రత్యేకత
★
తమరు రాజమండ్రి వస్తే మా హొటల్‌కి విచ్చేసి
మా ఆతిథ్యాన్ని తప్పక స్వీకరించండి
★
కుటుంబంతో వచ్చినవారికి ప్రత్యేక సౌకర్యాలు

డీలక్సు హోటల్
ఇన్నిస్‌పేట : : రాజమండ్రి

హైక్లాస్ బ్రాహ్మణ కాఫీ, భోజన,
విశ్రాంతి భవనం
★
భవదీయులు
డి. నాగేశ్వరరావు & కంపెనీ

త్వరలో!

మహావిష్ణు పిక్చర్స్

శ్రీదేవి

స్క్రీన్‌ప్లే,దర్శకత్వం:బి.యస్.నారాయణ
నిర్మాత:ఆర్.యస్.నారాయణ
మాటలు:బొల్లిముంత శివరామకృష్ణ సంగీతం:జి.కె.వెంకటేశ్
పద్మనాభరావు ఛాయ:సంజీవి-మోహన్ శిల్పం:చలం
కూర్పు:వెంకటేశ్వరరావు నృత్యాలు:చిన్ని సంపత్
ఆంధ్ర శ్రీకృ[illegible]మయిపిక్చర్స్ సీడెడ్.అనురాధాపిక్చర్స్ నైజాం.శ్రీనివాస ఆర్ట్‌పిక్చర్స్

SUVARNA Kalaniketan

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేములపల్లి శ్రీకృష్ణ. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

విజయవాడ	జైహింద్	ఒంగోలు	శ్రీరాం పిక్చర్ ప్యాలెస్
	రాజకుమారి టాకీస్	మండపేట	విజయా టాకీస్
ఏలూరు	పాండురంగా పిక్చర్ ప్యాలెస్	తిరుపతి	పళని పిక్చర్ ప్యాలెస్
గుడివాడ	శ్రీ బాలాజీ థియేటర్	మదనపల్లి	ఉషా టాకీస్
విజయనగరం	న్యూపూర్ణా థియేటర్	కర్నూలు	సాయిబాబా టాకీస్
శ్రీకాకుళం	సీతారాం పిక్చర్ ప్యాలెస్	అనంతపురం	వెంకటేశ్వర
అనకాపల్లి	రమణా పిక్చర్ ప్యాలెస్	కడప	భాస్కర్ పిక్చర్ ప్యాలెస్
మచిలీపట్నం	వెంకటేశ్వర టాకీస్	నంద్యాల	ప్రతాప్ టాకీస్
రాజమండ్రి	జయశ్రీ టాకీస్	తాడేపల్లిగూడెం	తెలంగి చిత్రమందిర్
కాకినాడ	క్రౌన్ టాకీస్	తణుకు	వెంకటేశ్వర
గుంటూరు	విజయామహల్	19-8-70 నుండి	
తెనాలి	గెయిటీ థియేటర్	బళ్లారి	
నెల్లూరు	న్యూటాకీ పిక్చర్ ప్యాలెస్	నటరాజ్ థియేటర్ 70MM డీలక్స్	
భీమవరం	SRK పాండురంగా టాకీస్	తదుపరి చిత్రం	
అమలాపురం	వెంకటేశ్వర (డీలక్స్)	విశాఖపట్నం	
చీరాల	శాంతి థియేటర్	చిత్రాలయ	

హైదరాబాద్ ప్రభాత్, కమల్ & లిగల్ సికింద్రాబాద్ అలంకార్ వరంగల్ లక్ష్మి
ఖమ్మమెట్ వెంకటలక్ష్మి నిజామాబాద్ రమేష్

భమిడిపాటి సత్యనారాయణమూర్తి & సన్స్ (కాకినాడ)
సమర్పించు



భవానీ ఫిలిమ్సు వారి.

మాయని మమత

దర్శకత్వం: కమలాకర కామేశ్వరరావు బి.ఏ.,
నిర్మాత: భమిడిపాటి బాపయ్య పంతులు
నిర్వహణ: ఎన్.ఎల్.ఎన్.శాస్త్రి
ఆంధ్ర, సీడెడ్: పూర్ణా
చిత్తూరు జిల్లా: లక్ష్మీపిక్చర్స్
నైజాం: ఉషాఫిలిమ్స్

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు!

గిరిధర్ ప్రొడక్షన్స్
రెండు కుటుంబాలకథ
జానకి...కృష్ణ...విజయనిర్మల...నాగయ్య
రాజబాబు...ప్రభాకరరెడ్డి
సంగీతం:ఘంటసాల
దర్శకత్వం:C.S.రావు.B.A.(Litt)
నిర్మాత:V.S.గాంధి

మహాలక్ష్మి మూవీస్
బలే ఎత్తు చివరకు చిత్తు
కాంతారావు...రాజశ్రీ
రాజబాబు...విజయలలిత
దర్శకత్వం:వేదాంతం రాఘవయ్య
సంగీతం:సత్యం
నిర్వహణ:S.భావనారాయణ

సుప్రజా పిక్చర్స్
కిలాడి సింగన్న
S.V.రంగారావు...వాణిశ్రీ...నాగభూషణం
విజయలలిత...రాజబాబు...కాంచన(జూ)
సంగీతం:కోదండపాణి
దర్శకత్వం: I.N.మూర్తి
నిర్మాతలు:I.N.మూర్తి,T.R.చక్రవర్తి

శ్రీ పద్మావతీ ఫిలిమ్స్
ప్రొడక్షన్ నెం-1
కృష్ణ...గుమ్మడి...ముక్కామల...ప్రభాకరరెడ్డి...రాజబాబు
భారతి...వెన్నిరాడై నిర్మల...విజయలలిత
సంగీతం:K.V.మహదేవన్
కెమెరా:V.S.R.స్వామి
నిర్మాత:దర్శకుడు: M.మల్లికార్జునరావు

S.B.R.పిక్చర్స్
నా తమ్ముడు
జగ్గయ్య...శోభన్‌బాబు...నాగభూషణం
అల్లురామలింగయ్య...రాజబాబు
చంద్రమోహన్...భారతి...మణిమాల
సంగీతం:పెండ్యాల రచన:ఆత్రేయ
దర్శకత్వం: K.S.ప్రకాశరావు
నిర్మాత: S.భాస్కరరావు

నటరాజ ఫిలిమ్స్
ఎవరిని నమ్మాలి?
హరనాథ్...రామకృష్ణ...రాజశ్రీ
పద్మనాభం...అల్లురామలింగయ్య
ముక్కామల
సంగీతం: K.V.మహదేవన్
దర్శకత్వం: లక్ష్మణగోరే
నిర్మాత:ముత్తయ్య చెట్టియార్

FILM BUSINESS
PP
ది పూర్ణా పిక్చర్స్ (ప్రై) లిమిటెడ్
విజయవాడ, విశాఖపట్నం
సికింద్రాబాద్, గుంతకల్
మద్రాసు.

శ్రీ కల్పనా చిత్ర
సోమరిపోతు
చలం...చంద్రమోహన్
వెన్నిరాడై నిర్మల...జ్యోతిలక్ష్మి
సంగీతం: G.K.వెంకటేశ్
దర్శకత్వం: V.రామచంద్రరావు.B.A.(Hons)
నిర్మాత: K.V.K.బాబూరావు

రవి ఆర్ట్ థియేటర్స్
ఒకే కుటుంబం
నటరత్న, పద్మశ్రీ N.T.రామారావు
కాంతారావు...నాగభూషణం
రాజశ్రీ...లక్ష్మి
సంగీతం: కోదండపాణి
దర్శకత్వం: A.భీమ్‌సింగ్

శ్రీ సరస్వతీ చిత్ర
కథానాయకురాలు
వాణిశ్రీ...శోభన్‌బాబు
నాగభూషణం...రాజబాబు
సంగీతం: A.A.రాజ్
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:గిడుతూరి సూర్యం.
నిర్మాతలు
నల్లా వెంకటరావు...గిడుతూరి సూర్యం.

శ్రీ విజయశ్రీ కంబైన్స్
పాండవుల బాల్యకథ
కాంతారావు...అంజలి...కాంచన
సంగీతం: T.V.రాజు దర్శకుడు P.సుబ్రహ్మణ్యం
నిర్మాత:హనుమంతరావు

రవిచిత్ర ఫిలిమ్స్
ప్రొడక్షన్ నెం 3
S.V.రంగారావు.మొ॥ నిర్మాత:Y.V.రావు

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్
ప్రొడక్షన్ నెం-2
నటరత్న పద్మశ్రీ N.T.రామారావు మొ॥
నిర్మాత, దర్శకుడు: K.హేమాంబరధరరావు

నటప్రపూర్ణ T.L.కాంతారావు సమర్పించు
సంజీవిని ఫిలిమ్సు
ప్రొడక్షన్ నెం-2
దర్శకుడు: K.S.R.దాసు

నీలా ప్రొడక్షన్స్
శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కథ
(ఈస్ట్‌మన్ కలర్)
నిర్మాత, దర్శకుడు
P.సుబ్రహ్మణ్యం
నిర్వహణ: K.J.మోహన్

బసంత్ పిక్చర్స్
శ్రీకృష్ణ లీల
(ఈస్ట్‌మన్ కలర్)
నిర్మాత, దర్శకుడు:హోమీ వాడియా

M.V.R.మూవీస్
బొమ్మలాట
నిర్మాత: M.వెంకటరత్నం

విజయవంతముగా ప్రదర్శింపబడుచున్న చిత్రాలు

టైగర్ ప్రొడక్షన్స్
అఖండుడు

భవానీ ఫిలిమ్సు
మాయని మమత

కండ్లకు రక్షణ కలిగించి వారి
అందమును ఇనుమడింప చేయును
దర్బారు కాటుక
(రిజిష్టర్డు)
ఉత్పత్తి దారులు:
రాంబీర్ అండ్ కో.,
బొంబాయి-4
దర్బార్ గంధం, కుంకుమ తయారు చేయువారు

విశాలాంధ్ర
స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక అనుబంధం

మా ఖాతాదారులందరికి స్వాతంత్ర్యదిన శుభాకాంక్షలు
బెల్జియం రాయల్ వజ్రములు, డబుల్ కటింగ్, త్రిబుల్ పాలిష్ చాముండిక్వాలిటీ డైమండ్స్, అన్నిరకాల కలర్ రాళ్ళు, మంచి ముత్యములు, పుష్యరాగములు
స్వర్ణకార సోదరులకు కావలసిన పనిముట్లు
సరసమైన ధరలకు మావద్ద లభించును.
▼ చాముండి డైమండ్ హాల్ ▼
రాంగోపాల్ వీధి :: విజయవాడ - 1.

అనేక అవతారాలెత్తుతున్న ఐక్యకూటములు - కమ్యూనిస్టుపార్టీ కోరే జాతీయ ప్రజాతంత్ర సంఘటన

శ్రీ

వేములపల్లి శ్రీకృష్ణ

ఆసక్తి దాయకమైన విషయాలు ఇటీవల ఎన్నెన్నో జరుగుతున్నాయి. ఐక్య సంఘటనలను గురించి కలగూర గంపలని అవహేళనచేసిన వాళ్ళే ఇప్పుడు దానినొక తారక మంత్రంగా జపిస్తున్నారు.

భావసారూప్యత గల వాళ్ళు కలవాలన్న కోరిక నుండి 'మహత్తర కూటమి' పిలుపు వరకూ వెళ్ళింది. దీనికి కారణం లేకపోలేదు.

మనదేశ రాజకీయ రంగంలోనే ఒక కొత్త దశ ప్రారంభమయింది. రెండు దశాబ్దాలపాటు కాంగ్రెసు హద్దూ అదుపూ లేకుండా దేశాన్ని పరిపాలించింది. పెత్తనం గుత్తకు పుచ్చుకుంది.

రాజగోపాలాచారిలాంటి వాళ్ళు, రంగాలాంటి వాళ్ళు వామపక్షం చేతుల్లో కాంగ్రెస్ ఓడిపోయే పరిస్థితి వచ్చినప్పుడల్లా సమయానికి వచ్చి అదుపని ఆ ఆపదనుండీ కాంగ్రెసును కాచిరక్షించేవాళ్ళు. 1952మద్రాసులో రాజగోపాలాచారి 1955లో ఆంధ్రలో ఆచార్య రంగా పాత్ర అందరికీ తెలిసిందే.

కాంగ్రెసు అధికారానికి ఏ ప్రమాదమూ లేదనుకున్నపుడుమాత్రం ప్రతిపక్షం పోజుపెట్టి కాంగ్రెసు విధానాలు మరింత అధ్వాన్నంగానూ, అభివృద్ధి నిరోధకంగానూ మారటానికి నిర్విరామ కృషి చేసేవారు.

1967 ఎన్నికలలో కాంగ్రెసును గురించి చేతనైనంత చెడ్డగా చిత్రించిన రాజగోపాలాచారి తీరా ఎన్నికలలో కాంగ్రెసు దెబ్బ తినటంతోనే దేశానికి ప్రమాదం వచ్చిందంటూ బయటబడ్డారు స్వతంత్రపార్టీ, జనసంఘం. కాంగ్రెసులో మితవాద ముఠా కలవాలనీ మిశ్రమ ప్రభుత్వాలే శరణ్యమని చెప్పారు.

ఈ కుట్ర కొనసాగి అది బయటపడి పోవటంతో కాంగ్రెసు [illegible] చీలి రెండయింది. దేశంలో వివిధ శక్తులమధ్య పోలరైజేషన్ (విభజన) ప్రారంభమయింది.

త్రిపక్ష కూటమి

రాజ్యాధికారాన్ని చేజిక్కించుకునేందుకు అభివృద్ధినిరోధక త్రిపక్షకూటమి కుట్రలన్నీ ఒకదానివెంట ఒకటి భగ్నమవుతూ వచ్చాయి. వామపక్ష ప్రజాతంత్రశక్తుల మైత్రి వల్లనూ, వాటిమధ్య సమైక్యత వల్లనే ఇది సాధ్యమయింది.

ఈ కుట్రలు వరుసగా విఫలం చెందిన తర్వాత ఈ మధ్యనే పెద్దఎత్తున ఆడంబరంతో, అట్టహాసంతో 'మహత్తర కూటమి' నినాదాన్ని ప్రచారంలోకి తెచ్చారు. ఇందిరాగాంధీనుండీ, కమ్యూనిస్టులనుండీ దేశానికి ప్రమాదం ముంచుకొస్తుందనీ, ఈ ఉపద్రవం నుండి కాపాడేందుకు 'జాతీయ', 'ప్రజాతంత్ర'శక్తులు ఏకమై 'మహత్తరకూటమి' ఏర్పాటుచేయాలనీ పిలుపు యిచ్చి పత్రికల ద్వారా పెద్ద ప్రచారం చేశారు.

అన్ని ప్రయత్నాల లాగానే దీనికీ పురిటిలోనే సంధికొట్టింది.

కమ్యూనిస్టు వ్యతిరేక కూటమి కాకుండా ఇందిరాగాంధీకి వ్యతిరేకమైతే తాము కూడా చేరతామన్నారు యస్. యస్. పి. నాయకులు. ఒకవక్క వామపక్ష పార్టీల సమావేశానికి ఆహ్వానాలు పంపించి మరో ప్రక్క మొరార్జీదేశాయితో మంతనాలు సాగించారు జార్జిఫెర్నాండెజ్.

సిండికేటుల దశ సూత్ర కార్యక్రమం సవరిస్తే చేరతామన్నారు జనసంఘీయులు. అందుకు సిద్ధమేనని నిజలింగప్ప అనటంతోటే ఆయన శిష్యకోటిలో ముసలం బయలుదేరింది.

ఈ ఆటలూ, అడ్డు ఆటలూ ముగిసిన తర్వాత, అన్ని ప్రయత్నాలూ విఫలమయిన తర్వాత - యస్. యస్. పి, పి. యస్. పి ల ఏకీకరణం కోసం సంప్రదింపులు జరుగుతున్నాయి.

సోషలిస్టు, ప్రజాతంత్ర శక్తులు కలవాలంటూ అందులో కొత్త కాంగ్రెసును గూడా స్థానం వుండాలంటుంది పి. ఎస్. పి. నాయకత్వం. వచ్చి మితవాద వర్గాలు అధికారంలోకి రాకుండా కొత్త కాంగ్రెసుతోనూ, తీవ్రవాద వామపక్షశక్తులు అధికారంలోకి రాకుండా సిండికేటుతోనూ కలవటం తమ విధానంగా పేరు చెబుతున్నారు. ఈ ఐక్యతకు ఒక కనీస కార్యక్రమం ప్రాతిపదికగా వుంటుదంటారు. ఒకవైపున యస్. యస్. పి. తోనూ మరోవైపు కొత్త కాంగ్రెసుతోనూ రాయబారాలు జరుపుతున్నారు.

ఇక యస్.యస్.పి. విషయం చూడండి. కొత్త కాంగ్రెసుతో ఏ పక్క తావున్నా, ఎట్టి పరిస్థితులలోనూ సర్దుబాటు చేసుకునే సమస్యలేదనీ - పాత కాంగ్రెసు అధికారంలో వున్న రాష్ట్రంలో దానితోనూ పొత్తు వుండదనీ - చెబుతూనే, ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ఎవరితోనైనా కలిసేందుకు తాము సిద్ధమే నంటారు. అయితే అడపాదడపా 'కాలపరిమితితో గూడిన కార్యక్రమం' గురించి మాట్లాడుతుంటారు.

దెయ్యంతోనైనా నెయ్యం

కాంగ్రెసుకు వ్యతిరేకంగా దెయ్యంతోనైనాసరే నెయ్యంనెరుపుతా నంటాడు రాజ్ నారాయణ్.

అచ్యుతమీనన్ వ్యతిరేకంగా సైతాన్‌తోనైనా స్నేహం చేస్తానంటాడు నంబూద్రిపాద్.

కమ్యూనిస్టుపార్టీ భాగస్వామిగా వున్న ఐక్య సంఘటనను [illegible] దెబ్బ కొడితేనే గాని అభివృద్ధి నిరోధకులను ఓడించలేమని మార్క్సిస్టుపార్టీ తీర్మానమే వుంది.

ఇది యిలా వుండగా ప్రాంతీయంగా వున్న చిన్న పార్టీలన్నీ కలవాలంటూ బయలుదేరాడు బిజూపట్నాయక్.

"ఐక్యసంఘటన" అనే దానికి ఎన్ని రూపకల్పనలు జరిగాయో, ఎన్ని అవతారాలెత్తుతున్నారో పై విషయాలనుబట్టి అర్థమవుతుంది.

దేశంలోని వచ్చి మితవాద, మతవాద అభివృద్ధి నిరోధకులు - కాంగ్రెసు లోపలా వెలుపలా వున్నవారు - సమైక్యమై దేశాన్ని మరింత మితవాదం వైపు మళ్ళించటమా?

లేక వామపక్ష ప్రజాతంత్ర శక్తులు - కాంగ్రెస్ లోని వారితోసహా - సంఘటితమై అభివృద్ధి నిరోధక వర్గాలను ఓడించి దేశం నడకను వామపక్షంగా మళ్ళించటమా?

ఈ రెండు మార్గాలు దేశం ముందున్నాయనే విషయం దశాబ్దాల నుండి కమ్యూనిస్టు పార్టీ చెబుతూనేవుంది. మితవాదం వైపు మొగ్గకుండా రెండవ మార్గాన మరల్చేందుకు వామపక్ష ప్రజాతంత్రశక్తుల సమీకరణకు కృషిచేస్తూ వచ్చింది.

ఈనాడు దేశంలో జరుగుతున్న పరిణామాలు ప్రతిఒక్కరికీ స్పష్టంగానే కనిపిస్తున్నాయి.

కాంగ్రెసులోనూ, యితర పార్టీలలోనూ రాజకీయ విభజన అభివృద్ధి నిరోధక, అభివృద్ధికర శక్తులమధ్య స్పష్టంగా తేలిపోక పోయినా ఆ మార్గంలోనే పరిణామాలు జరుగుతున్న విషయం కనిపిస్తూనేవుంది. ప్రజాపోరాటాలు యింకా ముందుకు సాగిన కొద్దీ ఈ విభజన యింకా విస్పష్టరూపం తీసుకుంటుంది.

ఈ రాజకీయ విభజన జరగాలని వాంఛించేపార్టీలుగాని, శక్తులుగాని, స్థిరమైన ఐక్యసంఘటన విధానాన్ని అనుసరించటంద్వారా [illegible] సాధించగలుగుతాయి.

దేశ [illegible]లో ప్రజాతంత్రానికి ప్రమాదం వచ్చి మీద పడుతుంది గనుక, ఈ ప్ర[illegible]నుండి కాపాడేందుకు మూడు పార్టీలూ ముఠా కట్టక తప్పదంటూ ముందుకువచ్చారు రాజగోపాలాచారి. జాతీయ ప్రజాతంత్ర శక్తులు సంఘటితం కావాలన్న సిండికేటు నినాదాన్ని కొమ్ముకు తగిలించుకున్నారు.

జాతీయ ప్రజాతంత్రసంఘటన

పదేళ్ళుగా కమ్యూనిస్టుపార్టీ జాతీయ ప్రజాతంత్ర సంఘటన తన లక్ష్యంగా ప్రకటిస్తూ వచ్చింది. అదేమాటల్లో ఈ నాడు కరుడు గట్టిన కమ్యూనిస్టు వ్యతిరేకులు సైతం మాట్లాడుతున్నారు. జాతీయమని, ప్రజాతంత్రమని, సోషలిస్టు, ప్రజాతంత్ర శక్తులు ఒకటి కావాలంటూ యస్. యస్. పి. పి. యస్. పి. లు మాట్లాడుతున్నాయి. సోషలిజం, జాతీయత, ఆర్థిక రంగంలో తీవ్రవాదం, సెక్యులరిజం, సాంఘిక సమానత్వం, ప్రజాతంత్రం వ్యతిరేకించని పార్టీలతో కలుస్తామంటూ ఒక దండకాన్ని తయారు చేసింది. యస్. యస్. పి.

ఇవన్నీ చూస్తుంటే కొందరికి తికమక కలిగేంతగా వుంటున్నాయి. వీరు చెప్పే జాతీయతకు అర్థమేమిటి? సోషలిజం, సాంఘిక సమానత్వానికి అర్థమేమిటి? ఏది ప్రజాతంత్రం? ఏది సెక్యులరిజం? ఆర్థిక విధానంలో రాడికలిజం అంటే అర్థమేమిటి? ఇవన్నీ ఆలోచించవలసిన విషయాలు.

సామ్రాజ్యవాద అవశేషాలనుండి దేశానికి సంపూర్ణ విముక్తి చేకూర్చాలనీ, ఫ్యూడల్ భూస్వామ్యం, గుత్త పెట్టుబడిదారీ శక్తుల గుప్పెట నుండి మన ఆర్థిక, సాంఘిక వ్యవస్థను బయటికి లాగి జాతీయ, ప్రజాతంత్ర పంథాలో ముందుకు నడపాలనీ. అందుకు శక్తివంతమూ, సమరశీలమూ అయిన జాతీయ ప్రజాతంత్ర సంఘటనను నిర్మించాలనీ తనలక్ష్యంగా కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమంలో స్పష్టంచేసింది.

మనదేశ పురోగమనానికి అడ్డుతగులుతున్న సామ్రాజ్యవాద ఫ్యూడల్ అవశేషాలను తొలగించి స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోవాలి. సంపద కేంద్రీకరణను అరికట్టి ప్రజల జీవిత ప్రమాణాలను పెంపొందించాలి.

గుత్తసంస్థలను అదుపులో పెట్టకుండా, వాటిని పడగొట్టకుండా ఇది సాధ్యమవుతుందా? రాజ్యాంగ వ్యవస్థమీద ఈ వర్గాల పట్టు తొలగించకుండా ప్రజాతంత్రం వర్ధిల్లగలుగుతుందా?

మన ఆర్థిక వ్యవస్థలో కీలకమైన రంగాలలో ఈనాటికీ తిష్టవేసుకున్న విదేశీ పెట్టుబడులను స్వాధీనపరచుకునే చర్యలకు పూనుకోకుండా మాటాడేవారి జాతీయత. దేశభక్తి సందేహాస్పదం.

మన దేశరక్షణకు సంబంధించి, మన స్వాతంత్ర్య పరిరక్షణకు సంబంధించి కొన్ని సంఘటనలు జరిగినపుడు మన శత్రువు లెవరో, మన మిత్రు లెవరో తేల్చుకొనే అవకాశం చిక్కింది. (కాశ్మీర్, గోవా, పాకిస్తాన్ దురాక్రమణ, చైనా దాడి వగైరా). మన జాతీయ ప్రయోజనాలకు నష్టదాయకంగా వ్యవహరించిన దేశాలేవి? మనకు మిత్రులుగా వ్యవహరించిం దెవరు? మన దేశ ఆర్థిక పురోభివృద్ధికి ఉపయుక్తమైన సహాయం ఎవరినుండి వస్తోంది? అలాంటి సహాయాన్ని నిరాకరిస్తూ తమ ఆర్థిక ప్రాబల్యాన్ని నిలబెట్టుకునేందుకే పెనుగులాడే దెవరు?

ఏది దేశభక్తి?

ఏది జాతీయత?

సామ్రాజ్యవాదులనూ, వారి కీలు బొమ్మలైన సైగాన, దక్షిణ కొరియా, తైవానలనూ వెనక వేసుకువస్తున్న వర్గాలుగాని, రాజకీయపార్టీలుగాని జాతీయత పేరు చెప్పు[illegible] ఆశ్చర్యంగావుంది.

స్వాతంత్ర్యానంతరం ప్రధానమైన పెట్టుబడి వనరులను చేజిక్కించుకుని, విశేష లాభా లార్జించి, సంపద కూడగట్టి కుబేరులైన వారెవరో అందరికీ తెలుసు. వారి చేతిలోన్న బ్యాంకులను ముందు జాతీయం చేయటం అవసరం.

బ్యాంకుల జాతీయకరణను వ్యతిరేకించే

(మిగతా అనుబంధ ఒకటి 2వ పేజీలో)



ఉత్తరహిందూస్థానములో జైత్రయాత్ర చేసిన గంగారాం
ఆంధ్రదేశపర్యటన నేడేప్రారంభం!
విజయవాడ.. శ్రీనివాసమహల్
గుంటూరు - రంగమహల్
(ఉదయం ఆటలతో)
చిత్రనగరి
పెహచాన్
ఈస్ట్‌మన్‌కలర్
మనోజ్‌కుమార్
బబిత
బలరాజ్‌సహాని
బాండ్‌ఉస్మాని
శైలేష్‌కుమార్
*
సంగీతం
శంకర్‌జైకిషన్
దర్శకనిర్మాత
సోహన్‌లాల్‌కన్వర్
గిరీష్ రిలీజ్



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో
సెప్టెంబర్
విడుదల
SREE VIJAYA FILMS
వెలగా వెంకట రమణప్రసాద్ సమర్పించు
శ్రీవిజయా ఫిలిమ్స్ వారి
మనసిచ్చి చూడు
దర్శకత్వం ఎ.సి. త్రిలోకచందర్ MA. నిర్మాత వెలగా రామకోటయ్యచౌదరి MA
మాటలు శ్రీశ్రీ పాటలు రాజశ్రీ సంగీతం.ఎం.యస్.విశ్వనాథం, బి.గోపాలం, నిర్వహణ డాక్టర్ రాజాచౌదరి
ఆంధ్ర, నైజాం వెరైటీ పిక్చర్స్ సీడెడ్: బలరామ్ పిక్చర్స్

త్వరలోనే!
పారిజాతాలలా జలజల కురిసే
నవ్వులతో, పన్నీటి జల్లులా
ఝల్లుమనిపించే సన్నివేశాలతో
మీ కుటుంబమంతటికీ
వెన్నెట్లో వనభోజనం!
పద్మశ్రీ ప్రొడక్షన్స్
అల్లుడే మేనల్లుడు
దర్శకుడు.పి.పుల్లయ్య బి.ఎ.
నిర్మాత వి.వెంకటేశ్వర్లు బి.ఎ.
కథ.మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ
సంగీతం:శంకర్
కెమెరా:ఎస్.యస్.వర్మ BSc.,C.P.
కళ:యస్.కృష్ణారావు
శ్రీ ఫిలింస్ విడుదల
ఈ చిత్రంలోని పాటలు హెచ్.ఎమ్.వి, కొలంబియా రికార్డులలో వినండి
NVKR

మా ఖాతాదార్లకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
శ్రీ వాసవీ భవన్ &
హొటల్ నటరాజ
బ్రాహ్మణ భోజన హోటల్స్,
ఇన్నీస్‌పేట : : రాజమండ్రి-2.

స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు
జైహింద్ హొటల్ బ్రాహ్మణ భోజన, కాఫీ హొటల్
అన్ని సౌకర్యాలు గల **జైహింద్ లాడ్జి**
హొటల్ ద్వారక్ ఎయిర్ కండిషన్డ్
భోజన, కాఫీహోటల్ ⁂ లాడ్జింగ్ సౌకర్యంతో
కోటగుమ్మం : : రాజమండ్రి
గోదావరి స్టేషన్ దిగిన వెంటనే మా ఆతిథ్యాన్ని స్వీకరించండి
రుచికి, శుచికి, ఆదరణకి మా ప్రత్యేకత

స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు !
దుష్టమతశక్తుల అణచివేతకు కంకణం కట్టుకున్న భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి
మా హృదయ పూర్వక అభినందనలు - మద్దతును ప్రకటిస్తున్నాం
ది రాజమండ్రి రిక్షా పుల్లర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
రాజమండ్రి
అధ్యక్షులు : మేడూరి సత్యనారాయణ
★ 1970 జనవరి 26 నుండి 50 రిక్షా బండ్లకి రోజుకి 20 పైసలు మాత్రమే వసూలు చేస్తున్నాం. త్వరలోనే ఈ 50 మంది రిక్షా డ్రైవర్లకు రిక్షాలు స్వంతంగా యిచ్చివేయగలమని తెలియజేయుటకు సంతసిస్తున్నాము.

మా అభిమాన ప్రేక్షకులకు, నిర్మాతలకు,
డిస్ట్రిబ్యూటర్లకు, సినీ కళాకారులకు....
స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా
మా హృదయ పూర్వక
శుభాకాంక్షల నందజేస్తున్నాం.
శ్రీ విజయామహల్, మండపేట.

ముక్కలైన భాండం

— బొల్లిముంత నాగేశ్వరరావు

ఎన్నో సంవత్సరాలు
ఇనుప పాదాల కింద నగ్గి-
అన్ని అమానుషాలకీ
అవమానకరంగా తలవొగ్గి-
రావణాసురుడి చెరలాంటి
రాబందుల కర్కశం ముక్కలనుండి-
పాపం ఎలాగో చివరికి
బయటపడింది 'భారతమ్మ'
పడిన పర్యవసానంగా
పండుగ చేసుకోవాలనుకుంది :
'పిచ్చితల్లి'కి భక్తి ఎక్కువ :
భగవంతుడంటే మక్కువ :
నైవేద్యం సమర్పించాలని
నానా యాతనలూపడి
పయస్సునుండి - దినుసులదాకా
పదేపదే సేకరించింది-
కండలు లేని ఎండిన పేదవాడిలాంటి
కట్టెపుల్లల్ని ఏరుకొచ్చింది :
వాటిని పొయ్యిలో పెట్టి
ఉష్ణం పుట్టించింది :
ఉన్నవి కాస్తా పరాయివాడు ఊడ్చుకుపోగా
ఇంకా ఏమైనా మిగిలితే
పరాన్నభుక్కుల్లాంటి పందికొక్కులు
ఇంట్లో కన్నాల్లో దాచుకోగా -
ఇసుగు పొసుగు దగ్గరకి
చేటప్పుకోసం సిగ్గు వచ్చిపోయింది :
అప్పిచ్చినంత తెచ్చుకొని
ఆనందోద్రేకంతో అవీ యివీ కలిపి
ఎలాగయితేనేం నైవేద్యం తయారుచేసింది-
అంతకుముందే తలారా స్నానం చేసింది :
దైవార్పణం జరిగినతర్వాత
ఎండుపుల్లల్లా వున్న తన పిల్లల్నందర్నీ
పోగుచేసి
వరుసాగ్గా కూర్చోపెట్టింది :
'తినండర్రా నాయనలూ - తిని
మనండర్రా నాయనలూ' అంటూ
భాండంమీది మూతతీసి
భయపడిపోయిం దొక్కసారిగా -
'ఇదేమిట్రా యిలా జరిగింది :
ఏదో అపచారం జరిగింది :
కాస్సేపన్నా కాలేదు వండి
కుళ్ళిపోయిందేమిరా పాకం :
'- సంఘాలు'గా వున్న విషక్రిములు-
'- సేనలు'గా వున్న ఈ విషక్రిములు-
'- కేటుల్లాంటి' ఈ విషక్రిములు-
'స్వతంత్రంగా' ఈ భాండంలో
ఇష్టమొచ్చినట్టు
తిరుగుతున్న ఈ విషక్రిములు
ఎలా పుట్టాయి చెప్మా : ?
పాకాన్ని పాడుచేశాయి : మీ బ్రతుకు
నాశాన్ని పాడుచేశాయి :'
భారతమ్మ ఏడుస్తూంది :
బిక్కచిక్కినో డొకడు-
ఆకలవుతున్నో డొకడు
ఆవేశంగా అన్నాడిట్లా-
వడ్డించని విస్తరినిచూసి
ఉడుకెత్తిపోయాడు వాడు :
'అమ్మా :' ఇప్పుడేడిస్తే ఏం లాభం :
'వుచ్చు భావాల' పొయ్యిని వెలిగించి
మతమౌఢ్యం పాత్రలోపల
'అభ్యుదయ విరోధం' అవునుండి
'పచ్చి ఛాందసం' పాలుపోసి
'సామ్యవాద' సువాసనలు వెదజల్లని
అసుగంధ ద్రవ్యాలను కలిపి-
ఇరుగు పొరుగిచ్చిన విషతుల్యమైన
పిండిని తెచ్చి-
వండితే -
ఇంకా ఏమౌతుందమ్మా :
పాకం పాడైపోయింది -
పరాన్నభుక్కులు పుట్టాయి :
భరింపరాని ఆవేదన మా హృదయాన్ని
బద్దలు చేస్తూంది :
మా కాకలేస్తూంది :
ఇంక మేం సహించలేం-
నీ వండిన ఈ భాండాన్ని
కుళ్ళిన ఈ భాండాన్ని -
విషపురుగులకు మాత్రమే వసతినిచ్చే
ఈ భాండాన్ని
ఇంక మేం సహించలేం-
ముక్కలు ముక్కలుచేసి
మురుగుకాల్వలో పడేస్తాం :
మరోసారి మే మిచ్చిన పాత్రలో
మే మందించిన దినుసులతో-
ఎలాంటి ఛాందసాల విషవాయువులూసోకని
సమతా - మమతా స్థలాల్లో
వండి వార్చవే తల్లీ మాకు-
ఆకలేస్తూంది -
ఆగలేం మేమిక -
[అంటూ భాండాన్ని పగులగొడుతుంటే
పురుగులకు భాష వచ్చింది -
మేం మాత్రం మీ వాళ్ళంకామా అంటూ
భారతమ్మవంక చూసి పెద్దగా అరిచాయి :
పాకాన్ని విషం చేసిన మీరు
నా వాళ్ళెలా అవుతారు :
ఛీ : నోరుమూసుకొని పొండంది
భారతమ్మ]

పడవే ప్రపంచం, బ్రతుకే గాలిలో దీపం

చిత్రం : వరిమి హనుమంతరావు

ఆహ్వానం

—డా. నెల్లుట్ల వేంకటేశ్వరరావు

కంపువ్యాధి ముదిరింది
కుళ్ళుకంపు పెరిగింది
ఇష్టాయిష్టాలతో సంబంధంలేదు
బలవంతాన పట్టుకోవాలి-
ఈ సంఘంలోని కొన్నిఅంగాల తీసేయాలి
ఔషధాలనిస్తూ,
ఆలస్యంచేస్తూ,
ఎన్నేళ్ళని ఎదురుచూస్తాం ?
ఎంతకాలమని యీ బాధలసహిస్తాం ?
ఒక అంగంనుండి యింకో అంగానికి,
కళ్ళకు కనిపించకుండా,
రక్తంతోకలిసి రవాణాఅవుతున్నది,
అవినీతి బ్యాక్టీరియాలు,
అక్రమాల వైరసులు,
కుయు కుల కుష్టువ్యాధిక్రిములు
ఆంటీ కరప్షన్
ఆంటీబయోటిక్‌తో
ఇమ్యూనిటీ వచ్చేసింది జీవులకు
ప్రతిరోజూ బాధతో అరుస్తూ,
ప్రతినిమిషం ఏడుస్తూ, చస్తూ,
నరకయాతన పడేకన్నా,
కుళ్ళినఅంగాలకోసి
దహనంచేయడం ఉత్తమం :
ధైర్యంకలవాళ్ళంతా ఏకంకండి :
కుళ్ళు సహించనివాళ్ళంతా చేతులు కలపండి :
చిట్కాలు మంత్రాలు నేర్చినవాళ్ళు,
చీకట్లో బ్రతికేవాళ్ళు
ఏనాడూ వొప్పుకోరు -
ఎన్నడూ బాగుపడనీయరు -
యువతరం విషజ్వరంతో,
బాధపడుతున్న దంటారువాళ్ళు
ఆ దివాంధాలతో మనకేంపని :
ఆ దిక్కుమాలిన యోగులతో మనకేంపని ?
నవసమాజాన్ని సృష్టిద్దాం రండి :
జనసమానతను స్థాపిద్దాంరండి :
కలుషితమైన వాయువును,
'అల్ట్రా వయలెట్‌రేస్'తో
పరిశుభ్రంచేద్దాంరండి :
డెనేక్సిరై ప్రవహించే
ప్రజావాహినిని,
గగనఝరీ జలంగా
మారుద్దాం రండి :

చందాదారులుగా చేరండి!
సోవియట్ భూమి
భారత - సోవియట్
మైత్రీ సచిత్ర పక్ష పత్రిక
ఇంగ్లీషు, తమిళం, తెలుగు, కన్నడం, మళయాళం,
మరి 8 భారతీయ భాషలలో ప్రచురితం
16-5-70 నుండి వర్తించే రేట్లు

	ఇంగ్లీషు రు.	ప్రాంతీయ భాషలు రు.
1 సంవత్సరం	7·00	6·00
3 సంవత్సరాలు	18·00	15·00

(పునరుద్ధరణ : రు. 1/- తక్కువ)
సోవియట్ ల్యాండ్
44 త్యాగరాయరోడ్ : టి. నగర్ : మద్రాసు-17

మా ఖాతాదారులకు,
శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షల నందజేస్తున్నాం

PRINTING AND BINDING

Yes... we have through experience Discovered... Just this thing — A very simple thing — that in production of Quality Work the primary thing besides attention, devotion, talent, etc., is the Love at every stage in handling the Job. Yes it is a Love as Great as a Mother's.

You can be sure of that devotion to the job you are pleased to entrust to us.

SWATANTRA ART PRINTERS
VIJAYAWADA-4 • PHONE

బాటా షో విండో అవతల



బాటా షో విండో మిమ్మల్ని ఆకర్షించడం సహజమే. ఇంకా బాగా చూడాలని ఆగుతే చాలు వెంటనే అంతా వేరుగావుండే ఓ క్రొత్త లోకంలోకి వెళ్తారు. ఓ మారు అందర్నీ వూహించుకోండి - స్త్రీలు, పురుషులు, బాలబాలికలు, యువకులు, వృద్ధులు మెచ్చునైన జోళ్లు తొడుక్కొని బాటా షాపులోంచి పైకి వస్తుంటారు.

కాని ఆ షోవిండో అవతలేముందో? బాటా సంస్థను గూర్చి విపులంగా కళ్లకు కట్టినట్టు చెప్పనీయండి.

కనుల పండువైన దృశ్యం!

ఓ సైన్యంలాంటి 22,000 మంది నేర్పరులైన సాంకేతిక సిబ్బంది, అధునాతన మెషిన్లమర్చిన ఫ్యాక్టరీలు రోజుకి 200,000 జతల జోళ్లను తయారు చేస్తున్నారు. ఉత్పత్తి అంత ఎక్కువైనా సరే ఆ కుట్టులో, ఆ చేతలో వ్యక్తిగత నేర్పు, చాతుర్యం వుట్టిపడుతోంది.

మీకు నచ్చినవి, పాదాలకు సరైన జోళ్లను ఎంచి తొడిగే దీక్షాపరులైన సిబ్బంది 1100 చిల్లర విక్రయ శాలలలోనూ, [illegible] 480 టోకు విక్రయ డిపోలలోనూ, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లుగానూ వున్నారు.

జోళ్లు మీకే కాకుండా, ప్రపంచ మంతటా ఆడంబరమైన దేశాలలో వున్న ప్రజానీకంకోసం 10,000,000 జతలు తయారుచేసే యీ బాటా వుద్యోగుల నివాసానికి చిన్న పట్టణాలే వున్నాయి.

ఇదంతా మీకు ఓ చిటికెలో కనిపించదే.

మరో మారు మాతో యీ జోళ్ల ప్రపంచంలోకి వచ్చి కంటికింపైన యీ బాటా చిత్ర విచిత్రాలను విడివిడిగా సావకాశంగా చూడండి.

Bata

బి. హనుమంతరావు
హోల్‌సేల్ అండ్ రిటైల్ వైన్ మర్చంట్స్
పార్సీపాపు వీధి — గుంటూరు
ఫోన్ నెం. 21154

అన్ని రకములైన బ్రాంది, బీరు, వైన్, జిన్ వైన్
విదేశీ మద్యములు అమ్మబడును.

Phone No. 3456

SHA AMICHAND TARACHND & CO.

Distributors :

Ballarpur Paper & Straw – Board Mills Ltd.

AND

Sub Distributors :

Kesoram Rayons, Calcutta.

Post Box No. 120, Nandipativari Street,

VIJAYAWADA-1 (A. P.)

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో

కోమల ఎలక్ట్రికల్స్

*

కోమల ఎలక్ట్రికల్స్
స్టేషన్ రోడ్డు
గుంటూరు

*

ఫిలిరాడ్, ఫిలిఫంకన్, వెస్టన్ రేడియోలు,
ట్రాన్సిస్టర్లు, ఉషా ఫ్యాన్లు, వాటర్ కూలర్స్,
ఎలక్ట్రికల్ సామానులు లభించును.

జాతీయ ప్రజాతంత్ర సంఘటన

(అనుబంధం I - 1వ పేజీ తరువాయి)

వారూ, ఆ వ్యతిరేకించే వారితో సహకరించే వారూ సోషలిజమనీ, సాంఘిక న్యాయమనీ, ప్రజా స్వామ్యమనీ మాట్లాడటం గూడా ఆశ్చర్యకరంగానే వుంటుంది.

బ్రిటిష్ పరిపాలన కాలంలో వలపాలకులకు నమ్మినబంటులుగా వ్యవహరించినవారే, స్వాతంత్ర్యానంతరం రాజభరణాలరూపంలో పారితోషికాలు పొందుతుంటే, ప్రత్యేక సౌకర్యాలు అనుభవిస్తుంటే, లక్షల ఎకరాల భూమిని భుక్తం చేసుకుని నిరుపేద రైతాంగాన్ని భూమాతకు దూరంచేస్తుంటే ఈ స్థితి అలాగే కొనసాగాలని చెప్పేవారి జాతీయత ఏపాటిది? వారి ప్రజాతంత్రం ఎంత బూటకమయింది?

ఈ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడటం కమ్యూనిస్టుపార్టీ లక్ష్యం. అదే నిజమైన జాతీయత, అదే ప్రజాస్వామ్యం. ఈ పోరాటం నడిపే శక్తుల కలయిక జాతీయ ప్రజాతంత్ర సంఘటన అవుతుంది

రాజగోపాలచారికి గాని, సిండికేట్ ముఠాకు గాని జాతీయత అంటే కమ్యూనిజంనుంచీ, సోషలిజంనుండి దేశాన్ని రక్షించటం. సామ్రాజ్యవాదులను, గుత్త పెట్టుబడిదారీ వర్గాలను, సంస్థానాధిపతులను సంరక్షించటం. అదే వారిదృష్టిలో ప్రజాతంత్ర రక్షణ. జాతీయ ప్రజాతంత్ర శక్తులు ఏకంకావాలంటే వారి మాటల్లో అర్థం ఇదే. కాదంటే పైనచెప్పిన వర్గాలతో పోరాడతామని ఒక్కమాట చెప్పమనండి.

ఒక్కొక్క నిర్దిష్టసమస్య వచ్చినప్పుడు వారు ఏవర్గాల పక్షంగావున్నారో తెలుస్తుంది. పశ్చిమ జర్మనీలోని జాతీయ దురహంకారులను, ఇజ్రాయిల్ దురాక్రమణ వాదులను, దక్షిణకొరియా, దక్షిణవియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వాలనూ, తైవాన్ దీవిలో దిష్టిబొమ్మలాగా వ్యవహరిస్తున్న చాంగ్ కై షేక్‌నూ బలపరిచేవారు, వారికి నిరంతరం ఆయుధ అంగబలాన్నిచ్చి పరిరక్షించే అమెరికన్ యుద్ధోన్మాదులను బలపరిచేవారు, సామ్రాజ్యవాద వ్యతిరేకులూ గారు. దేశాభిమానులూ కారు.

ఆర్థికవనరులన్నీ పోగుబడివున్న బ్యాంకులను జాతీయం చేస్తే దానిని వ్యతిరేకించేవారు, రాజభరణాలు రద్దుకావాలంటే కాదు గూడదనేవారు, భూ సంస్కరణ లంటేనే పొడగిట్టనివారు దేశాభిమానులూ, ప్రజాతంత్రవాదులూ ఎలా అవుతారు?

అభివృద్ధి నిరోధక వర్గాల ముసుగు

జాతీయత, ప్రజాతంత్రం అనేది అభివృద్ధి నిరోధక వర్గాలకు ముసుగుమాత్రమే. మేకతోలు కప్పుకున్న పులులవి. గోముఖ వ్యాఘ్రాలు. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టి ప్రజాతంత్ర శక్తులను ఛిన్నాభిన్నంచేసే ఐక్యతా పరధజాతే దుష్టశక్తులవి.

ఈ ప్రాథమిక విషయాలనుగాని, వర్గ సంఘర్షణ వాస్తవాలనుగాని గమనించకుండా కుప్పిగంతులతో డాంగే, యస్.పి. నాయకత్వం ఆచరణలో అనేకసమయాలలో అభివృద్ధి నిరోధక వర్గాలకు సహాయపడుతోంది. ఇలాంటి బాధ్యతారహిత ప్రవర్తనవల్లనే ఫాసిస్టు వ్యతిరేకశక్తుల సమైక్యత సంసిద్ధంకాక జర్మనీలో ఫాసిజం అధికారంలోకి వచ్చేందుకు సోషల్ డెమాక్రట్లు సహాయపడ్డారు.

దేశంలో ఈనాడు కాంగ్రెసులో చీలిక అనంతరం గూడా ప్రధాన శత్రువుగా ఇందిరాగాంధీ వర్గాన్ని చూస్తూ సిండికేట్, జనసంఘం, స్వతంత్రపార్టీ కూటమికో సహాయపడాలనే ఉవ్విళ్ళూరుతున్నారు.

కాంగ్రెసు రెండు దశాబ్దాలుగా ఎదురులేని పరిపాలన సాగించి 1967 లోనే ఎన్నికల్లో ఓటమి తినటం, దేశవ్యాపిత ప్రజా ఉద్యమాలు రావటం, ఐక్యసంఘటన ప్రభుత్వాలు ఏర్పడటం, వీటి పర్యవసానంగా కాంగ్రెసు రెండుగా చీలడంజరిగింది. ఈ చీలికతో పాటు కొన్ని కార్యక్రమ సమస్యలు ముందుకువచ్చాయి. యీ సమస్యలమీద యెవరి వైఖరి ఏమిటో అర్థమయింది.

కొత్తకాంగ్రెసు నాయకత్వం సైతం సామ్రాజ్యవాదానికి, గుత్తపెట్టుబడిదారులకు వ్యతిరేకంగా నిర్దిష్టమైన కార్య విధానాన్ని చేపట్టని మాట నిజం.

ఐతే ప్రభుత్వ విధానాలను మరింత అభివృద్ధి నిరోధక మార్గాన పట్టించాలనే త్రిపక్ష దుష్టకూటమికీ, దానిని కొన్ని సందర్భాలలో నైనా వ్యతిరేకించి కొంతమేరకు నిర్దిష్ట చర్యలకు పూనుకునే కొత్త కాంగ్రెసుకూ తేడా చూడకపోవటమేగాక తల క్రిందికి కాళ్ళుపైకిపెట్టి చూడటంకూడా వీరికి అలవాటయింది.

మార్క్సిస్టుపార్టీ పాత్ర

మార్క్సిస్టుపార్టీ విషయం ఆలోచిందాం. బెంగుళూరులో కాంగ్రెసు ఏ. ఐ. సి. సి. సమావేశం జరిగిన వెనువెంటనే వారి కేంద్రకమిటీ సిండికేటును గురించి యీ విధంగా చెప్పింది

"భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిండికేటును ఓడించటానికి సంసిద్ధంగా వుంది. ఎందుకంటే యీ ముఠా పాలక పార్టీలో బాహాటంగా బయలుదేరి, తెగబడిన నిర్మాణయుతమైన అభివృద్ధి నిరోధక విభాగం గనుక, పైగా స్వతంత్ర పార్టీ-జనసంఘాల రూపంలో వున్న విప్లవ ప్రతీఘాత శక్తుల హృదయ పూర్వక సహకారం వీరి కుంది."

"కాంగ్రెసు లోని గుత్త వర్గాల తరపు తెగబడి ముందుకు వస్తున్న వకాల్తాదారు"గా సిండికేట్ ముఠాను వీరి తీర్మానం వర్ణించింది. కాంగ్రెసు లోని ఈ అంతర్గత పోరాటం హద్దులు మీరి జరుగుతోందనీ, ఇది చాలా ప్రాముఖ్యంగల రాజకీయ పరిణామాలకు దారి తీస్తుందనీ చెప్పారు.

సిండికేట్‌వర్గ అభివృద్ధి నిరోధకవిప్లవ ప్రతీఘాత శక్తుల ఐక్యసంఘటన నిర్మించేందుకు కృషిచేస్తోందనీ - బరితెగిన కమ్యూనిస్టు వ్యతిరేక ఉన్మాదమూ, పచ్చి సోవియట్ వ్యతిరేకత, శాంతి అలీన విదేశాంగ విధానంలో మిగిలిన దానిమీద తీవ్రమైన దాడి, దేశీయ, విదేశీ గుత్త సంస్థల తరపున సిగ్గువిడిచిన వకాల్తా - ఇవే సిండికేట్, దాని మిత్రులైన జనసంఘం స్వతంత్రపార్టీలు చేపట్టిన విధాన సారాంశమని 1970 ఫిబ్రవరిలో మార్క్సిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రకటనలో చెప్పారు.

అధ్యక్ష ఎన్నికలలో శ్రీ గిరిని బలపరిచారు. త్రిపక్షకూటమి అవిశ్వాస తీర్మానాలకు వ్యతిరేకంగా ఇందిరాగాంధీ ప్రభుత్వానికి అనుకూలంగా మూడుసార్లు పార్లమెంటులో వోటు చేశారు.

యీ సహాయానికి మారుబేరంగా పశ్చిమ బెంగాల్, కేరళలో తమ చిత్తానుసారంగా వ్యవహరించేందుకు అవకాశం కోరారు. రాయబారాలు నడిపారు.

ఇటీవల అచ్యుత మీనన్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు దెయ్యంతోనైనా నెయ్యం నెరపుతామంటున్నారు.

ముందు ఇందిరా గాంధీతో పోట్లాడి సాధించితేనేగాని సిండికేట్ కుట్రను భగ్నం చేయలేమంటున్నారు.

త్రిపక్ష కూటమిని ఎంతగా విప్లవ ప్రతీఘాతంగా చిత్రించారో వారితో ప్రస్తుతం అంతగా సరససల్లాపాల్లో వున్నారు. ఎక్కడికి చేరతారో వేచిచూడవలసి వుంది.

మౌలికంగా ఒకే విధమైన దివాళాకోరు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న రెండు కూటములుగా త్రిపక్ష కూటమిని ఇందిరాగాంధీ వర్గాన్ని వర్ణించటంలోనే రానున్న కాలంలో వీరు అనుసరించబోయే అవకాశవాద రాజకీయ ఎత్తుగడలకు బీజాంకురం జరిగింది.

అవకాశవాదం

ఇక ఐక్యసంఘటనంటే వీరి అవగాహన ఎంత లోపభూయిష్టమో గమనించాలి.

వియత్నాంలో అమెరికన్ దురాక్రమణ యుద్ధాన్ని తీవ్రతరం చేస్తున్న సమయంలో సమిష్టిగా వియత్నాం విముక్తి పోరాటానికి సహాయం చేద్దామనీ-మిగతా సిద్ధాంత రాజకీయ విభేదాలుంటే ఈ సమిష్టి బాధ్యతకు అడ్డు రానవసరం లేదనీ-సోవియట్ యూనియన్ చైనాకు సూచన చేసింది. చైనా అందుకు నిరాకరించింది.

ఈ సమస్యపై మార్క్సిస్టుపార్టీ తీర్మానంలో వ్యక్తమైన వైఖరిచూస్తే మార్క్సిస్టు పార్టీ అవకాశవాద దివాళాకోరు రాజకీయాలు అర్థమవుతాయి.

సోవియట్ ప్రతిపాదనను చైనా అంగీకరించి వుండవలసిందనీ, అలా అంగీకరించివుంటే సోవియట్ నాయకత్వంయొక్క రివిజనిజం బహిర్గతం చేయటానికి ఉపకరించేదనీ వీరి వాదన. యిది ఎంత అపసవ్యమో వేరే చెప్పనవసరంలేదు. అమెరికన్ దురాక్రమణను ప్రతిఘటించే వీర వియత్నాంను ఆదుకునేందుకుగాదు ఈ ఐక్యత, సోవియట్‌ను ఊరూరా అల్లరి చేసేందుకు.

దేశంలో ఐక్య సంఘటన విషయంలో గూడా వీరివైఖరి ఈ నమూనాలోనే వుంటుంది.

ఐక్యసంఘటనలోని పార్టీల స్వభావాన్ని బహిర్గతంచేసేందుకూ, వారి అనుచరులను తమవైపు ఆకట్టుకునేందుకూ, ఆ పార్టీలను ప్రజల నుండి దూరంచేసేందుకు ఇదొక ఎత్తుగడగాచూచే జాడ్యం ఈ పార్టీలో ప్రవేశించింది. రణదివే నరనరాల జీర్ణించిన పిడివాద ఒంటెత్తు అవగాహనే ఈనాడు ఆ పార్టీ శిరసావహించింది.

విశాల ఐక్య సంఘటన

అభివృద్ధి నిరోధకవర్గాల కుట్రలనూ, దాడినీ ప్రతిఘటించేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తులూ, అభ్యుదయ వాదులూ సమైక్యం కావలసిన అవసరం ఏర్పడిందనీ, భౌతిక పరిస్థితులు అందుకు అనుకూలంగా మారుతున్నాయనీ వారి అవగాహనలో లేదు. ఈ అవకాశాలను వినియోగించి విస్తృత ప్రాతిపదిక మీద ఐక్య సంఘటన నిర్మాణానికి బాధ్యతతో పూనుకోవాలనేది వారికి లక్ష్యంగా లేదు. అందువల్లనే వీరి నడతవల్ల ఐక్య సంఘటనలు విచ్ఛిన్నం కావటమే గాక వారి పార్టీ ఇతర వామపక్ష ప్రజాతంత్ర శక్తులనుండి దూరం కావటం జరుగుతోంది. దీనినుండి సరైన గుణపాఠం తీసుకో నిరాకరించిన కారణంగా తమ వేర్పాటునుండి, ఒంటరితనమ్నుండి బయటబడేందుకు దెయ్యాలతోనైనా నెయ్యానికి సిద్ధపడుతున్నారు.

అభివృద్ధి నిరోధక విప్లవ ప్రతీఘాత శక్తుల విజృంభణను అరికట్టి వారి కుట్రలను భగ్నంచేసేందుకు విశాల ప్రాతిపదికమీద వామపక్ష ప్రజాతంత్ర శక్తులను సమీకరించి సమైక్యపరిచే కృషి ని కమ్యూనిస్టుపార్టీ విరామం లేకుండా కొనసాగిస్తుంది. ఈ కృషిలో అడ్డువచ్చే అవాంతరాలు, పరిమితులు అవగాహనలో లేకపోలేదు.

మౌలిక సమస్యలపై ప్రజా సమీకరణ, పోరాటాలు వీటిని అధిగమించేందుకు తోడ్పడతాయి. అలాంటి సమస్యల్లో ఒక ప్రధాన సమస్య భూ సమస్య. ఈనాడు దానిని ముందుకు తెచ్చింది భారత కమ్యూనిస్టు పార్టీ.

ఇలాంటి అనేక పోరాటాల ఫలితంగా, ఐక్య కార్యాచరణల ఫలితంగా సామ్రాజ్యవాద, ఫ్యూడల్ గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక ప్రజాతంత్ర కార్యక్రమ ప్రాతిపదికగా రూపొందే విశాల సంఘటన జాతీయ ప్రజాతంత్ర సంఘటన అవుతుంది.

ఆంధ్రప్రజానీకానికి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

గ్రామ్స్: "రాకెట్" ఫోను: ఆఫీసు–21813 ఇల్లు: 20467
పైనీర్ ఆటో మొబైల్స్
(Estd. 1969)
స్టేషన్‌రోడ్ ... గుంటూరు.
"ఫార్గో" ట్రక్కు అండ్ బస్ చాసిసులు
"ఫియట్" కార్లకు
గుంటూరుజిల్లా సబ్ డీలర్సు.

ఫోను : 20101 ఇలు : 10467
పైనీర్ ఆటో మొబైల్స్
ట్రంక్ రోడ్ ... గుంటూరు.
ఆథరైజ్డ స్టాకిస్టులు :
'లేల్యాండు' & 'టెంపో' సామానులు, 'మైకో' ఫ్యూయల్ ఇంజెక్షన్ స్పేర్సు, డన్లప్, బెల్టు, ట్యూబులు, యితర యాక్సెసరీస్ మరియు అన్నిరకముల లారీ సామానులు, బస్సుల స్పేరుపార్టులు
నమ్మకముగా దొరకును.

ఆంధ్రఆటో & అగ్రికల్చరల్ ట్రేడర్స్
ఫోన్ నెం. 21402 PP
లీలామహల్ రోడ్ — గుంటూరు
అన్ని ట్రక్కులు, కార్లు, జీపులు, అగ్రికల్చరల్
ట్రాక్టర్లు & మెషినరీల విడిభాగాలకు డీలర్లు.

పాప్యులర్ ఆటో మొబైల్స్
పత్రికాశంరోడ్ — విజయవాడ-2.

పాప్యులర్ ఆటో మొబైల్స్
ఆటోనగర్ — విజయవాడ-7.
ఫోన్సు : ఆఫీసు – 86-310 ఇల్లు – 7483


స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు!
అన్నీహిట్‌చిత్రాలే! సరికొత్త కాపీలే!
పద్మశ్రీల చిత్రావళి

కుటుంబగౌరవం
పద్మశ్రీ ఎన్.టి.రామారావు
సావిత్రి
కన్నాంబ-పద్మనాభం
రాజనాల

మాబాబు
పద్మశ్రీ నాగేశ్వరరావు
సావిత్రి-రేలంగి-గుమ్మడి
కన్నాంబ
దర్శకత్వం టి.ప్రకాశరావు

ఉమాసుందరి
పద్మశ్రీ N.T.రామారావు
శ్రీరంజని
కన్నాంబ
పద్మశ్రీ రేలంగి
నాగభూషణం

ప్రమీలార్జునీయం
పద్మశ్రీ N.T.రామారావు
పద్మశ్రీ బి.సరోజాదేవి
రేలంగి-కాంతారావు-
శోభన్‌బాబు
పద్మనాభం

మహాకవి కాళిదాసు
పద్మశ్రీ నాగేశ్వరరావు
S.V. రంగారావు-రేలంగి
రాజసులోచన-శ్రీరంజని
దర్శకత్వం..
కె.కామేశ్వరరావు

నవ్వుల హాస్యరసచిత్రం
ఇరుగుపొరుగు
పద్మశ్రీ N.T.రామారావు
కృష్ణకుమారి-రేలంగి
శోభన్‌బాబు-బాలయ్య
గుమ్మడి-గిరిజ
L.విజయలక్ష్మి

Geetha


జల్సారాయుడు
జమున, జగ్గయ్య
పెళ్ళికాని పిల్లలు
జమున..జగ్గయ్య
కాంతారావు.. చలం
పద్మనాభం.. గుమ్మడి

రమా ఫిలిమ్సు
విజయవాడ-3
PHONE 5892

రెండుగొప్పఈస్ట్‌మన్‌కలర్
హిందీ చిత్రాలు!
పైసా యా ప్యార్
జెమినీవారి చిత్రం
అశోక్‌కుమార్..మాలాసిన్హా
బిశ్వజిత్ ఒ.తనూజ
సంగీతం..రవి

డి.రామానాయుడు సమర్పించు
అనురాగం
భానుమతి..జానకి..గుమ్మడి..హరనాథ్

త్వరలో!
భాయిబహెన్
పద్మశ్రీ
అశోక్‌కుమార్
సునీల్‌దత్
నూతన్-పద్మిని-ప్రాణ్
సంగీతం
శంకర్‌జైకిషన్

SUVARNA

"ఇరుగు పొరుగు" సీడెడ్ ఏరియాకు,
"జల్సా రాయుడు", "పెళ్ళికాని పిల్లలు" నైజాం ఏరియాకు అమ్మబడును.


అతిత్వరలో!
సహృదయులైన
కె. జగ్గయ్య గారి ఆశీస్సులతో
శ్రీగోపీ ఆర్ట్సు మూవీస్
సమర్పించు
అంబాళ్ ప్రొడక్షన్సు వారి
పగ
తారాగణం: పద్మశ్రీ శివాజిగణేశన్
ఎస్.వి.సుబ్బయ్య, నగేష్, నంబియార్, అశోక్
శివకుమార్, ముత్తురామన్, బాలయ్య
షావుకారు జానకి, లక్ష్మి, జూ.శ్రీరంజని, శకుంతల.
మాటలు: కొడాలిగోపాలరావు
పాటలు: శ్రీశ్రీ - సంగీతం: జి.గోపాలం
ప్లేబాక్:
ఘంటసాల, బాలసుబ్రహ్మణ్యం
పిఠాపురం, మాధవపెద్ది, వసంత,
జ్ఞానేశ్వరి
ఎడిటింగ్: కందస్వామి
డైరెక్షన్: కె.విజయన్
STUDIO KETA

శ్రీగోపీ ఆర్ట్సు మూవీస్
సమర్పించు
నవరత్న పిలిమ్స్ వారి
భయం
తారాగణం: పద్మశ్రీ శివాజిగణేశన్
నగేష్, బాలయ్య, సుందరరాజన్
శివకుమార్, ఎస్.ఎస్.రాజేంద్రన్,
కె.ఆర్.విజయ, రాజశ్రీ, లక్ష్మి,
విజయలలిత, జ్యోతిలక్ష్మి
శకుంతల.
మాటలు:
కొడాలిగోపాలరావు
పాటలు:
శ్రీశ్రీ
సంగీతం:
జి.గోపాలం
ఎడిటింగ్:
కందస్వామి
దర్శకత్వం:
కె.బాలచందర్.
విడుదల: శ్రీ గోపీ ఆర్ట్సు మూవీస్, 33 మూర్స్ స్ట్రీట్, మద్రాసు-17.

దర్శకత్వం
ఎ.సంజీవి

సహనిర్మాత
టి.యల్.బాబు

సంగీతం
టి.చలపతిరావు

కళ
జి.వి.సుబ్బారావు

నృత్యం
తంగప్ప

స్టిల్స్
ఎమ్.సత్యం

స్టంట్స్
రాఘవులు

పాటలు
సి.నారాయణరెడ్డి

నేపథ్యం
ఘంటసాల

లక్ష్మీ ఎడ్వర్‌టైజర్స్ అధినేత
కె.సత్యనారాయణమూర్తి

లక్ష్మీఫిలింస్ అధినేత
కె.ఎల్.ఎన్.ప్రసాద్, M.P.,


నిర్మాత: తమ్మారెడ్డి కృష్ణమూర్తి

లక్ష్మీఫిలింస్ మేనేజింగ్ పార్ట్‌నర్
బి.శివరామకృష్ణయ్య

లక్ష్మీధికారి నుండి నేటివరకు మాపట్ల ఎంతో ఆదరాభిమానాలు చూపుతూ మా నాల్గవ చిత్రం 'ధర్మదాత' 11 కేంద్రాలలో శతదినోత్సవం జరుపుకునేట్లు చేసిన అశేష ఆంధ్ర ప్రజానీకానికి, తెరపై అసమానంగా నటించిన పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారికి, తదితర నటీనటులకు, పంపిణీదారులకు, ప్రదర్శకులకు, తెర వెనుకనుండి మా చిత్ర విజయానికి తోడ్పడిన మా సాంకేతిక నిపుణులందరికీ మా నమోవాక్కులు.

నేడే

వ, రోజు

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్

ధర్మదాత

LAKSHMI

100 రోజులు నడిచిన కేంద్రములు

విజయవాడ: శ్రీవిజయ హైదరాబాద్: శాంతి
గుంటూరు: కృష్ణమహల్ వైజాగ్: నవరంగ్ నెల్లూరు: కనకమహల్ తెనాలి: అలంకార్
రాజమండ్రి: శ్యామలా కాకినాడ: విజై తిరుపతి: ప్రతాప్ అనంతపూర్: నీలం ఖమ్మం: శ్రీనివాస్

లక్ష్మీఫిలింస్ పార్ట్‌నర్
సి.హెచ్.ఉమామహేశ్వరరావు

మాటలు
పినిశెట్టి

ఫొటోగ్రఫీ
ఎస్.వెంకటరత్నం W.I.C.A.,


కూర్పు
బాలు

నృత్యం
కె.ఎస్.రెడ్డి

మేకప్
చౌదరి

ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్
డి.కోటేశ్వరరావు

పాటలు
కొసరాజు

నేపథ్యం
పి.సుశీల

పబ్లిసిటి
ఈశ్వర్

ఉత్తమశిక్షణకు — సత్ఫలితములకు
పూర్ణ ట్యుటోరియల్ కాలేజి.
4/1 బ్రాడీపేట, గుంటూరు-2.
తరగతులు: మెట్రిక్, X క్లాసు, పి.యు.సి. ఇంటర్
హాస్టల్, లేబొరేటరీ కలదు.
ప్రిన్సిపాల్:
జి. పూర్ణచంద్రరావు M. A. L. L. B. B. Ed.

విశాలాంధ్ర ॥
స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక అనుబంధం



జ్యోతికాజల్
గంధంకాటుక
నీమ్‌మందార్
మందారనూనె
అస్మాఫార్మసీ*విజయవాడ-2

ఆంధ్రప్రదేశ్‌లో బంజరుభూముల సమస్య - గరిష్ట పరిమితి చట్టం అమలు తీరు

శ్రీ
వై. వి. కృష్ణారావు

మన రాష్ట్రంలో ప్రభుత్వాధీనములో లక్షలాది యకరాల బంజరు భూమివుంది. ఈ భూమిని పంచాలని నిరుపేదలైన వ్యవసాయ కూలీలు, పేద రైతాంగము అనేక పోరాటాలు సాగించారు. ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరిస్తూనె సమస్యను దాటవేస్తూ, అంతులేని కాలయాపన చేస్తోంది. ఈ కారణంగానే లోగడ అనేక స్థానిక, రాష్ట్ర వ్యాపిత పోరాటాలు జరిగాయి. గత ఏడాది ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి, ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ప్రదేశ్ రైతుసంఘాల ఆధ్వర్యాన రాష్ట్ర వ్యాపితంగా బంజరు భూముల ఆక్రమణ ఉద్యమం సాగింది. ఈ ఉద్యమ సందర్భంగా ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఎదిరించి లక్ష యకరాలకుపైగా ప్రభుత్వ భూమిని పేదలు ఆక్రమించారు.

ప్రభుత్వం క్రాష్ ప్రోగ్రాముద్వారా సాగుకు లాయకైన ప్రభుత్వ బంజరులను అర్హులైన పేదలకు పంచుతామని ప్రకటించింది. 1970 ఉగాది నాటికి ఈ కార్యక్రమం పూర్తిఅవుతుందని చెప్పారు. దీని కనుగుణంగా 933 జి. వోను ప్రభుత్వం ప్రకటించింది. భూస్వాములు, ప్రభుత్వ భూములు పొందడానికి అనర్హులైన ఇతరుల క్రింద నున్న ప్రభుత్వ భూములను వెనువెంటనే స్వాధీనం చేసుకొని భూస్వాములను బేదఖలు గావించాలని కూడ పై జి. వో.లొ స్పష్టపరిచారు. ఈ కార్యక్రమానికిగాను ప్రత్యేక సిబ్బందిని కూడ నియమించారు.

కాని ఈ నాటికి ఈ కార్యక్రమం పూర్తి కాలేదు. ప్రభుత్వ భూములనుండి భూస్వాములను ఇంతవరకు బేదఖలు చేయలేదు.

భూస్వాముల ప్రభుత్వం, ఆ వర్గానికి పూర్తి మద్దతుగా వున్న నేటి ప్రభుత్వ యంత్రాంగంలో భూస్వాములను బేదఖలుచేసి, పేదప్రజలకు భూములుపంచడం ఏమంత తేలికైన విషయంగాదని అందరికి తెలిసినదే.

బంజరు భూముల పంపక కార్యక్రమం ఏ దశలో వున్నది జూలై 14 న జరిగిన రివెన్యూ సలహా కమిటీకి అందజేసిన ఫోగట్టా యీ విధంగా వుంది.

జిల్లా	[illegible] 1970 [illegible]	ఇంకను పంపకానికి వున్న భూములు			
		[illegible]	[illegible]	[illegible]	[illegible] (3+4+5)
1	2	3	4	5	6
శ్రీకాకుళం	36,066	8.016	3,836	21,937	33,799
విశాఖ	43,130	9,191	4 520	14,644	28,355
తూ॥ గోదావరి	6,034	2,760	2,681	747	6,188
ప॥ గోదావరి	10,400	316	505	4,395	5,213
కృష్ణా	26,220	4,774	2,508	3,979	11 291
గుంటూరు	34,939	7,384	3,057	4,538	14,979
ఒంగోలు	66,358	28,645	18 435	1,67,601	2,14,739
నెల్లూరు	32,383	36,739	6,023	50,843	93,605
చిత్తూరు	61,405	24,058	171	45,315	69,544
అనంతపూర్	47,378	46,854	36,037	30,984	1,13,905
కడప	43,942	9,419	1,863	15 355	26,637
కర్నూలు	30,414	2,068	2,028	16,214	20,310
మహబూబ్‌నగర్	25,650	2,024	103	1.617	3.744
మెదక్	29 858	9,512	3,064	4 593	17,169
నిజామాబాద్	20,303	7,195	8.093	13,751	29,045
కరీంనగర్	9 862	9,054	783	2,191	12.027
ఆదిలాబాద్	51,932	8,055	20,303	9,034	38,292
వరంగల్లు	15,713	481	204	13,246	13,931
ఖమ్మం	69,918	13,111	41,858	12,861	67,330
నల్గొండ	17,935	528	—	—	528
హైదరాబాదు	11,221	232	1,565	1,604	3,401
మొత్తం	6,91,723	2,26,316	1,57,810	4,87,409	8,21,535

క్రింది పట్టీ పరిశీలిస్తే మనకు అనేక విషయాలు స్పష్టమవుతాయి.

1. ఇంకనూ పంచడానికివున్న భూమి పై పట్టీ ప్రకారం 8, 21, 535 యకరాలు మాత్రమే, ఇది వాస్తవమైన విషయంగాదు.

2. ప్రభుత్వం పంపకానికి చూపిస్తున్న భూమిలో ప్రభుత్వం లంకభూములు, కొల్లేటి అన్‌సర్వే భూములు, భూస్వాములు అనేక వివాదాలతో దీర్ఘకాలం కవులుకు యిచ్చిన భూములు చేరలేదు.

3. అలాగే నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టు, అలాగే ప్రస్తుతం నిర్మాణములో కొన్ని, లేదా ఆలోచనలో కొన్ని ప్రాజెక్టుల క్రింది బంజరు భూములు పై లిస్టులో చేర్చబడలేదు.

4 ప్రతిజిల్లాలోనూ పేదలు ఫారెస్టులో చేర్చబడినా, చెట్టుచేమా లేక బయలుగా వున్న భూములు లక్షల యకరాలువున్నది. ఇటీవలం కృష్ణాజిల్లాలో డి. ఆర్. ఓ. జిల్లా ఫారెస్టు ఆఫీసరులకు ప్రభుత్వానికి పంపిన నివేదికలో 35,000 యకరాలు అటవీభూమిని రెవిన్యూ డిపార్టుమెంటుకు మార్చి, పేదలకు పంచాలని సూచించారు. నిజంగా ఈ విధంగా మార్చవలసిన భూమి 35,000 యకరాలేగాక, ఇంకా చాలావుంది. ఈ విధంగానే ప్రతి జిల్లాలోనూ ఈ రకం భూములు వున్నాయి. ఇవికూడా పై ప్రభుత్వలిస్టులో చేరలేదు.

5. అనేకపట్టణాలలోనూ, మొఖాసా గ్రామాలం. గ్రామాలలోనూ ప్రభుత్వానికి చెందుతాయని సెటిల్‌మెంటు అధికార్లు, ట్రిబ్యునల్సు తీర్పు యిచ్చినా ఇంకా ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూములు, లేదా దొంగపత్రాలు సృష్టించి, జమీందారు పట్టాలు పొందడానికి ప్రయత్నిస్తున్న భూమి కూడా లక్షల ఎకరాలలోనే వుంది.

కృష్ణాజిల్లాలో చల్లపల్లి జమీందారు క్రిందనే ప్రభుత్వ భూమి 300 ఎకరాలకు పైగా సారవంతమైన లంక భూమి వుంది. విజయవాడ తాలూకా మైలవరం జమీందారు, ఏలూరు తాలూకాలో బాపిరాజు గారి దెం ఫారెస్టు భూములే కొన్ని వేల యకరాలున్నాయి.

పెద్దపెద్ద బందాలను భూస్వాములు, జమీందార్లు బినామీ పట్టాలు పొందిన బందాలు చాలవున్నాయి.

6. తెలంగాణా ప్రాంతములో సాగు భూమిలో నూటికి 5 వంతులు భూమి పశువుల మేతకు కేటాయించబడాలనే నిబంధన క్రింద కొన్ని లక్షల యకరాల భూమి ప్రభుత్వం లిస్టులో చేరలేదు.

పై చెప్పిన రకాల భూమిని, వరకిగాని చెప్పకవ్వాలు, చెప్ప ఎగురవట్టు భూములు వగైరా కలిపితే దాదాపు 40-50 లక్షల యకరాల భూమి పేదప్రజలకు పంచడానికి తేలిగ్గా లభ్యమవుతుంది.

కాని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం తేలికగా, తగినంత తీవ్రంగా చేపట్టుకుంటుందని ఆశించలేము. పేద ప్రజల పోరాటం అవసరం.

తాను ప్రకటించిన 933 జి. వో ప్రకారం భూస్వాములను ప్రభుత్వభూములనుండి తక్షణం బేదఖలుచేసి, పేదలకు పంచాలి. కాని ఈ కార్యక్రమం ఎంత వరకు జరిగింది.

పై పట్టీలో చెప్పినట్లుగా భూస్వాముల క్రింద 1 లక్ష 58 వేల యకరాల ప్రభుత్వ భూమి వుంది. దీనినుండి వారికి బేదఖలు చేయడం దానంతట అదే జరగదు. ఈ విషయం ఈ నెల 6న జరిగిన శాసనసభాసమావేశంలో రివెన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు ఒక ప్రశ్నకు యిచ్చిన జవాబువల్ల విదితమవుతుంది.

కృష్ణాజిల్లా బందరు, దివి తాలూకాలో అనర్హులైన శివాయి జమాదార్లు ఎంతమంది వున్నారు? వారిని బేదఖలు చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? అని ఒకసభ్యుడు ప్రశ్నించారు.

ప్రశ్నకు జవాబిస్తూ బందరు తాలూకాలో 423 మంది, దివి తాలూకాలో 350 మంది అనర్హులైన శివాయి జమాదార్లు వున్నారని మంత్రిగారు చెప్పారు. వారిని బేదఖలు చేయడానికి నోటీసులు పంపామని మాత్రమే చెప్పారేగాని, ఏ ఒక్కరినైనా బేదఖలుచేసి, భూమిని స్వాధీనం చేసుకొన్నారా అని అడిగితే మంత్రిగారు లేదు అని సమాధానం చెప్పారు. రాష్ట్రంలో మిగతాచోట్ల కూడా పరిస్థితి యీ విధంగానే వుంటుందనుటలో సందేహం లేదు.

గరిష్ట పరిమితి చట్టం

కాంగ్రెసు ప్రభుత్వాలు తీసుకువచ్చిన వ్యవసాయ భూముల గరిష్ట పరిమితి చట్టాలు ఒక ఫార్సుగా వున్నాయని వేరుగా చెప్ప నవసరంలేదు. అందులోనూ ఆంధ్రప్రదేశ్‌లో తెచ్చిన చట్టంలో యిచ్చిన మినహాయింపులు గాని, కుటుంబములోని తల్లి, తండ్రి మైనరు కొడుకులను కలిపి ఒక యూనిట్టుగా చూడకుండా ప్రతి ఒక్క సభ్యుని ఒక కుటుంబము క్రింద పరిగణించడంగాని, ఆ విధంగా ప్రతి సభ్యునికి మొదటి తరగతి మాగాణి భూమి 27 ఎకరాలనుండి 325 ఎకరాలవరకు గరిష్ట పరిమితిగా నిర్ణయించడంగాని ఒక పెద్ద ప్రహసనంగా తయారయింది.

ఈ చట్టము క్రింద ప్రభుత్వానికి లభించే భూమి ఎంత? దీనిలో యిప్పుడు ఎంత ప్రభుత్వ స్వాధీనంలోకి వచ్చిందని నేను శాసనసభలో వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, 20,000 ఎకరాలు ప్రభుత్వానికి రావలసి వున్నదని, ఇప్పటికి 191 యకరాలు మాత్రం స్వాధీనం చేసుకోవడం జరిగిందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. గరిష్ట పరిమితికి పైబడి ప్రభుత్వానికి రావలసిన భూమి వివరాలు జిల్లాలవారీగా ఈ క్రింది విధంగా వున్నాయి.

జిల్లా	గరిష్ట పరిమితిచట్టప్రకారం ప్రభుత్వానికి రావలసినభూమి యకరాలు.	సెంట్లు
శ్రీకాకుళం	624.	21
విశాఖపట్నం	318.	82
తూ॥ గోదావరి	94.	68
ప॥ గోదావరి	81.	00
కృష్ణా	25.	76
నెల్లూరు	8.3.	00
గుంటూరు	14.	87
కడప	11.	78
కర్నూలు	349.	70
అనంతపురం	228.	31
చిత్తూరు	121.	03
హైదరాబాద్	105.	38
మెదక్	1986.	35
నిజామాబాద్	855.	21
వరంగల్	472.	27
నల్గొండ	318.	31
ఖమ్మం	2.47.	03
మహబూబ్‌నగర్	4733.	09
కరీంనగర్	461.	00
ఆదిలాబాదు	6240.	29
మొత్తం	20 047.	90

ఇందులో ఆంధ్రప్రాంతంలో 2226 ఎకరాల 57 సెంట్లు, తెలంగాణా ప్రాంతంలో 17,821 ఎకరాల 33 సెంట్లు.

పై అంకెలను పరిశీలిస్తే ఎవరికైనా ఆశ్చర్యమేస్తుంది. గుంటూరుజిల్లాలో 14 ఎకరాలు, కడపజిల్లాలో 11 ఎకరాలు, కృష్ణాజిల్లాలో 25 యకరాలు, పశ్చిమగోదావరిలో 81 ఎకరాలు, తూర్పుగోదావరిజిల్లాలో 94 ఎకరాలు మాత్రం గరిష్టపరిమితి చట్టంక్రింద ప్రభుత్వానికి వస్తుందట! ఈ జిల్లాలలో చల్లపల్లి రాజాలాంటి వారికిగాని, యమ్. టి. రాజా లాంటివారికిగాని అనేకమంది జమీందార్లు, మోతుబరులకుగాని వేలాది యకరాలున్న విషయం అందరికీ తెలిసినదే. అయినా గరిష్టపరిమితి చట్టంక్రింద ఎవరివద్దనుండీ వచ్చే మిగులు భూమే లేదన్నమాట! అప్పుడు మరి, ఏనుగుబయిరే కంతలు పెట్టి ఈగలను పట్టాలంటే ఏమి జరుగుతుంది?

ఈ చట్టాన్ని త్వరగా సవరించవలసి వుంది. చట్టంలోని మినహాయింపులు తొలగించి కుటుంబములోని సభ్యులందరినీ ఒక యూనిట్టుగా పరిగణించే, ఆ యూనిట్టుకు తగినంత తక్కువగా గరిష్ట పరిమితి నిర్ణయించి, బినామీ పంపకాలను, పట్టాలను రద్దు చేయాల్సి వుంది. ఇలాచేస్తే ఎంతో మిగులు భూమి ప్రభుత్వ స్వాధీనంలోకి వస్తుంది.

ప్రభుత్వ బంజరు భూముల ఆక్రమణను, గరిష్ట పరిమితి చట్టాన్ని సవరించాలని, కవులుదార్లకు, భూమిపై యాజమాన్య హక్కు కలిగించాలని ఈ నాడు యావద్భారత దేశంలోనూ కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ, కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యాన పోరాటం సాగుతోంది. దీనిని ప్రభుత్వం దమన విధానంతో అణచివేయాలని చూస్తోంది.

ప్రజాస్వామికవాదులు, ప్రగతిశీల శక్తులు ఈ పోరాటాన్ని బలపర్చాలని, ప్రభుత్వ దమనకాండను ఖండించాలని కోరుతున్నాం.

తన దమన విధానాన్ని విడనాడి ప్రభుత్వం అన్ని రకాల బంజర్లను పేదలకు పంచడానికి భూస్వాముల భూకేంద్రీకరణను దెబ్బగొట్టే విధంగా గరిష్ట పరిమితి చట్టాన్ని సవరించడానికి కవులుదార్ల రక్షణకు పూనుకోవాలని కోరుతున్నాను.

ఈ వేళ!

— పుష్యమి

నవ్య భారత నంద
నోద్యాన మీ వేళ
పులకించి స్వేచ్ఛాను
మాల విరబూసినది!

ఉదయాద్రి శిఖరాన
విజయ ధ్వజము నిక్కి
తరుణ కిరణుని తళ
తళల మురిపించినది!

వెరపెరుంగని జనత
దొరతనము నెదిరించి
స్వాతంత్ర్యమును భరత
జనయిత్రి కొసగినది!

ప్రాణ మొడ్డిన యువత
పరపీడన మడంచి
విప్లవోజ్వల జైత్ర
యాత్ర సాగించినది!

నవ్య భారత నంద
నోద్యాన మీ వేళ
పులకించి సేచ్ఛాను
మాల విరబూవినది!!

గంగాధర్

ఫిలిం క్రాఫ్ట్స్ సమర్పించు

స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ
మహాంధ్ర ప్రజలకు మా మనవి.

చెడును కర్తించే రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమేకాదు,
మంచిని పెంచే ఆర్థిక స్వాతంత్ర్యం కూడా కావాలని చాటే
ఈ చిత్రం త్వరలో మీ అభిరుచిని అందుకుంటుంది.

దేశమంటే మనుషులోయ్

దర్శకత్వం:
సి.ఎస్.రావ్ బి.ఎ.(ఆనర్స్)
రచన:
టి.పి.మహారథి
సంగీతం:
యస్.రాజేశ్వరరావు
నిర్మాతలు:
కె.ఎం.కె.నాయుడు
పి.కె.నాయుడు ఎమ్.ఎ

ఆంధ్ర: జోతీ పిక్చర్స్, సీడెడ్: నవభారత్ ఫిలిమ్స్, నైజాం: ఉషా



మన చరిత్ర

— బలరామమూర్తి

ఆగ్నేయాసియాలో భారతీయ సంస్కృతీ విస్తరణ

విదేశాల నుండి భారతదేశం ప్రవేశించి స్థిరపడిన తెగలు, జాతులను గురించి ఇంతవరకు తెలుసుకున్నాం. మరి భారతీయులు విదేశాలకు వెళ్ళలేదా అక్కడ స్థిరపడలేదా? కేవలం ఏకముఖంగానే ఈ పరిణామం జరిగిందా?

కాదు, భారతీయులు విదేశాలకు వలసవెళ్ళడం, అక్కడ స్థిరపడటంకూడా ఉంది.

జావా, సుమిత్రాలను గురించి రామాయణంలో ప్రస్తావనవుంది. భారతంలో సహదేవుని దిగ్విజయయాత్రలో తామ్రలిప్తి, భరుకచ్ఛం, సాగరద్వీపాల ప్రస్తావన వుంది. తామ్రలిప్తి మిడ్నపూర్ జిల్లాలోని తాంలుక్ భరుకచ్ఛం, గుజరాత్‌లోని బ్రోచ్, సాగరద్వీపం అరేబియా సముద్రంలోని ఒక ద్వీపం అయి ఉండాలి.

పెద్ద సంఖ్యలో విదేశాలకు భారతీయులు మత ప్రచారంకోసమో, వ్యాపారార్థమో, లేక రాజ్యస్థాపనకోసమో వలసవెళ్ళటం క్రీశకం ప్రారంభంనుంచే కనిపిస్తుంది. బౌద్ధమతం ఇందుకెంతో తోడ్పడ్డది.

బౌద్ధానికి కులమత భేదాలులేవు. దేశ సరిహద్దులులేవు. ఆర్యావర్తంమాత్రమేపుణ్యభూమి అనే ఛాందసం లేదు. బహుజన హితాయ, బహుజన సుఖాయ అన్న లక్ష్యం ఉన్నది. అప్పుడప్పుడే తల ఎత్తుతూ దేశదేశాలతో వాణిజ్యం చేసి లాభాలు పొందుదామని కలలు గంటున్న వర్తకశ్రేణులను యీ లక్ష్యం ఆకట్టుకున్నది. బౌద్ధ భిక్షువులు, వర్తకులు ఒకరికొకరు పోటీపడి, ఒకరిననుసరించి ఒకరు విదేశయాత్రలు చేశారు. హిమాలయాలు దాటారు. సముద్రాలు అతిక్రమించారు. వెళ్ళినచోట స్థిరపడ్డారు. భారతీయ సంస్కృతిని వ్యాపింప చేశారు. ఆ పిమ్మట బ్రాహ్మణ మతమూ బౌద్ధం అడుగుజాడలలో నడిచింది.

క్రీశకం ప్రారంభంలో విదేశయాత్రలకు బౌద్ధులు నాంది పలకగా, గుప్తరాజుల కాలంలో హిందూమతస్థులూ అనుకరించారు. ఉభయులూ కలిసి, జావా, సుమిత్రా, బలి, కాంబోడియా, యానాం వరకూ విస్తరించారు.

సముద్రమార్గం కంటే ముందుగా భూమార్గంలో ఈ యాత్ర ప్రారంభమైంది.

మధ్యాసియా భూమార్గం

భారతదేశాన్నుండి చైనా వెళ్ళిన మొదటి బౌద్ధభిక్షువు కశ్యపమాతంగుడు. ఇతడు క్రీ. శ. 67లో, చైనా చక్రవర్తి మింగ్‌టీ ఆహ్వానంపై వెళ్ళి లోయాంగ్‌రాష్ట్రంలో స్థిరపడ్డాడు. ఇతని యాత్ర మధ్యాసియా గుండా జరిగింది, పామీర్ పీఠభూమి దిగువ భాగంలోని ఖోటాన్ ఒక పెద్ద బౌద్ధ కేంద్రం. యాత్రాస్థలం. బౌద్ధ సాహిత్యం అక్కడ అపారంగా లభించింది.

భారతదేశం వచ్చిన మొదటి చీనాయాత్రికుడు పాహియాన్. క్రీ॥ శ॥ 399లో బయలుదేరి గోబీ ఎడారి ద్వారా ఖోటాన్ మీదుగా భారతదేశం వచ్చాడు. ఖోటాన్‌లో గోమతీ విహారంలో 3 వేల బౌద్ధ భిక్షువు లున్నట్లు ఇతడు పేర్కొన్నాడు.

చైనా వెళ్ళిన బౌద్ధ పండితులలో ప్రముఖుడు కుమారజీవుడు. ఇతని తండ్రి కుమారదత్తుడు. కాశ్మీర్ నుండి మధ్యాసియాలోని కూచా వెళ్ళి రాజుగారి సోదరిని వివాహమాడాడు. కుమారజీవుడు తన తొమ్మిదవఏట తల్లితో కాశ్మీరంవచ్చి బౌద్ధసాహిత్యం అభ్యసించాడు. పిమ్మట కూచా వెళ్ళాడు. క్రీ. శ. 383 లో కూచా చైనీయుల వశం కాగా, చైనీయులు ఈ బౌద్ధభిక్షువును తమ వెంట తీసుకు వెళ్ళారు.

కుమారజీవుడు సుమారు 47 గ్రంథాలను చీనాభాషలో వ్రాశాడు, నాగార్జునుని జీవితాన్ని ఇతడు చీనా భాషలో వర్ణించాడు.

పాహియాన్ భారత దేశానికి బయలుదేరే ముందుకు కుమారజీవుని కలుసుకోగా అతనిలా సలహా యిచ్చాడట. "కేవలం మత సంబంధమైన జ్ఞానాన్ని గ్రహించేందుకు మాత్రమే నీ కాలాన్నంతా వినియోగించవద్దు. భారత ప్రజల జీవన పద్ధతులను ఆచార వ్యవహారాలను కూడా గ్రహించు. అందులో నేర్చుకోవలసింది ఎంతో వుంది."

జలమార్గంలో విదేశాలతో సంబంధమూ దాదాపు యిదే కాలంలో ప్రారంభమైంది. ఇందుకు నాంది దక్షిణదేశంలో జరిగింది. శిలప్పదికారంలోని గాథలు క్రీ శకం ప్రారంభంలో జరిగినవి. పెరియార్ నదిపై ముచిరి అను రేవు ఉండేది. కావేరి ముఖద్వారంలోని పుహార్, (కావేరి పూంపట్నం) చాలా ప్రముఖమైన నౌకా కేంద్రం.

మణిమేఖలై కావ్యంలో దరిద్రుడైన శాదువన్. ధనార్జనకై విదేశాలకు నౌకలో వెళ్ళి, అనాగరకుల వాతబడి అతి కష్టంమీద తిరిగి స్వదేశం వచ్చిన కథ ఉంది.

శాతవాహనులు, విదేశ నౌకాయానాన్ని వృద్ధి చేసిన రాజులలో ప్రముఖులు. గౌతమీ పుత్ర శాతకర్ణి చెక్కించిన నాణెములపై తెరచాప ఎత్తిన నౌకబొమ్మ లున్నాయి, గుణాఢ్యుని బృహత్కథలో దాదాపు అన్నీ సముద్రవ్యాపారుల గాథలే. కనుక క్రీ.శ. 200కు పూర్వమే నౌకాయానం వృద్ధి ఐందని చెప్పవచ్చు.

నౌకాయానం

బృహత్కథలో చారుదత్తుడు అను యాత్రికుడు, జావా, సింహళ దేశాలు వెళ్ళి విస్తారంగా ధనార్జన చేసినట్లు ఒక కథ ఉంది. సువర్ణభూమి, సువర్ణద్వీపాల ప్రస్తావన బౌద్ధ సాహిత్యంలో అపారంగా వుంది.

దివ్యావదానం అను బౌద్ధ గ్రంథంలో పూర్ణుడను వణిజుని కథ వుంది. ఇతడు ఆరుసార్లు విదేశయానం చేసి అపారంగా ధనం ఆర్జించి కూడా, ముక్తి పొంది అనాధపిండదుని ద్వారా బుద్ధుని వద్ద దీక్ష స్వీకరించాడు. బర్మాకు నాటిపేరు శ్రోణాపరాంతము. అప్పటి ప్రజలు అతి క్రూరులని ఆనాడు పేరు. కానీ అట్టి దేశాలలోనే ఇతడు విశేషంగా వ్యాపారం చేశాడు.

కథాసరిత్సాగరంలోని ఒక కథ ద్వారా నాటి సముద్ర మార్గాన్ని గుర్తించవచ్చు, తామ్రలిప్తి నుండి గుహసేనుడను వర్తకుడు కటాహనగరం పనిపడి వెళ్లాడు కటాహ మలయాలోని కేడా.

మరొక కథలో దానసేనుడను వర్తకునితో పాటు చంద్రస్వామి అను బ్రాహ్మణుడు, కటాహ నుండి కర్పూరద్వీపానికి ఆ పిమ్మట సువర్ణ ద్వీపానికి వెళ్ళినట్లు ఉంది. సువర్ణ ద్వీపం అంటే సుమిత్రా.

మలయామీదుగా. జావా, సుమిత్రాల పక్కగా, కాంబోడియాకు ఒక జలమార్గం ఉండేది. బర్మామీదుగా, భూమార్గాన మలయాకొక వ్యాపార మార్గమున్నట్లు ఇటీవల పరిశోధనంద్వారా తెలుస్తున్నది.

థాయ్ చరిత్రద్వారా ఈ క్రింది కథ తెలుస్తున్నది.

కాంబోడియాలో

కౌండిన్యుడను బ్రాహ్మణుడు, కాంబోడియా వెళ్ళాడు. ఇతడు ద్రోణుని కుమారుడైన అశ్వత్థామ నుండి ఒక మహాత్మ్యాన్ని సంపాదించాడు. కాంబోడియాలో అపుడు ఒక స్త్రీ రాజ్యం చేస్తున్నది. ఆ రాణిని కౌండిన్యుడు ఘోర యుద్ధంలో ఓడించాడు. కౌండిన్యుని మహాత్మ్యం ఆ విజయానికి కారణం. పిమ్మట కౌండిన్యుడు ఆ స్త్రీని వివాహమాడాడు.

వివాహమైన వెంటనే ఆ స్త్రీ శరీరంపై ఒక వస్త్రం కప్పాడు. ఆ పిమ్మట ఒక రాజవంశాన్ని కౌండిన్యుడు ప్రారంభించాడు.

ఓడిపోయిన స్త్రీపై వస్త్రం కప్పటం ఏమిటి? వస్త్రధారణ ఎరుగని అనాగరిక జాతిని కౌండిన్యుడు ఓడించాడనా?

మణిమేఖలలోని శాదువన్ కథలో ఇలాంటిదే మరొక విచిత్రముంది. శాదువన్ విదేశాలకు వెళ్ళి, నాగజాతివారి చేతిలో చిక్కుకున్నాడు. ఇతనిని చంపి తినాలని వారు అనుకున్నారు. అతడు వారి భాష మాట్లాడడంతో ఆశ్చర్యపడి తమ రాజువద్దకు తీసుకువెళ్ళారు. ఆ రాజు, రాణీలు వస్త్రధారణ లేకుండా ఎలుగుబంట్లవలె ఒక గుహలో ఉన్నారు.

సాదువన్ వారికి ధర్మబోధ చేయగా వారు దయదలచి అతనిని తిరిగి వదిలారు.

నరమాంస భక్షక తెగలున్న బోర్నియో దీని ప్రస్తావన ఇందులో ఉందా?

చైనా గ్రంథాలలో మరొక కథ ఉంది. క్రీ॥ శ॥ 192 లో టొంకిన్ జలసంధి వద్ద ఫూనాన్ ప్రాంతంలో ఒక భారతీయ రాజ్యం ఉండేది. శ్రీ మారుడనురాజు అక్కడ పరిపాలించాడు, అదేకాలంలోబోర్నియోద్వీపంలో అశ్వవర్మ అను రాజున్నాడు. అతని కుమారుడు మూలవర్మ బ్రాహ్మణుల ఆధ్వర్యాన అనేక యజ్ఞాలు చేశాడు.

మొదటి శతాబ్దానికి పూర్వమే జావా ద్వీపంలో దేవవర్మ అను రాజు పరిపాలిస్తు ఉన్నాడు.

ఈ కథ లన్నిటిలోకి కౌండిన్యుని కథ కెక్కువ వ్యాప్తి వుంది. క్రీ॥ శ॥ 658 లో చంపా (నేటి లావోస్)లో చెక్కబడిన ఒక శాసనంలో మహాబ్రాహ్మణుడైన కౌండిన్యుడు అక్కడ రాజ్యం స్థాపించినట్లు వుంది.

కనుక జావా, సుమిత్రా, బోర్నియో కాంబోడియాలకు 1-4 శతాబ్దాలలో భారతీయులు వలస వెళ్ళి రాజ్యాలు స్థాపించారని స్పష్టంగా రుజువయింది.

ఇలా వెళ్ళినవారు కాలక్రమేణ అక్కడి ప్రజలతో కలిసిపోయారు. బౌద్ధ, హిందూ గాధలు పక్కపక్కనే విస్తరించాయి స్థానిక సాంస్కృతి చేరింది. రాజ్యాలు నశించినా, ఈ సంస్కృతి సమ్మేళన చరిత్ర ప్రసిద్ధమైన శిల్పకళా ఖండాల ద్వారా నేటికి నిలిచివుంది.

అంకోర్‌వాట్

జావాలోని బోరోబుదూర్ స్తూపంపై బుద్ధుని జీవిత కథ అంతా చెక్కబడిఉంది. కాంబోడియాలోని అంకోర్‌వాట్ చరిత్ర ప్రసిద్ధమైన దేవాలయం. బౌద్ధ స్తూపం, హిందూ దేవాలయాల లక్షణాలు ఆ పైన ఖ్మేర్ నాగరికతాచిహ్నమైన చెక్కడాలు ఇవన్నీ ఈ మహా శిల్పానికి అంతర్జాతీయ ఖ్యాతి సంపాదించాయి. ఈ దేవాలయం చుట్టూ కాలువలు, సరస్సులు, వంతెనలు, భవనాలు ఉన్న ఒక మహానగరం ఉండేది.

ఈ దేవాలయాన్ని నిర్మించిన రాజుపేరు ఏడవ జయవర్మ. ఇతని కాలం తొమ్మిదో శతాబ్దం. నాలుగు శతాబ్దాలపాటు రాజ్యం కొనసాగింది. ఈ రాజులపేర్లు జయవర్మ, యశోవర్మ, ఇంద్రవర్మ, సూర్యవర్మలు. అంకోర్‌వాట్‌లో ఒకప్పుడు 10 లక్షల జనాభా వుండేది,

ఇంతటి ప్రసిద్ధి చెందిన నగరం అకస్మాత్తుగా నశించింది. ఇందుకు కారణాలు అనేకం. దండయాత్రలు, అంతరంగిక కలహాలతో పాటు, మెకాంగ్ నది అకస్మాత్తుగా తన ప్రవాహగమనాన్ని మార్చి ఆ ప్రాంతమంతా ఒండ్రుమట్టితో నిండటం ఒక కారణంగా తోస్తుంది.

మలయాలో శైలేంద్ర వంశస్థులు చాలా కాలం రాజ్యం చేశారు. ఈ వంశంపేరు శ్రీవిజయవంశం. వీరి రాజ్యంలో మలయా, సింహళం, సుమిత్రా, జావా, బోర్నియోద్వీపాలుండేవి. ఈ రాజ్యం క్రీ॥శ॥ 8 వ శతాబ్దికి ఉచ్ఛస్థాయికి చేరుకొన్నది.

భారతదేశంలోని ఏ ప్రాంతంవారు ఈ దీవులకు విస్తారంగా వలస వెళ్ళినట్లు?

మలయా దేశానికి మాళ్వనుండి హెచ్చుగా వలస వెళ్ళినట్లు అందువలననే మలయా అని పేరు వచ్చినట్లు చరిత్రకారులు చెప్తున్నారు. మాళ్వదేశం, రాజస్థాన్ మధ్యప్రదేశ్‌లలో విస్తరించిన ప్రాంతం. ఈ ప్రజలు కూడా అక్కడ స్థిరంగా వున్నవారు కాదు, శక, పహ్లవయవన దండయాత్రల ఫలితంగా, పశ్చిమం నుండి మాళ్వకు తరలివచ్చినవారు. బహుశా అదేకారణంతో వారుమాళ్వదేశంలోనూ నిలవకవిదేశాలవరకు వెళ్ళి ఉండవచ్చు!

శైలేంద్ర వంశస్థులు కళింగ దేశంనుండి వెళ్ళారు. కళింగదేశం అనాదిగా నౌకాయానానికి పేరుపడిన ప్రాంతం. వంశధార నదిపై ఉన్న శాలిహుండాం నుండి వేలాది బౌద్ధులు విదేశాలకు వెళ్ళినట్లు తెలుస్తున్నది.

కాంభోజ రాజ్య స్థాపకుడు కౌండిన్యుడు ఏ ప్రాంతంవాడో చెప్పలేం. కాని అంకోర్‌వాట్‌శిల్పాలకు, నాగార్జున, అమరావతి శిల్పాలకు చాలా పోలిక ఉన్నది. బహుశా ఆంధ్ర శిల్పకారులు కాంబోడియాలో స్థిరపడి ఉండవచ్చు.

కాంబోడియా న్యాయసూత్రాలు మనుధర్మసూత్రాన్ని అనుసరించి ఉన్నాయి. కాంబోడియా లిపి దక్షిణ భారత లిపులను పోలి ఉంటుంది. సంస్కృత పదాలు విశేషంగా ఉన్నాయి."

రెండవ కౌండిన్యుడను ఒక రాజు 4 వ శతాబ్దంలో తిరిగి కాంబోడియా వెళ్ళాడు. మొదటి కౌండిన్యుడు బహుశా క్రీ॥శ॥ రెండో శతాబ్దంలో అక్కడ రాజ్యం స్థాపించి ఉంటాడు.

బౌద్ధ, బ్రాహ్మణ మత సమ్మేళనం

ఒక చైనా గ్రంథంలో ఇలా ఉంది: పెద్ద సంఖ్యలో వ్యాపారస్థులు ఇక్కడ వాణిజ్యం చేస్తున్నారు, ప్రాక్పశ్చిమాలు రెండూఇక్కడ మార్కెట్లో కలుస్తాయి. భారత దేశంనుండి వేలాది బ్రాహ్మణులు ఇక్కడికి వచ్చారు. ప్రజలు బ్రాహ్మణ సూత్రాలు అనుసరిస్తున్నారు. తమ పిల్లలను వారికిచ్చి వివాహాలు చేస్తున్నారు. బుద్ధుని ధర్మానికి చాలా విలువ ఉంది. బౌద్ధ, బ్రాహ్మణ మత గురువుల దేవాలయాలున్నాయి!!

ఇదంతా సమన్వయంచేసిఇలాచెప్పవచ్చు. క్రీ॥శ॥ మొదటిశతాబ్దానికే భారతీయుల వలస ప్రారంభమైంది, ఇది ప్రత్యేకంగా వర్తకం ద్వారా జరిగింది. దాంతో మత ప్రచారం జోడించారు. వెళ్ళి స్థిరపడినవారు స్థానికులతోకలిసి రాజ్యాలు స్థాపించారు, భారతదేశం ఆనాటికే ఈ ప్రాంతాలన్నిటికంటే వర్తక వాణిజ్యాలలోనూ, సంస్కృతిలోనూ ఉన్నతస్థానంలో ఉన్నదని స్పష్టం.

గ్రిఫెటో అను చరిత్రకారుడు ఇలా వ్రాస్తున్నాడు:

"తూర్పు ఇరాన్‌లో ఉన్నత పీఠభూమి, టిబెటు మరుభూములు, మంగోలియా, మంచూరియాలు, ప్రాచీనమైన చైనా-జపాన్‌లు ప్రాథమిక నాగరిక దశలో జీవిస్తున్న ఇండోచైనా దీవులు, మలయా ద్వీపం. ఇండోనీషియా - వీటన్నిటిలోనూ భారత దేశం తన శాశ్వతమైన ముద్రను వేసింది. ఆ దేశాలు మతం మాత్రమేగాక, కళ, భాష, సంస్కారాలన్నీ భారతీయ ప్రభావాన్ని కలిగి వున్నాయి,

మౌర్యగుప్త రాజుల కాలం భారత నాగరికత ఉచ్ఛస్థాయి చేరుకున్నరోజులు. వర్తక వాణిజ్యాలు విస్తరించిన కాలం. భారత జాతి ఆవసత్వంతో వికసించిన యుగం. తన స్వాతంత్ర్యాన్ని హరించటానికి వచ్చిన శక, యవన, హూణ జాతులను నిరోధించి, ఓడించి, వారిని తనలో లీనం చేసుకున్నది. మరొక వైపున ఆగ్నేయాసియాలోని వివిధ దేశాలకు విస్తరించి, అక్కడి స్థానికులతో కలిసి, నూతన జాతులుగా రూపొందింది, భారతీయ సాంస్కృతి ప్రభావాన్ని అక్కడ నెలకొల్పింది.

ఆ దాన, ప్రదానాలు రెండూ సమంగా జరిగిన ఈ కాలం క్రీ॥ శ॥ 550 తో అంతమైంది.

జెండా ఎగురుతోంది!

— పైడిపాల

చూడు మనజెండా ఎగురుతోంది
గతాన్ని తలుచుకొని గర్వంగా నేడు!

మంగలిషాపుమీద మంత్రిగారింటిమీద
సమతను చాటుతూ ఎగురుతోంది మనపతాక!
పాపం పుణ్యంతెలీని బాలబాలికలు పాడుతున్నట్టు
నింగినంటుంది - మనకు నీడలేకపోయినా!

స్వాతంత్ర్యాన్ని శంకిస్తున్న యువత సందేహం తీర్చడానికి
టీకాతాత్పర్యసహితంగా ఎగురుతోంది మువ్వన్నెజెండా
స్వాతంత్ర్యాన్ని కాంట్రాక్టుకి తీసుకొన్న స్వార్థపరుల చేతుల్లో
వాళ్ళచేతల్ని కప్పిపుస్తూ అందరాన ఆడుతోంది!

రంపూట జరుగుతున్న విన్యాసాల్ని వీక్షిస్తూ - నినాదాల్నివింటూ
నిజమేనని తబ్బిబ్బయి వియత్పథాన విహరిస్తోంది
చీకటిలో మగ్గుతున్న కుతంత్రాలదేశంలో
స్వాతంత్ర్యం ఉందంటూ ఒకజెండా ఎగురుతోంది!

గాలివాన
(నాటకం)
ఆర్. వి. యస్. రామస్వామి
110 పేజీలు : రు. 4-50
అరుణా పబ్లిషింగ్ హౌస్
ఏలూరురోడ్డు. విజయవాడ-2

ఆంధ్ర నాటక, రంగస్థల
నటీనటులకు
కళాకారులకు
మా ఖాతాదారులకు
స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు

నార్ని కేదారేశ్వరుడు
విజయా డ్రెస్ కంపెనీ
రాజమండ్రి-1

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
మా ఖాతాదార్లకు, హితులకు, మిత్రులకు
శ్రీ మహాలక్ష్మీ మెటల్ ఇండస్ట్రీస్
ఇత్తడి. రాగి, స్టెయిన్‌లెస్ స్టీలు వగైరా
పాత్ర సామాగ్రి టోకు, చిల్లర వ్యాపారం
ఫోన్ : 285 PP
గుండువారివీధి - రాజమండ్రి-1

మా అభిమాన ప్రేక్షకులకు - సినీ కళాకారులకు -
నిర్మాతలకు - డిస్ట్రిబ్యూటర్లకు
స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు
మినర్వా టాకీస్
రాజమండ్రి-1
లెస్సీ:
నూలి నాగేశ్వరరావు

జమ్మివారి లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు
మీ వద్దకు వచ్చిన రోగి కథకు
ఆకలి లేకపోవటం, విరేచనం సరిగా కాకపోవటం, కడుపుబ్బరం ఉన్నట్టుచెపితే
లివర్ అనారోగ్యమును శంకించండి. జమ్మివారి లివర్ క్యూర్‌ను వాడండి.
ఆకలిని పెంపొందిస్తుంది. పురిటిదక్కమును హరింపజేస్తుంది.
పెరుగుదలకు తోడ్పడుతుంది, లివర్‌ను పరిరక్షిస్తుంది,
పిత్తాశయ సంబంధమైన అంటువ్యాధికి ఉపయోగకరమైనది.
: దయచేసి వివరములకొరకు వ్రాయండి :
సోల్ కన్సెషనైర్సు : M/s. జమ్మి వెంకటరమణయ్య & సన్స్
1-8-522/18 ఏ. చిక్కడపల్లి, (స్వరాజ్య హోటల్ వెనుక),
ముషీరాబాద్, (P.O.) హైదరాబాద్ - 20 (ఏ. పి.).
వాడండి : మిల్క్ ఆఫ్ మెగ్నిషియా యాన్ యాంటసైడ్ & మైల్డ్ లగ్జాటివ్
జమ్మిన్ హూకో కోరింత దగ్గుకు
న్యూట్రిటోన్ ఆకలిని మరియు జీర్ణశక్తిని కలిగించే టానిక్.
ఉత్పత్తిదార్లు: జమ్మి ఫార్మాక్యూటికల్ ఫ్యాక్టరీ, మద్రాసు - 28.

ఆదరాభిమానాలను సర్వదా
అందజేస్తున్న
సహృదయులైన
ప్రేక్షకులకు, మిత్రులకు,
హితులకు
★
స్వాతంత్ర్య దినోత్సవ
అభినందనలు
ఈ సందర్భంగా మిమ్ములను
రంజింపజేసే అపూర్వ
సస్పెన్సు చిత్రం
తప్పక చూడండి!
MATCHLESS
అసమాన గూఢచారి
పంచరంగులచిత్రం
★
లక్ష్మీ టాకీస్
రాజమండ్రి

అలోపతి మెడికల్ గైడ్స్

1) టాబ్లెట్స్ టానిక్స్ గైడ్	రు. 3.50	4) అలోపతి వైద్య చింతామణి	7.50
2) ఇంజక్షన్ రిఫరెన్స్ గైడ్	7.50	5) అలోపతి మిక్చర్స్ గైడ్	7.50
3) మెడికల్ మిర్రర్	7.50	6) స్త్రీల వ్యాధులు-చికిత్సలు	7.50

★ ఆయుర్వేద అలోపతి మెడికల్ గైడ్ వెల: రు. 9-00
★ వస్తుగుణ చంద్రిక క్యాలికో బైండ్ 1036 పేజీలు ,, రు.20-00
కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్,
బుక్ సెల్లర్స్, రాజమండ్రి-1

అనునిత్యమూ ఆదరాభిమానాలతో సహకరించే ప్రేక్షకులకు,
మిత్రులకు మా హృదయపూర్వక
స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు
మా ఇంటిల్లిపాదీ వచ్చి
"ఇంటిగౌరవం" చూడండి!
స్వామిటాకీస్, రాజమండ్రి
సి. వి. ఎ. ఎస్. ఆర్. కృష్ణారావు, సోల్ ప్రొప్రయిటర్.

సహృదయులైన మా ప్రేక్షకులకు, కళాకారులకు,
డిస్ట్రిబ్యూటర్లకు, నిర్మాతలకు, హితులకు, మిత్రులకు
స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు
జయశ్రీ టాకీస్, రాజమండ్రి
ప్రొప్రయిటర్స్:
మంతెన సూరపరాజు,
మామిడిపల్లి రామమూర్తి.

ఫోన్ : 10 మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు గ్రామ్స్ : షేక్‌హ్యాండు
మా EARLY బ్రాండ్
ప్రెషర్ కుక్కర్లు క్షణంలో మీ ఇంటి వంటని తయారుచేసి,
మీ గృహిణికి బోలెడు శ్రమ తగ్గిస్తుంది. ఉత్తమ సాంకేతిక
నిపుణులు మా "ఎర్లీ" కుక్కర్లను తయారు చేస్తున్నారు.
* ఒక్కసారి వాడి చూడండి *
వివరాలకు వెంటనే వ్రాయండి
మా షేక్‌హ్యాండ్ మార్కు
అల్యూమినియం పాత్రలు మీ గృహోపయోగానికి అవసరమైన
అన్ని రకాలూ మా వద్ద లభిస్తాయి. సరసమైన ధరలకు,
నాణ్యతకు, మన్నికకు పేరు చెందాయి. అందుకనే చిరకాలంగా
భారతదేశంలో పలు ప్రాంతాల వ్యాపారస్థులు మా
అల్యూమినియం పాత్రలను ఎన్నిక చేస్తున్నారు.
ది అల్యూమినియంవర్కర్స్ కోఆపరేటివ్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
రాజమండ్రి-1.

సహృదయులైన
ప్రేక్షక మహాశయులకు
హితులకు - మిత్రులకు
కళాకారులకు,
డిస్ట్రిబ్యూటర్లకు
నిర్మాతలకు
స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా
మా హృదయపూర్వక అభినందనలు
అశోక టాకీస్
రాజమండ్రి

ఫోన్ : 555 మా అభిమానులకు, హితులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు ఫోన్ : 297
హోటల్ పంచవటి
ఎయిర్ కండిషన్డ్
కాఫీ, భోజన హోటల్
శ్రీ లక్ష్మి కేఫ్
కాఫీ, భోజన హోటల్
హోటల్ పద్మజ
ఎయిర్ కండిషన్డ్
మిలిటరీ హోటల్
రాజమండ్రి, గోదావరి స్టేషనులలో మీరు దిగగానే మా మూడు హోటల్స్ మీకు సుస్వాగతం ఇస్తాయి * అతిథి మర్యాదకి, వంటకాల రుచి, శుభ్రతలకు మా ప్రత్యేకత అని అందరూ అంగీకరిస్తారు
మేనేజింగ్ ప్రొప్రైటర్ : కోగంటి విశ్వేశ్వరరావు రాజమండ్రి

'ఇంటిగౌరవం' చిత్రంలో నాగభూషణం, చంద్రమోహన్, నూతనతార అరుణ, జానకి.

చిత్ర సమీక్షలు

ఇంటి గౌరవం

త్రల్లిదండ్రుల జీవితాలే పిల్లల భవిష్యత్తుకు బాటలవుతాయి. ఆ జీవితాలు ఆదర్శవంతమైనవైతే పూలబాటలవుతాయి. కాకపోయినట్లయితే ముళ్ళ బాటలే అవుతాయి. తప్పటడుగు వేసేవ్వుడే తప్పటడుగువేయకుండా పిల్లల్ని అదుపుచేయక, పెద్దలు హద్దుమీరి ముద్దాడితే అభివృద్ధికి బదులు అధోగతి పాలవుతారు. ఈ జీవిత సత్యాన్ని నిరూపించే కుటుంబగాథ చిత్రం మధుపిక్చర్స్‌వారి "ఇంటి గౌరవం."

పఠానా బ్రతుకు పేరుతో కిరాయి రౌడీగా జీవించే బాబూరావు ప్రోత్సాహంతో తన కొడుకు చినబాబు జూదగాడిగా, జేబుదొంగగా తయారవుతాడు. తల్లి సీతమ్మ చినబాబు భవిష్యత్తు గురించి బాధపడటం తప్ప ఏమీ చెయలేకపోతుంది.

సీతమ్మకు ఆడపిల్ల పుట్టడం, కిరాయికెళ్ళిన బాబూరావు చావుదెబ్బలు తినటం ఒకేసారి జరగటంతో ఆ పిల్ల తనకు శనిగ్రహంగా భావించిన బాబూరావు రాత్రికి రాత్రే ఆ బిడ్డను మాయం చేస్తాడు. తనపై ఏవో ఖూనీకేసు మోపబడుతుందని తెలిసి కొడుకుతో పరారీ అయ్యాడు. దిక్కులేని సీతమ్మ తన బిడ్డ రాధ పెరుగుతున్న లక్షాధికారి యింట ఆయాగా చేరినా, కన్న తల్లిగా రాధ మనసులో నిలిచిపోతుంది.

చినబాబు పేరొందిన జేబుదొంగయ్యాడు. ఒక సందర్భంలో ఒక దొంగతనం చేసి తననే దొంగగా పట్టించిన కొడుకు దుర్మార్గానికి బాబూరావు ఆగ్రహించి కొడుక్కి వాత పెట్టాడు. కాని కొడుకు అలవాట్లకు తానే కారకుడనని తనపైతానే వాత పెట్టుకుంటాడు.

తానిక దొంగతనాలు చేయనని, కష్టపడి పని చేస్తానని, పెళ్ళిచేస్తే బాగుపడతానని, తాను ప్రేమించి క్లబ్‌డాన్సర్ పద్మిని పెండ్లి చేయమని చినబాబు కోరడంతో బాబూరావు తన కొడుకు పరివర్తనకు ఆనందిస్తాడు.

అప్పిచ్చి చినబాబుకు తనే పెళ్ళి చేస్తానన్న క్లబ్ యజమాని రాజా మాట ప్రకారం రాధను ఎత్తుకురావటానికి పోయిన బాబూరావును ఎస్. ఐ. రవి పట్టుకొంటాడు. ఎస్. ఐ. రవితో తన కూతురు రాధ వివాహం నిర్ణయమైన ఆ సమయంలో బాబూరావు తన భర్త కాదని సీతమ్మ చెప్పినా ఆ నిజం బయట పడుతుంది.

తుదకు కొడుకును తను పెంచి పోషించిన చేతను త్రుంచివెయ్యలేకపోయిన బాబూరావు చేజేతులారా కొడుకునే చంపుకోవలసివచ్చింది.

కిరాయి రౌడీ బాబూరావుగా ఒకసరికొత్త విలన్ తరహా పాత్రను నాగభూషణం ప్రతిభావంతంగా పోషించాడు.

పిల్లల భవిష్యత్‌ను తీర్చి దిద్దవలసిన బాధ్యత గుర్తించిన ఉత్తమ ఇల్లాలు సీతమ్మ పాత్రకు జానకి జీవం పోసింది. సబ్‌ఇన్‌స్పెక్టర్ రవిగా శోభనబాబు. రాధ పెంచిన తండ్రిగా పి. వెంకటేశ్వరరావు, చిన్నబాబుగా చంద్రమోహన్. రాధగా నూతనతార అరుణ పాత్రోచితంగా నటించారు. చిన్నతనంలో చిన్న బాబుగా మాష్టర్ విశ్వేశ్వరరావు, పోకిరిగా తిరిగి చెడిపోయే కుర్రవాడుగా ప్రదర్శించిన నటన మెచ్చుకోదగ్గది.

ఇంకా ఈ చిత్రంలో అశోక్‌కుమార్, సాక్షి రంగారావు, రామచంద్రరావు, జగ్గారావు, కాకరాల, జయకుమారి, విజయభాను, లక్ష్మీకాంతమ్మ, ప్రభావతి, బృందావన్ సత్యవతి, ఆశా, బేబిరాణిశ్రీ నటించారు.

ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలు పదునుగానే సాగాయి. పాటలు ఆరుద్ర, కొసరాజు, దాశరథి వ్రాశారు. సంగీతం కోదండపాణి సమకూర్చారు.

పిల్లల భవిష్యత్‌పై పెద్దలను హెచ్చరిస్తూ బాపు దర్శకత్వంలో పి. మల్లికార్జునరావు నిర్మించిన ఈ చిత్రాన్ని ఈ నెల 14న నవయుగవారు ఆంధ్రలో విడుదల చేశారు. ముందుగా ఈ నెల 12వ తేదీన విజయవాడ అలంకార్‌లో ఈ చిత్రం ప్రివ్యూ చూసాను.

— వీరా

దర్పణ్
(ఈస్ట్‌మన్ కలర్)

స్త్రీకి కాలుజారితే క్షమార్హత లభించని ఈ సమాజంలో మగాడు ఎంత ఘోరమైన తప్పు చేసినా – అసలు పట్టించుకోకపోవడం తరతరాలుగా వస్తూనేవుంది.

గుండెల్ని నిదావుగా కూల్చే ఈ దమన నీతికే ముక్కుపచ్చలారని దశలో మాధవి బలి అయి–పతితగా మిగిలింది.

సామాన్య కుటుంబంలో పుట్టిన మాధవి కాలేజీలో చదువుకుంటున్న దశలో విధవయైనతల్లికి ఆరోగ్యం చెడితే డాక్టర్ జయదేవ్ వైద్యం చేస్తూవుంది. ఒక రోజు రాత్రిఆమె శీలాన్ని అపహరిస్తాడు. ఫలితం ఆమె గర్భవతి అయింది. ఆమెతల్లి మృతి చెందింది, లోకంలో నిరాధార అయింది.



'దర్పణ్' చిత్రంలో సునీల్‌దత్, వహీదా రెహమాన్.

డాక్టర్ జయదేవ్ నర్సింగ్ హోమ్‌లో ఆడబిడ్డను మాధవి ప్రసవిస్తుంది. ఆ పాటికే డాక్టర్ జయదేవ్ వివాహితుడయినందున అతని జీవితంలో మాధవి భాగస్వామి అయ్యే అవకాశం మృగ్యమైంది. మాధవి ప్రసవించిన బిడ్డ అనాథగా డాక్టర్ ఇంట పెరుగుతూ వుంటుంది.

అన్నీ పోగొట్టుకున్న మాధవి అన్యాయాలు, అవమానాలు లేని లోకం చేరుకొనే ప్రయత్నంలో వుండగా ఒక పతితోద్ధరణ సమాజం నిర్వాహణాధికారిణిచే రక్షింపబడుతుంది.

జీవితం మీద మమతలు, మమకారాలు పెంచుకోనకుండా– రేడియో గాయనిగా సాధారణ జీవితం గడుపుతున్న సమయంలో ప్రొఫెసర్ బలరాజ్‌దత్తు మాధవి గానమాధుర్యంచే ఆకర్షితుడై తుదకు ఆమెను వివాహం చేసుకోనేందుకు సిద్ధమౌతాడు.

కాని మాధవి తను పతిత అని ఎంతచెప్పినా బలరాజ్‌దత్తు అవేవీ పాటించకుండా మాధవిని వివాహమాడుతాడు.

పెండ్లి అయిన తర్వాత బలరాజ్ దత్తు యింటికి వెళ్లిన మాధవిని ఇంటిలోని వారందరూ అసహ్యించుకోవడం జరిగింది. పైగా–తన్ను తొలిసారి అనుభవించి వదిలేసిన డాక్టర్ జయదేవ్–బలరాజ్‌దత్ పెద్దన్నయ్య అని తెలుసు కొన్నప్పుడు ఆమె స్థితి ఎలా వుంటుంది?

తాను మనసారా వలచి [illegible] యువతినే తన అన్న అనుభవించి వదిలేసినాడని తెలుసుకున్న తర్వాతకూడా ఆ యువకుడు – ఆమెకు తాళిబొట్టు కట్టాడు.

మాధవిగా వహీదా రెహమాన్, బలరాజ్ దత్తుగా సునీల్‌దత్తు, డా॥ జయదేవ్‌గా రెహమాన్ అభినయం పటిష్టమైన బిగి గల కథకు మరింత వన్నెతెచ్చింది. ఈ మూడు పాత్రల మధ్య చెలరేగిన సంఘర్షణకు తమ అభినయంద్వారా చక్కటి రూపకల్పన గావించారు.

ఇంకా యీ చిత్రంలో సులోచన, నోవియా, సాహిణీ, లలితాప్యార్, అచలా సచ్‌దేవ్‌సీమా, సంధ్యారాణి, జగదీప్ ప్రభృతులు నటించారు.

లక్ష్మీకాంత్‌ప్యారేలాల్ సమకూర్చిన నేపథ్య సంగీతం సన్నివేశాలకు నిండుతనం తెచ్చింది.

ఒక జటిల సమస్యపై కథను ఎన్నుకొని, అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఈచిత్రం నిర్మించిన శ్రీ ఆదుర్తి సుబ్బారావు అభినందనీయుడు.

ఈస్టుమన్ కలర్‌లో బాబా మూవీస్ కంబైన్సు ప్రైవేట్ లిమిటెడ్‌వారు నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీ పిరిమ్పు వారు ఆంధ్రలో త్వరలో విడుదల చేస్తారు. ఆగస్టు 11వ తారీఖున పత్రికలవారికి ప్రత్యేకంగా విజయవాడ అలంకార్ థియేటర్‌లో ఈ చిత్రం చూపారు.

–విజయం

చిత్రసీమలో

శ్రీ సరస్వతీ చిత్ర ద్వితీయ చిత్రం “కథానాయకురాలు”

"పంచ కళ్యాణి–దొంగలరాణి" చిత్రం ద్వారా విశేషాదరాలను పొందిన శ్రీయుతులు గిడితూరి సూర్యం, నల్ల వెంకటరావులు తమ ద్వితీయ కానుకగా "కథానాయకురాలు" సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం. ఆగస్టు 5వ తేదీ ఉదయం 8-10 లకు మద్రాస్ వీనస్ స్టూడియోలో అత్యుత్సాహభరితంగా జరిగింది.

ప్రముఖ నిర్మాత ఎన్. త్రివిక్రమరావు పూజచేశారు. నటుడు ఎన్. టి. రామారావు క్లాప్ కొట్టారు. పూర్ణా పిక్చర్స్ అధినేత జి. రామరాజు కెమెరాస్విచ్ ఆన్ చేశారు.

ఈ చిత్రంలో శోభన్‌బాబు, నాగభూషణం, పెరుమాళ్లు, అల్లు రామలింగయ్య, రాజబాబు, రామ్మోహన్, కాకరాల, మోదుకూరి సత్యం విఠోబా, కృష్ణమూర్తి, వాణిశ్రీ, ఛాయాదేవి, విజయశ్రీ, పుష్పకుమారి, బేబీ బ్రహ్మాజీ మొదలగువారు నటిస్తున్నారు.

కథ: గిడుతూరి సూర్యం, మాటలు: రెంటాల గోపాలకృష్ణ. పాటలు: శ్రీశ్రీ, ఆరుద్ర, సుంకర, వేల్చూరి సుబ్రహ్మణ్యం. సితరాజా విజయరత్నం. సంగీతం: ఎ. ఎం. రాజా, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: గిడుతూరి సూర్యం.

'భాయ్ బహెన్' చిత్రంలో హెలెన్.

'బాలరాజు కథ' వినాయక చవితి రోజున విడుదల

వినాయక చవితి సెప్టెంబరు 4–నాడే 'బాలరాజు కథ' విశాలాంధ్ర అంతటా విడుదలవుతుంది.

పెద్దలు చెప్పినవీ, రాతి శాసనాలపై చెక్కినవీ–నిత్యం మనం వింటున్నవీ, కంటున్నవీ, మరెన్నో జీవిత సత్యాలు–పసివాడు బాలరాజు అనుభవాలమూలగా ప్రేక్షకుల్ని అలరించి–మురిపించే యీ చిత్రంలో మాష్టర్ ప్రభాకర్ – హీరో బాలరాజు.



'మాయనిమమత' చిత్రంలో రాజబాబు, రమాప్రభ



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ప్రొడ్యూసర్స్ కంబైన్స
ఇద్దరు అమ్మాయిలు
ఈస్ట్‌మన్ కలర్
నాగేశ్వరరావు...వాణిశ్రీ
రంగారావు
దర్శకత్వం: పుట్టన్న

అన్నపూర్ణా పిక్చర్స
ప్రొడక్షన్ నెం 14
నాగేశ్వరరావు మొ॥
నిర్మాత
డి. మధుసూదనరావు
బి.ఎ.

విజయవంతంగా ప్రదర్శింపబడుచున్న
మధుపిక్చర్స
ఇంటిగౌరవం
శోభన్‌బాబు...అరుణ
నాగభూషణం...జానకి
దర్శకుడు బాపు
నిర్మాత
పి. మల్లికార్జునరావు

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స
ప్రొడక్షన్ నెం 12
నాగేశ్వరరావు...జయలలిత
దర్శకత్వం టి. రామారావు
నిర్మాత
ఏ.వి. సుబ్బారావు

విజయా సురేష్ కంబైన్స
ద్రోహి
జగ్గయ్య...దేవిక...వాణిశ్రీ
దర్శకత్వం బాపయ్య
నిర్మాత
డి. రామానాయుడు

సురేష్ మూవీస
ప్రొడక్షన్ నెం 3
నాగేశ్వరరావు మొ॥
నిర్మాత
డి. రామానాయుడు

విక్రమ్ ప్రొడక్షన్స
తదుపరి చిత్రం
నిర్మాత. దర్శకుడు
బి.ఎస్. రంగా

విశ్వభారతి ప్రొడక్షన్స
ప్రొడక్షన్ నెం 1
నాగేశ్వరరావు...జమున
దర్శకత్వం
కె. ప్రత్యగాత్మ

శ్రీ సారథీ స్టూడియోస
ప్రొడక్షన్ నెం 10
నాగేశ్వరరావు
మొ॥

ఎవి.ఎమ్. వారి
తదుపరి చిత్రం

జెమినీవారి
తదుపరి చిత్రం

భరణి పిక్చర్స
ప్రొడక్షన్ నెం 18
నిర్మాత, దర్శకుడు
రామకృష్ణ

ఆర్.కె. ఫిలింస
మేరా నామ్ జోకర్ టెక్నికలర్
రాజ్‌కపూర్...పద్మిని...సిమీ
రాజేంద్రకుమార్
సంగీతం: శంకర్-జైకిషన్
నిర్మాత, దర్శకుడు
రాజ్‌కపూర్

నవయుగ ఫిలింస
విజయవాడ
గుంతకల్
సికిందరాబాద్



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

అశోక్ మూవీస
పవిత్రబంధం
నాగేశ్వరరావు...వాణిశ్రీ...కాంచన
దర్శకత్వం: వి. మధుసూదనరావు
నిర్మాత: టి. గోవిందరాజన్

విజయలక్ష్మి మూవీస
ఆడంజన్మ
హరనాథ్...జమున
నాగభూషణం...గీతాంజలి
దర్శకత్వం: ఐ.యన్. మూర్తి
నిర్మాత: జి.వి.యస్. రాజు

మోడరన్ థియేటర్స
తదుపరిచిత్రం
నిర్మాత
ఆర్. సుందరం

ఉషఃశ్రీ ప్రొడక్షన్స
ప్రొడక్షన్ నెం 2
శోభన్‌బాబు..గుమ్మడి...చంద్రకళ...
సావిత్రి...విజయలలిత...చంద్రమోహన్...రాజ్‌బాబు
దర్శకత్వం: పి.సి. రెడ్డి
నిర్మాత: పి. చిన్నప్పరెడ్డి

విజయలక్ష్మి మూవీస
ప్రొడక్షన్ నెం 2
ప్రముఖతారాగణంతో
నిర్మాత: జి.వి.యస్. రాజు

విడుదల
నవయుగ

అజీత్ ప్రభాస్ ఎంటర్‌ప్రైసెస్
గాంధీనగరం
విజయవాడ



సెప్టెంబర్ విడుదల!

శ్రీకాంత్ ప్రొడక్షన్స్

మారిన మనిషి

నిర్మాతలు:
యస్.యల్. నహతా
యస్. సౌండప్పన్
దర్శకత్వం:
సి. యస్. రావు B.A.(LITT)

రాజశ్రీ
రిలీజ్



స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో!

నేడే 23 వ రోజు

ఏ యింట విన్నా-"తల్లితండ్రులు". ఏనోట విన్నా-"తల్లితండ్రులు".
పత్రికలు మెచ్చిన చిత్రం-"తల్లితండ్రులు. ప్రజలకు నచ్చిన చిత్రం-తల్లితండ్రులు.
అత్యుత్తమ కుటుంబగాథా చిత్రంగా ఏక కంఠంతో
చూసిన వారే చూస్తున్న ఏకైక చిత్రం!

రామ విజేతా ఫిలింస్

తల్లితండ్రులు

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. బాబూరావు
నిర్మాత: కె. ఏ. ప్రభాకర్

విడుదల:
ఆంధ్ర: జ్యోతీ
సీడెడ్: నవభారత్
నైజాం: ఉషా
సర్కార్: విజయా

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
కొనకళ్ళ వెంకటశేషావతారం & సన్స్
నెం. 2 వరం
హోల్‌సేల్ అండ్ రిటైల్ ఐరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్సు
కాళేశ్వరరావురోడ్ : : విజయవాడ-2
(గ్రామ్స్: "RICHES" ఫోన్స్ { ఆఫీసు : 7874 రెసిడెన్స్ : 4815



విశాలాంధ్ర III
స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక అనుబంధం

శ్రీ లక్ష్మీనారాయణ అండ్ కో
పట్నంబజార్ : : గుంటూరు-3
స్టాకిస్టు
అన్ని రకముల గ్లాసులు, ఫ్రేములు, అల్యూమినియం రేకులు, ఎరోకాపర్ ప్లేటెడ్ "ఓం" బ్రాండ్ "ఎస్" బ్రాండ్ అన్నిరకముల మిర్రర్స్
హోల్‌సేల్, రిటైల్‌గా అమ్మబడును.

సందేశం

—కావ్యశ్రీ

ఆహా ఆకాశ మండలంలో
విద్యుల్లతా దివ్య తేజో విలాసంతో
తాళాను గుణ నృత్య విన్యాసంతో
మనోహరంగా ప్రకాశిస్తోంది మన జాతి జెండా!
ఈ శుభ సమయంలో
వ్యథాభరిత మానసులై
అన్నమో రామచంద్రా అని విలపిస్తూ
మాంస రహిత కళేబరాల్లాగా
కాడి పశువుల్లాగా, పిచ్చికుక్కల్లాగా
హీనంగా జీవిస్తున్న అనాథుల్లారా!
ధర్మ దూరమైన ఈ సంఘంలో
మానవుడే మానవుణ్ణి నిలువుదోపిడీ చేస్తున్న లోకంలో
భూస్వామి కర్షకుణ్ణీ, ధనికుడు కార్మికుణ్ణీ,
పీడించుకు తింటూన్న యీ ఘోర నరకంలో
ప్రారబ్ధం, కర్మ అనుకొంటూ, తత్వాలు వల్లించుతూ
ఈ బడుగు జీవితాన్ని
ఏడుస్తూ ఎన్నాళ్ళు గడుపుతారు
లేవండి!
యువశక్తులు నిండిన గుండెలతో ముందడుగు వెయ్యండి!
జాతి వర్గభేద శూన్యమైన సంఘ నిర్మాణం కోసం
నడుం కట్టండి!
దళిత శోషిత ప్రజానీక సముద్ధరణ కోసం
పోరాటం సాగించండి!
జాతి పతాక నెగురవేయండి!
జయ జయ ధ్వానాలు చెయ్యండి!

భారత-సోవియట్ ఆర్థిక సహకారం

భారతదేశపు ఆర్థికస్వాతంత్ర్య సాధనకు అది ఎలా తోడ్పడుతోంది

భారతదేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం పొందినప్పటినుంచీ తన ఆర్థిక వెనుకబాటుతనాన్ని తొలగించుకోవడంలో నిమగ్నమైవుంది. ఇది ఒక ప్రముఖమైన, తప్పనిసరి అయిన కర్తవ్యం. ఈ కర్తవ్యం తేలిక అయినదికాదు. దాని నిర్మించవలసిన భారతదేశపు స్వరూపం గురించి ఒక స్పష్టమైన దృక్పథం లేదు. ఈ దృక్పథాన్ని వివరించడానికి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ, స్వాతంత్ర్య పోరాటపు ప్రతి దశలోనూ ఎంతో ప్రయత్నించారు.

వలస విధానంలో వున్న ఆర్థిక చిక్కులను గురించి ప్రగాఢమైన అవగాహన గల వున్న జవహర్‌లాల్ నెహ్రూకు భారతదేశం వలస పాలనత్వంవల్ల సంక్రమించిన దుస్థితి అధిగమించడానికి అనుసరించవలసిన మార్గం గురించి ఒక స్పష్టమైన అభిప్రాయం వుండేది. ప్లానింగు కమిటీ అధ్యక్షుడుగా స్వాతంత్ర్య సాధనానంతరం భారతదేశపు అభివృద్ధిని అదృష్టానికి వదలివేయడంగాని, అంతే ప్రయివేటు సంస్థల పెట్టుబడులకు వదలివేయడం గాని, వ్యవసాయ సరకుల ఉత్పత్తికి కొద్దిపాటి వినియోగ సరకుల పరిశ్రమలకూ పరిమితమై వుండటంగాని జరగకూడదన్నది స్పష్టం అయినదే. అవశ్యంగా ప్రభుత్వం మాత్రమే చేపట్టవలసిన ప్రధాన పరిశ్రమలు ఆధారంగా అది సర్వవ్యాపితమైనదిగా వుండాలి.

ఈ పరిశ్రమలకు కావలసిన బ్రహ్మాండమైన వనరులను ప్రయివేటు రంగం సమకూర్చజాలదనే యథార్థం సంగతి అలా వుంచి ప్రయివేటు గుత్తకంపెనీలకు కేంద్రీకరణకు స్థానంలేని ఆర్థిక విధానాన్ని ఏర్పరచడం కోసమని వాటిని ప్రభుత్వ రంగానికే కేటాయించడం అవసరం. మరే ఇతర మార్గం కూడ దేశపురోగతిని త్వరితపర్చడానికి సహాయపడదు సరికదా పశ్చిమదేశాలమీద ఆధారపడి వుండడాన్ని పొడిగిస్తుంది కూడ. ఇది అనవసర భయం కాదనేది పశ్చిమ దేశాల గుత్త వ్యాపార సంస్థలతో సన్నిహిత సంబంధంగల "అంతర్జాతీయ" ఆర్థికసంస్థ అయిన ప్రపంచబ్యాంకి ముఖ్యంగా ప్రభుత్వ రంగంలో ప్రధాన పరిశ్రమలను నెలకొల్పే కార్యక్రమాలన్నిటినీ ఓర చూపుతో చూసిందనే వాస్తవాన్నిబట్టే తెలుస్తుంది.

సోవియట్ అనుభవమూ-సహాయమూ

ఈ రంగంలో సోవియట్ యూనియన్ చేసినపని చూచి ఎంతో ముగ్ధులైన జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ నమూనాను భారత దేశం అంగీకరించాలని సిఫారసు చేయడానికి సందేహించలేదు. భారతదేశపు రాజకీయ సాంఘిక వ్యవస్థకు, అర్థికావసరాలకు వీలైన విధంగా కొన్ని మార్పులు చేసుకోవాలని సూచించారు. సోవియట్ ఉదాహరణ, దానిని భారతదేశం అనుకరించడమూ ఆర్థిక వెనుకబాటుతనానికి వ్యతిరేకంగానూ, కొత్తగా సాధించిన స్వాతంత్ర్యాన్ని విదేశీ స్వదేశీ స్వార్థపరవర్గాల విద్రోహ ధర్మాలనుండి కాపాడుకోడానికి జరిగే పోరాటానికి నాంది అయ్యాయి.

ప్రభుత్వ రంగంలో భిలాయ్ ఇనుము ఉక్కు కర్మాగారాన్ని నిర్మించి పెట్టడానికి సోవియట్ యూనియన్ ముందుకు వచ్చేటంతవరకూ భారతదేశపు పారిశ్రామిక ప్రాజెక్టుల సహాయానికి పశ్చిమ దేశాలు ఎలాంటి ఆసక్తినీ కనబరచలేదన్నది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. అంతకంటే ముఖ్యమైన విషయం ఏమంటే పశ్చిమదేశాలు ఇచ్చే రుణాలవలెగాక సోవియట్ యూనియన్ ఇచ్చే రుణాలను రూపాయలలో, భారతీయ సరకులను కొనడంద్వారా మాత్రమే తిరిగి చెల్లించవచ్చు. వడ్డీరేటుకూడా తక్కువ. సోవియట్ యూనియను ఇచ్చే యీ సహాయం గత 15 సంవత్సరాల కాలంలోనూ ఎంతో గణనీయమైన ఫలితాలు ఇచ్చింది. భారీ పరిశ్రమలలోనూ, ఇతర పరిశ్రమలలోనూ, చమురు, ఔషధాలు, విద్యుదుత్పత్తి మొదలైన వాటిలోనూ సోవియట్ సహాయంతో నిర్మించబడిన ప్రాజెక్టుల సంఖ్యా గణాంక రీత్యా ఒక అంచనాను తెలుపుతుందేగాని భారత దేశపు ఆర్థికాభివృద్ధి మీదనూ, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడంమీదనూ వాటి ప్రభావం ఎంతవుందో సమగ్రమైన చిత్రాన్ని ఇవ్వదు.

శ్రీ సత్యనారాయణ్

ఉక్కు, భారీ పరిశ్రమల అభివృద్ధి

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో ఒకేఒక పెద్ద ఉక్కు కర్మాగారం వుంది. అది జమ్‌షెడ్‌పూర్‌లో వుంది. భద్రావతిలోనూ, బరన్‌పూర్‌లోనూ మరో రెండు చిన్న ఉక్కు పరిశ్రమలు వున్నాయి. కాని వీటిని పరిశ్రమలుగా లెక్కపెట్టడానికి వీలు లేదు. ఆర్థికాభివృద్ధికి ఉక్కుయొక్క ప్రాముఖ్యంను గుర్తించి భారత ప్రభుత్వం, ప్రభుత్వ రంగంలో కొత్త ఉక్కు కర్మాగారాలను నిర్మించదలచింది. కాని ప్రభుత్వ రంగంలో అటువంటి ప్రాజెక్టుకు దేనికీ సహాయం చేయడానికి పశ్చిమ దేశాల ప్రతిఘటన ఎంత ఎక్కువగా వుందంటే చాలా కాలం వరకూ భారత దేశపు అభ్యర్థనకు వారు సమాధానమే ఇవ్వలేదు. అదే సమయంలో పశ్చిమ దేశాలలోని ఉక్కు ఉత్పత్తిదారులు భారత దేశంలో ప్రయివేటు రంగంలో జాయింటు ఉక్కు పరిశ్రమను నెలకొల్పడానికి సూచనలు చేశారు. వారి ఉద్దేశం స్పష్టమే. దక్షిణ, ఆగ్నేయ ఆసియాలో ఇంకా అభివృద్ధికానటువంటి దేశాలను సప్లయి చేసేందుకు వారు భారత దేశంలో సహాయక పరిశ్రమను నెలకొల్పాలనుకున్నారు. భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించడానికి సోవియట్ యూనియన్ ముందుకు వచ్చిన తరువాతనే పశ్చిమ దేశాలు ప్రభుత్వ రంగంలో ఉక్కు కర్మాగారాల నిర్మాణానికి తమ ప్రతిఘటన మానుకోవడం అవసరమని భావించాయి. బొకారో ప్రాజెక్టు నిర్మించడంలో సహాయంకోసం వాషింగ్టన్‌తో భారత దేశం జరిపిన సంప్రదింపుల చరిత్ర, ఆతరువాత భారత ప్రభుత్వం తన అభ్యర్థనను ఉపసంహరించుకోడం అందరికీ తెలిసినదే. బొకారో కర్మాగారాన్ని నెలకొల్పడంలో సహాయం చేయడానికి ముందుకు రావడం, భారతదేశం తన భారీ పరిశ్రమ పునాదిని బలపర్చుకోడానికి సహాయం చేయడంలో సోవియట్ యూనియనుకున్న ఆసక్తికి నిదర్శనం. రాంచీలోనూ, దుర్గాపూర్‌లోనూ భారీ ఇంజనీరింగు కర్మాగారాలను, హర్‌ద్వార్‌లో భారీ విద్యుత్ పరికరాల కర్మాగారాన్ని నెలకొల్పడానికి సోవియట్ యూనియన్ చేసిన బ్రహ్మాండమైన సహాయంలో కూడా ఈ ఆసక్తి కనిపిస్తుంది. ఈ సహాయమూ లభించివుండకపోతే భారతదేశం విద్యుత్ యంత్రాలతో సహాయంకోసం, యంత్ర పరికరాలకోసం పశ్చిమ దేశాలవారి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడివుండవలసి వచ్చేది.

జాతీయ చమురు పరిశ్రమ పుట్టుక

భారతదేశం పశ్చిమ దేశాలమీద ఆధారపడివున్న మరొక రంగం చమురు. ఈ విషయమై భారతదేశంలో చెప్పుకోదగ్గ చమురు నిక్షేపాలేవీ లేవనే ఒక అభిప్రాయాన్ని విదేశీ గుత్త కంపెనీలు ప్రచారం చేశాయి. భారతదేశంలో తమ సరకులకు విస్తృతమైన ధరలను అమ్ముకోవడానికి యీ అభిప్రాయాన్ని బాగా ఉపయోగించుకొన్నాయి. చమురూ, సామ్రాజ్యవాదమూ ఒకదానితో ఒకటి బాగా ముడిపడి వున్నాయి. పశ్చిమ ఆసియాలో చమురును ఉత్పత్తి చేసే దేశాలు ఈ చమురు సామ్రాజ్యవాద దోపిడికి ప్రత్యక్షంగా గురి అవుతున్నాయి. చమురు కొరతగలదని ప్రకటించబడిన భారత దేశమూ ఇతర వర్ధమాన దేశాలూ పరోక్షంగా గురి అవుతున్నాయి. చమురు నిక్షేపాలను కనుగొనడంలో సహాయంచేసి దేశంలో దొరికే ముడి చమురును ప్రాసెస్‌చేసే చమురు శుద్ధి కర్మాగారాలను నెలకొల్పడానికి సోవియట్ యూనియన్ ముందుకు వచ్చిన తరువాతనే భారతదేశం విదేశీ చమురు కంపెనీల ఒత్తిడికి తట్టుకోగలిగింది. అయినప్పటికీ ఈ ఒత్తిడి ఇంకా కొనసాగుతూనే వుంది. చమురు విషయంలో దేశపు అవసరాలను తీర్చగలిగినంత పెద్ద ప్రభుత్వ రంగం ఇప్పుడు ఏర్పడింది గనుక భారత ప్రభుత్వం చమురు కంపెనీలమీద తన షరతులు పెట్టగలుగుతోంది. సోవియట్ సహాయం లేనిదే విదేశీ చమురు కంపెనీలకు పోటీగా భారత దేశం తన జాతీయ చమురు పరిశ్రమను నెలకొల్పుకోడం ఎంతో కష్టమైపోయేదనడంలో సందేహం లేదు.

ఇతర ముఖ్య రంగాలు

కొత్త పరిశ్రమలను నెలకొల్పి తద్వారా విదేశీ వస్తువులపై ఆధారపడటాన్ని తగ్గించడంలో భారత దేశానికి సోవియట్ సహాయం తోడ్పడిన ఇతర ముఖ్య రంగాలు ఔషధాలు, విద్యుదుత్పత్తి, విద్యుత్ పరికరాలు. సాధారణంగా యీ సరకుల సప్లయికి విదేశీ కంపెనీలు పెట్టే షరతులను దృష్టిలో పెట్టుకుంటే ఈ రంగాలలో సోవియట్ సహాయపు ప్రాముఖ్యత అర్థమవుతుంది. ఈ విషయంలో కూడా విదేశీ సహాయంలాగ కాకుండా సోవియట్ యూనియన్ ఇచ్చే సహాయం తేలిక అయిన షరతులమీద ఇవ్వబడుతోంది, ఆ రుణాలను రూపాయలలోనే భారతీయ సరకులను కొనడం కోసం అప్పు చేసే రూపంలో తీర్చుకోవచ్చు. ఆ విధంగా భారత దేశం తన ఎగుమతులను ఎక్కువ చేసుకోడానికి ఒక సాధనంగా సోవియట్ సహాయాన్ని ఉపయోగించుకోగలదు.

భారత-సోవియట్ సహకారం పరిశ్రమలకు మాత్రమే పరిమితమైలేదు, అది వ్యవసాయ రంగంలో కూడా వుంది. సూరత్‌గఢ్, జెట్సర్ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలూ ఇంకా ఇతర వ్యవసాయ క్షేత్రాలకోసమని ఏర్పడిన ప్రభుత్వ వ్యవసాయక్షేత్ర కార్పొరేషను సోవియట్ సహాయ ఫలితాలే. భారత దేశ ఆర్థికవ్యవస్థకు వ్యవసాయం ఇంకనూ వెన్నెముకగానే వున్నప్పటికీ గనుకనూ, వ్యవసాయ ఉత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించడానికి దేశంఇంకా కృషిచేయవలసివున్నదిగనుకనూ ఈ సహాయానికున్న ప్రాముఖ్యత విదితమే.

1953 లో మొట్టమొదటి వాణిజ్య ఒడంబడిక చేసుకోబడినాటినుండీ ఆ తరువాత రెండు సంవత్సరాల అనంతరం భిలాయ్ ఇనుము, ఉక్కు కర్మాగార నిర్మాణానికి ఒడంబడిక చేసుకున్ననాటినుండీ భారత దేశమూ సోవియట్ యూనియనూ ఇంకా ముందుకు పోయాయి. [illegible] విదేశీ ఆర్థిక సంబంధాలలో స్వల్ప అంగాలుగా వున్న దశనుండి అవి యిప్పుడు ముఖ్యమైన వాణిజ్య భాగస్వాములయాయి. అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలను అన్ని దేశాలకూ లాభదాయకంగా వుండేలాగ మార్చడమనే మహోదాత్త ప్రయత్నంలో మిత్రులయాయి.

ఆగస్టు పదిహేనుకి నా అర్జీ

— కె. వి. శేషాచార్యులు

ఎక్స్పో 70 లో భారత ప్రదర్శన ఎంతమందిని ఆకరించిందనికాదు
గతిలేక భృతిలేక శృతితప్పిన అభాగ్యుల హృదయవీణ లెక్కించు
హిమవన్నగ శిఖరాలను ఎన్నిసార్లు అధిరోహించావనికాదు,
మానవతా మందిరానికి ఎన్ని మెట్లు దూరమౌతున్నావో ఆలోచించు,
మంత్రి పీఠం ఎన్ని సార్లు వరించిందని కాదు,
ఎన్ని కోట్ల పెదవుల నవ్వుల పువ్వులు పుణికేశావో చూడు,
విదేశాలనుండి ఎన్ని గులాబీమొక్కలను తెచ్చినాటామనేదికాదు ప్రశ్న
కాగితపు పూల వ్యామోహంలో గరికపువ్వును ఎలా నలిపేసున్నావో
అన్నదే ప్రశ్న,

పురిలో, గిరిలో, వెలిగే విద్యుద్దీపాలు కాదు
ప్రతి ఎదలో పెరిగే చీకటి గోడలు చూడు
ఆకాశవాణి వినిపించే వేణుగానాలు కాదు
పీడిత, తాడిత, జనతా హాహాకారాలు విను
కళా భారతిలో మాలిని నృత్య ప్రదర్శనలు కావు
స్వార్థ జ్యోతులు వెలిగించి నగ్నంగా నర్తించేదానవతా సుందరినికను,
స్వాతంత్ర్యగీతులు కాదు నేడు పాడాల్సింది
ఆత్మ స్వేచ్ఛపు బాటలు చూడాల్సింది
గత కీర్తులు కాదు నేడు వల్లించాల్సింది
ఆత్మోన్నతి తీరాలకు నౌకను మళ్ళించాల్సింది
తోటలో గులాబీ వాడకుండా జాగ్రత్తపడు
గూటిలో దీపం మలగకుండా త్వరపడు,



ప్రతివారు చూడదగ్గ చక్కని చిత్రం!
Rama Rao
బి.యస్.మూవీస్
పచ్చని సంసారం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి.లక్ష్మీదీపక్
నిర్మాత: బి.నారాయణ
సంగీతం: ఎస్.పి.కోదండపాణి
ఫోటోగ్రఫీ: యస్.వెంకటరత్నం
లక్ష్మీఫిలింస్
LAKSHMI

జి ప్సీ

జిల్లా డీలర్లు:
ప్రసాద్ ట్రేడింగ్
కార్పొరేషన్
స్టేషన్ రోడ్ గుంటూరు-1

సులభ వాయిదాలపై రేడియోలు
లభించును

సామాన్యుడి డైరీ

- యన్నార్

విహా భాషలో చెప్పే....

ఇవ్వాళ గుంటూరులో పాత మిత్రుడు విశ్వం కనబడ్డాడు, వాడి వాలకంచూసి విస్తుపోయాను. విశ్వం కాలేజీలో నాలుగేళ్లు నా జతనే చదివాడు. వాడప్పటికే ప్రపంచంలోని చాలామంది ఫిలాసఫర్స్‌ని చదివాడు. సాహిత్యం సరేసరి. దేవుడు-దయ్యం పేరెత్తితే మండిపడేవాడు. చాదస్తపు భావాలు కొసేసినా వాడి వంట్లో వుండేవికావు. మొత్తానికి మా అందరికీ వాడు ఆదర్శప్రాయుడుగా బతికేవాడు: ఆలోచనల్లోనూ, ఆచరణలోనూకూడా.

ఇవ్వాళ వాడివాలకంచూసి నాకాశ్చర్యం వేసింది బెత్తెడు అంచు ఖద్దరు దోవతి, భుజంమీద కండువా, అప్పుడే పూజచేసి వచ్చినవాడిలా నుదుట కుంకుమబొట్టు-వాడి వాలకంచూసి "ఏమిటీ అవతారం"? అన్నాను.

"నుదుట ఎందుకాబొట్టు? రోతపుట్టించడం లేదూ? నువ్వునిజంగా పూజాగ్రటా చేస్తున్నావురా"? అన్నాను.

వాడు నవ్వి "నువ్వలా నమ్ముతున్నావా?" అన్నాడు.

"పిచ్చివాలకంచూస్తే నమ్మక తప్పదుగా" అన్నాను.

"పట్టి హంబగ్-లోకంకోసం ఈ అవతారమెత్తాను. ఇలా కాస్త సంసార పక్షంగా చాదస్తంగా కనబడితేతప్ప ఏ తలమాసినోడూ అప్పు లివ్వడు. అప్పులు పుట్టకపోతే మన వ్యాపారం సాగదు. అందుకని ఇలా తయారయ్యాను. ఒక్కమాటలో-అదీ మీ పరిభాషలో చెప్పమంటే నేనో హిపోక్రైట్‌ని." అన్నాడు వాడు నవ్వుతూ.

జీవితం లోంచి

పని చేసే రోజుల్లో సెలవు రోజు ఎప్పుడొస్తుందా అని అలమటిస్తుంది మనసు. తీరా ఆ సెలవు రోజు వచ్చాక దీన్ని ఎట్లా నెట్టడమా అనిపిస్తుంది. ఇవ్వాళ ఆఫ్. నగరంతా ఏమీ తోచుపోక, యువకవులు రాసిన 'యుగసంగీతం' పట్టాను కాసేపు. అంతా చదవలేదుకానీ నేను చదివిన గేయం మాత్రం బాగుంది. ఆ గేయంలో ఈ క్రింది పంక్తులు మరీ బాగున్నాయి.

"నీ అయ్యాకవంచేత వేలిముద్రవేయించి, ఆస్తంతా సొంతం చేసుకుని నీవు మోసం చేసిన నీ తమ్ముడి మనో కాంతారంలో రగుల్తున్న దావానంలావుంది. ఏమిటి బాబూ ఏమిటది? నీయింటి ముంగిట కాంపౌండులో ఎర్రపూల పారెయిఫెర్స్" ఇందులో మంచి ఇమేజరీ వుంది, వ్యక్తీకరణ ఇంకొంచెం కవితాత్మకంగావుంటే బాగుండు, అన్నిటికంటె నన్ను ముగ్ధుణ్ణి చేసింది. ఈ ఇమేజరీ వెనకవున్న జీవితం, ఆ జీవితాన్ని నడిపిస్తున్న ఆస్తి-ఆ ఆస్తి అనే డ్రైవింగ్ ఫోర్స్ క్రిందపడి నలిగి నాశనమైపోతున్న మానవత్వం.

ప్రైవేటు ఆస్తి-దాని దుష్పరిణామంపట్ల కవికి సరైన అవగాహన లేకుండా ఈ గీతలు వెలువడేవి కావనుకుంటా.

అచ్చులో చూస్తే

ఉదయం రావు అదే మాట అన్నాడు. నాకు బాగా జ్ఞాపకం. 1960 నుంచి నన్ను చూసి చాలామంది చాలా దారుణంగా వ్యాఖ్యానిస్తున్నారు, "ఏంటది ఎప్పుడూ ఇలా సీరియస్‌గా మోర్బిడ్‌గా వుంటావు" అన్నవాళ్ళు. బాగా దగ్గరవున్న స్నేహితుల్లో 'ఏంటి నువ్వు నీ మొహమూ, నీ మొహం చూస్తే మాకువున్న ఉత్సాహం, ఆనందం కూడా జారిపోతాయి, ఎప్పుడూ అలా ఏడుపుమొహంతో వుండకపోతే కాస్త జాలీగా, ఖుషీగా వుండ్రాదూ?"అన్న వాళ్ల లెక్కలేదు.

నిజమే కొందరు ఎప్పుడూ చిరునవ్వు నవ్వుతూ, హాయిగా తుళ్ళుతూ, తూలుతూ వుంటారు. హెచ్చరిస్తే చాలు ఎగిరిపడుతుంది కొందరి మొహాల్లో నవ్వు. వంకరిస్తే చాలు ఎరవప్పు తొక్కుతుంది చిరునవ్వు కొందరి మొహాలపైన. నా మొహానికితోడు నా డ్రెస్సొకటి. ఈ డ్రెస్సు మార్చి మంచి పాంట్లు, స్లాకులు కుట్టించాలి. ఆ డ్రెస్సు ప్రభావం వల్లనైనా నా మొహంలోని 'వికారం' కాస్త తగ్గుతుందనుకుంటా. నాకీ వూహ ఎందుకొస్తున్న దంటే-వార్తలు రాసేప్పుడు రోజూ చూస్తున్నాను, ప్రెస్‌కు పంపడానికి ముందు నా వార్త రచన చదువుకుంటే నాకే పరమ అసహ్యంగా, రోతగా కనపడుతుంది. చిత్రమేమిటంటే ఆ వెధవ రాతలే ఆ సాయంత్రానికల్లా అచ్చులో కనబడితే అదో అందంగా వుంటుంది. ఈ నిజానికి రచనకు అచ్చు-ఆడోళ్ళకు మేకప్ లాంటిది. ఎంత భండారపు రచన అయినా అచ్చు పడ్డాక బాగున్నట్లే వుంటుంది. ఆ రచననే ప్రాత ప్రతిలో చూస్తే అసహ్యమవుతుంది.

చిత్తశుద్ధి చేకూరుగాక!

"భూపోరాటం మీద కవితా గోష్ఠి జరుపుతున్నారు. మీరోగేయం రాయాలండీ" అన్నాడో మిత్రుడు ఇవ్వాళ.

మిత్రుడు భూపోరాటం పేరెత్తగానే వళ్ళు భగ్గుమండింది. మిత్రుడుమీదకాదు, భూపోరాటంమీదకాదు. భూపోరాటంమీద ఈ మధ్యన ఓ తెలుగు దినపత్రిక రాసినసంపాదకీయం జ్ఞాపకానికొచ్చి వళ్లుభగ్గున మండింది. బూర్జువా జర్నలిస్టు భూ ఆక్రమణ పోరాటాన్ని గూర్చి అవాకులూ చెవాకులూ రాసి ఆఖరున 'రాజకీయ పక్షమైనంత మాత్రాన ఎవ్వరికీ తానొక న్యాయకర్తగా అయినట్లు ప్రవర్తించే అధికారం వుండదు" అనిముక్తాయించాడు. మరి రాజకీయాలను దుయ్యబట్టే అధికారం ఇతగాడి కెవరిచ్చారో? లోకంలో జరిగే అన్నిసంఘటనలపైనా, విషయాలపైనా పోరాటాలపైనా సెల్ఫ్‌స్టైల్డ్ జడ్జిగా తీర్పుఇచ్చే అధికారం ఒక సంపాదకుడికుంటే, లోకంలో జరిగే అన్యాయాలను, అక్రమాలను ఎదుర్కొని, పోరాడే అధికారం రాజకీయపక్షానికి వుంటుందన్న జ్ఞానం ఈజర్నలిస్టుకుండదా? వుంటుంది. మరెందుకలా వాగుతున్నాడంటే-ఏం లేదు. 'ఇయాగో' (ఒథెల్లోలో ఒక పాత్ర)కు లేనిదల్లా మంచితన మొక్కటే అన్నట్లు, ఈయనకు లేనిదల్లా చిత్తశుద్ధి ఒక్కటే. అందుకని నా దొకటే ప్రార్థన. ఆ జర్నలిస్టుకు చిత్తశుద్ధి చేకూరుగాక!

మంచి కితాబు లాగే వుంది

రేపు స్వాతంత్ర్య దినం. ఆగస్టు 15 అంటే భారత స్వాతంత్ర్య దినం జ్ఞాపకం వస్తుంది. స్వాతంత్ర్యం అంటే 'అవశ్యకతను గుర్తించడమే స్వాతంత్ర్యం లేక స్వేచ్ఛ' అన్న నిర్వచనం గుర్తొస్తుంది.

బ్రిటీషు పరిపాలనలో మనది అన్నివిధాలా దాస్యంబ్రతుకే. ఆ దుర్భర దాస్యాన్ని అవశ్యం తొలగించుకోవలసిన ఆవశ్యకతని గుర్తించాం గనకనే స్వాతంత్ర్యం లభించింది. తరువాత అన్ని రంగాల్లోనూ దేశం ముందుకు పోతుందన్నమాట నిజమే. అయితే ఇప్పుడు అవశ్యం గుర్తించవలసిన ఆవశ్యకతలు లేవా? అంటే బోలెడు వున్నాయి. దేశంలో చాలామంది ముప్పూటలా తిండి తినటంలేదు. కొన్ని కోట్లమంది అడుక్కు తింటున్నారు. ఇంకెంతోమందికి చదవడానికి అవకాశాల్లేవు. కొన్ని కోట్ల మంది పట్టభద్రులు ఉద్యోగాల్లేక ఉసూరుమంటున్నారు. దున్నేవాడికి భూమి లేదు. పని చేయగలిగి వాడికి పని దొరకడంలేదు. కొంతమంది మేధావులు కలాలను మదుపబెట్టుకున్నారు. పదిమంది కలిసి పోగుచేసిన సంపదను ఎవడో ఒకడే మెక్కుతున్నాడు. సమాజంలో దినదినానికి ముదిరిపోతున్న ఇన్ని జాడ్యాలను తొలగించుకోవలసిన అవశ్యకతను మనం గుర్తించామా? గుర్తించినట్లు దాఖలా లేవు లేవు. గుర్తించే వుంటే వాటిని తొలగించుకొనే వుందుము. కాబట్టి 'అవశ్యకతను గుర్తించడమే స్వేచ్ఛలేక స్వాతంత్ర్యం' అనే నిర్వచనానికి మనం బొత్తిగా అన్యాయం చేస్తున్నామనిపిస్తుంది.

ఇదే మాట మొన్న ఓ మిత్రుడితో అంటే 'నీ వన్నీ కమ్యూనిస్టు కూతలు కాదూ' అన్నాడు. ఇదేం చిత్రమో కానీ, ప్రభుత్వాన్ని విమర్శిస్తే చాలు కమ్యూనిస్టు అంటారు. అన్యాయం జరుగుతోందన్రా అంటే అడుగో కమ్యూనిస్టు అంటారు. అక్రమాల్ని, అన్యాయాల్ని, అసంగతాల్ని ఖండించే వేదాల వాడు కమ్యూనిస్టే అంటారు. భూమికోసం, భుక్తికోసం పోరాడండ్రా అంటే చాలు అదిగో కమ్యూనిస్టు వినాదాలు అంటారు. చూడగా, చూడగా ఈ "కమ్యూనిస్టు" అన్నది మంచి కితాబులాగే వుంది.

అగ్గి రేగింది

— సోమసుందర్

అడ్డగూడూరులో అగ్గి రేగిందంట
మోడులూ బీడులూ కాల్చివేస్తోందంట
మనిషి పొత్తెరుగకే ముండమోసిన నేల
వేల పూలెత్తి పులకించి నవ్విందంట....
అడ్డగూడూరులో అగ్గి రేగిందంట!
ప్రజల పీరుడు బద్ధమురికాడు రణములో
అకుట్ల అసమానతల కూల్చలేచాడు
బంజరకై కదలి సన్న రైతాంగమే
జయభేరి మోగించి వీరాంగమేసింది....
అడ్డగూడూరులో అగ్గి రేగిందంట!
ఆసేతు హిమగిరీ పర్యంత భూతలము
నరునితో యేర్పడిన విరహాగ్ని నార్పగా
లేచింది నవలెత్తి, వీచింది చేతనము
ఒక నవోత్తేజ కీలామాల ఉరికింది....
అడ్డగూడూరులో అగ్గి రేగిందంట!
కోటీశ్వరుల ఇనుప పాదాల క్రిందపడి
జవ చచ్చి పడివున్న వేలాది యెకరాలు
దేశ దారిద్ర్యాన్ని అణవగా లేచాయి
ఒక ప్రజోద్యమ జీవ చేతనము వీచాయి....
అడ్డగూడూరులో అగ్గి రేగిందంట!
ఈ విశాలావనీ ఆంధ్ర భూతలమంత
ఆక్రమించండిరా రైతులూ కూలీలు
అందరూ గోలేటి జలము స్వార్థపు నీడ
పులియబెట్టినవాడు పురుషోత్తముడు కాడు....
అడ్డగూడూరులో అగ్గి రేగిందంట!
'ఆరారు' 'పీటీ'లు కే ఏలు - కే డీలు
రెండు నాల్కల గండు నాగులై మురిశారు,
వేలాది హెక్టార్ల బీడు చీడల దుల్ప
లేవండిరా యింక, వీచండి పెనుగాలి....
అడ్డగూడూరులో అగ్గి రేగిందంట!

Hindustan Thermal Urn.
హిందుస్తాన్ (మెటల్) థెర్మల్ క్యానులు
★ ఎక్కువ మొత్తం కాఫీ, టీ, కూల్ డ్రింక్స్‌లను నిలవచేయడానికి ఉత్తమ సాధనం
★ రైల్వే, ఫ్యాక్టరీ కాంటీనులు, హోటల్సు, హాస్పిటల్సు మా హిందుస్థాన్ థెర్మల్ ఉరన్‌లను సంతృప్తిగా వాడుతున్నాయి.
చేయువారు: షా నథ్‌మల్ కుశాల్‌రాజ్ అండ్ కో
స్టెయిన్‌లెస్ స్టీలు వ్యాపారస్తులు
గుండువారి వీధి—రాజమండ్రి Phone: 1048
GUARANTEED STAINLESS STEEL SNK

Rajesh
స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు
Idli Stand & Milk Cookers
రాజేష్ ఇడ్లీ స్టాండులు 8 నుండి 24 ఇడ్లీల వరకు
మిల్కు కుక్కర్లు 1 నుండి 3 లీటర్ల వరకు
అనుభవజ్ఞులైన కుటుంబీకులందరు కొని ఉపయోగిస్తున్నారు
కారణం అవి మన్నిక గలవని, గట్టివనీను
వ్యాపార వివరాలకు:
షా పారస్‌మల్ కుశాల్‌రాజ్
స్టెయిన్‌లెస్ స్టీలు సామగ్రి హోల్‌సేల్ డీలర్స్
9—27—28 గుండువారి వీధి — రాజమండ్రి-1

డాక్టరుగా ఉండండి!
పోస్టు ద్వారా హోమియోపతి చదివి M. D. H డిప్లొమా పొందండి.
ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.
HIND HOMEOPATHIC COLLEGE
(V.A.) Sonepat (Haryana)

స్వాతంత్ర్యదిన అభినందనలు:
పి. వి. రాజన్ & కో
REGD TRADE MARK
శ్రేష్ఠమైన మద్రాసు నశ్యం & ఆర్. ఎస్. సుగంధ ముక్కుపొడి తయారు చేయువారు,
ఆరకోణం(N.A. Dt) & మద్రాసు-1.
SWASTIK

రాజు చెప్పుచున్నాడు సత్యమును తెలిసికొండి
డబ్బు మీ విషయములో కోరుకునేదేమి?
ఉచిత గృహ విద్యా వశనముకొరకు ఈ క్రింది విలాసమునకు వ్రాయండి ఆంగ్లములోను దొరకును.
H. S. D.
P. O. Box 5036, BANGALORE-1.

పండుగలకు, శుభకార్యములకు
మనోహరమైన డిజైనులలో!

నాణ్యమైన
కంచి, ధర్మవరం
బెంగుళూర్, బెనారస్
పట్టు-చీరెలు

టెరివిన్స్, ఉలన్సు, సిల్కులకు,
లక్ష్మీ జనరల్ స్టోర్స్
గవర్నరుపేట . విజయవాడ-2

గ్రామ్స్: శిల్పా
ఫోన్స్.
3467, 7052

పొగాకు బ్యారను పొయ్యిలు వాని విభాగములు
అసమాన నైపుణ్యము గలవి



పనితనమునకు, మన్నికకు ప్రసిద్ధి నొందిన
మా పొగాకు బ్యారన్ పొయ్యిలు వాడి
ఎక్కువ ప్రతిఫలము పొందండి
శ్రీ కృష్ణాశ్రమము హరిజన పారిశ్రామిక
పాఠశాల, గుంటూరు-4 (ఎ. పి.)
ఫోను : 20881

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్యదినోత్సవ
శుభాకాంక్షల నందజేస్తున్నాం.



రవంత
వ్యవధికి,
పర్యావలోచనకు
ఇది సమయం...

ఈనాడు, మాకు, కాలగతి రవంత వ్యవధిని కలిగించింది — బాగుగా జరిపిన కార్యాచరణ గురించి, ఎక్కువగా స్థాపించబడిన బ్రాంచీల గురించి, విస్తారంగా వ్యాప్తమైయున్న ఈ దేశం పొడుగునా ఎక్కువ జనులకు జరిపిన సేవ గురించి...మేము కొంచెం వ్యవధిగొని, పర్యాలోచన చేసి, యోచించవలసి యున్నది. కార్యాచరణ జరుపని కొరకు ఏమున్నదో దాన్ని గురించికూడా ఆలోచించవలసి యున్నది. ఇంక కాలం గడిచి పోతుంటుంది. మరి దాంతో పాటు మేమున్నా రాబోవు సంవత్సరాల్లో మీకు సేవ చేసే నిమిత్తం సంసిద్ధులమై ముందంజ వేస్తుంటాము.

స్టేట్ బ్యాంక్
మిక్కిలి చిన్న వారికి సేవజేసే మిక్కిలి పెద్ద బ్యాంక్
AIYARS.S.68 TL

పీడిత ప్రజల ప్రగతి కోసమే మన రచన - మన తపన

రచయితల సంఘ కార్యదర్శి నివేదికకీ, ఓ ఆఫీసు కార్యదర్శి నివేదికకీ పొందూ పోలికా ఉండదు. ఎన్ని సమావేశాలు ఎక్కడెక్కడ జరిగాయి? ఆ సమావేశాల్లో ఎన్ని ప్రసంగవ్యాసాలు, ఏ యే అంశాల పైన పఠించబడ్డాయి? ఎన్ని విలాసయాత్రలు ఎప్పుడెప్పుడు ఏర్పాటు చెయ్యబడ్డాయి? ఎన్ని రీములకు కాగితాలు ఏ విధంగా నలుపు చెయ్యబడ్డాయి? ఉపయోగకరమైన యిటువంటి సమాచార సేకరణ చెయ్యవలసిన వారు గణాంక ప్రియులైన చరిత్రకారులు, పరిశోధకులు, కంప్యూటర్లు, నా కన్నువులూను. నేనిక్కడ చెప్పగలిగినదల్లా ఒకటే విషయం. 1953 లో నేను అభ్యుదయ రచయితలసంఘ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడినప్పుడు, అప్పటికి ప్రధాన కార్యదర్శిగావున్న డాక్టర్ రామ్ విలాస్ శర్మగారిని సంఘానికి సంబంధించిన కాగితాలూ, నిధులూ యిమ్మని అడిగా, ఆయననాకు అప్పగించినదల్లా ఒక్క పెన్సిలుముక్క మాత్రమే! గత పన్నెండేళ్ళ కాలంలోనూ నావద్ద వున్న మహాభాగ్యమల్లా ఆ పెన్సిల్‌ముక్క మాత్రమే! మీరింది యీ నాడు, ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడే మిత్రునికి నేను అప్పగించబోయే ఆస్తిపాస్తులు కూడా ఆ పెన్సిలుముక్క మాత్రమే!

కొందరు మిత్రులు నే విన్నదు చెప్పిన విషయాన్ని పొరపాటుగా అర్థం చేసుకోగలరు కాబట్టి, యీ విషయంలో నేను కొంత వివరణ యిస్తాను. నా కున్న ఆస్తిపాస్తుల్లో కెల్ల పెన్సిలుముక్క అతి విలువైనదని నేను పునరుద్ఘాటిస్తున్నాను. నిజానికి, ఏ రచయితకైనా పెన్సిలో, పెన్నోకన్న వేరే యేం కావాలి? ఈ కలంతోను, పెన్సిలుతోనే మనం పట్టుదలగాపోరాడి, అనేక పోరాటాల్లో విజయం సాధించాం.

మన దెన్నడూ ఎయిర్ కండిషన్డు సాహిత్యం కాదు

ఆదిలో మనం మన సంఘాన్ని స్థాపించుకున్నప్పుడు, మనకు నిధుల్లేవు, ఫైళ్లులేవు, కార్యాలయం లేదు, స్టెనో గ్రాఫర్ లేదు, డిక్టాఫోను లేదు. అవేమీ లేకుండానే, చేతిలో ఒక్క కలంతోనే, మన ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవన చరిత్రలో ఒకమహత్తర ప్రకరణాన్ని మనంచేర్చాం. చాయ్‌ఖానాల్లో, మసీదుల్లో, చీకటి గుయ్యారంలాంటి గుహలావున్నగదుల్లో, ఇక్కిపోయేమురికి గుడిసెల్లో సమావేశాలు జరిపి, చర్చలు సాగించాం, కొల్లలుగా రాశాం, గొప్పగా రాశాం. ఒక్కొక్కమారు ఏ ఊరేగింపులోనో పోతున్నప్పుడొక గేయం మనోవీధిలో తళుక్కుమంది, కార్మిక సమావేశాల్లో చిన్న కథలకు యితివృత్తం స్ఫురించింది. ఏ పోలీసు నిర్బంధంలో ఉన్నప్పుడో ప్రజలను ఉర్రూతలూగించగల గేయం ఉద్భవించింది. ఇదే మన సంప్రదాయం. మనం జన్మించినదిలా, పోషింపబడినదిలా, బలం పుంజుకున్నదిలా - రపు అవమానించిన బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా మహత్తర పోరాటం జరిపినదికూడా యిదే పద్ధతిలో. అభ్యుదయ సాహిత్యమెన్నడూ "ఎయిర్ కండిషన్డు" సాహిత్యంగా లేదు. అది ఎప్పుడూ కూడా జనసామాన్యంలో జన వంతాల్లో, జనరంజకంగా, వారి అడుగు వేసుకుంటూ నడిచింది. ప్రజలకు దూరంగా పోయినప్పుడే మనం బలహీన పడుతాం. [illegible]. మన రచనల్లో నవనవోన్మేష లక్షణం లోపిస్తుంది మనకుచెడ్డరోజులు దాపురిస్తాయి. మనశక్తులను తిరిగి కూడగట్టుకొనేందుకుగాను సమావేశమైన సందర్భంగా, యీ నాడు మనమొక్కమారు మన ప్రారంభ దినాలను సింహావలోకనం చేసుకోవడం అవసరం.

* * *

1947 లో జరిగిన పొరపాటేమిటి? ఆరోజులు తలచుకుంటే నాకిప్పటికీ ఆశ్చర్యంగా ఉంటూ ఉంటుంది. ఆ వేళ హిమాలయ పర్యంతం అభ్యుదయ రచయితల మహోద్యమం పరివ్యాపించింది. అభ్యుదయ గేయాలు కేరళనుండి కాశ్మీరుదాకా మార్మోగాయి. అభ్యుదయోద్యమ మహా విజయాలు చూసి శత్రువులు సైతం అయిష్టంగానే అయినా ఓహో అనవలసిన పరిస్థితిలో పడ్డారు. అటువంటి పరిస్థితిలో, అది 1947 లో అంత ఆకస్మికంగా ఆగిపోవడం ఎందుకు సంభవించింది? ఎక్కడ ఏ పొరపాటు జరిగింది? మన దేశపు సాంస్కృతిక వాతావరణాన్నే పూర్తిగా మార్చివేసిన ఆనాటి సాంఘికార్థిక అంశాలను, భవిష్యత్తులో అభ్యుదయ రచయితల ఉద్యమాన్ని పునరుజ్జీవం చెయ్యాలంటే విశ్లేషించుకొనడం అవసరం.

గతచరిత్ర సింహావలోకనం

1940 దశాబ్దం మొత్తంలో నేమి, మన ఉద్యమారంభదినాలనుండి కూడా, భారత దేశమంతా ఒకటేనన్న ప్రాతిపదికపై మనం పనిచేశాం. మన దేశంలో వేర్వేరు మతాలు, కులాలు, తెగలు, భాషలు, జాతులు ఉన్నాయి. అయితే ఈభిన్నత్వంలో ఒకవిధమైనఏకత్వం ఉంది. భారతీయాత్మ, భారతీయ హృదయం శతాబ్దాల తరబడిగా ఒక్కటిగా ఉంది. రాజ్యాలు ఉద్భవించాయి, కూలిపోయాయి, అనేక తిరుగుబాట్లు జరిగాయి, విదేశీ దండయాత్రలు మన దేశాన్ని పైకొన్నాయి. ఎన్ని మార్పులు సంభవించినాకూడా భారతీయుల వ్యక్తిత్వం –'భారతీయత' మాత్రం ఎన్నడూ చెక్కు చెదర లేదు.

మన దేశంలోని ఒక రాజ్యం నుండి మరొక రాజ్యానికి ఏ ప్యాస్‌పోర్టు అవసరం లేకుండానే వెళ్ళగలిగాం. దేశంలో ఏ మూలకైనా వెళ్ళగలిగాం. మన దేశంలో ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పరచుకోగలిగాం. దక్షిణాదినో, ఉత్తరాదినో ప్రారంభమైన ఏ సాంస్కృతికోద్యమమైనా త్వరలోనే దాని ఎల్లలు దాటి, దేశమంతటా అల్లుకునేది. ఎన్ని వైవిధ్యాలు, వైరుధ్యాలున్నా, వేర్వేరు రాజకీయ వ్యవస్థలున్నా కూడా భారతదేశస్వరూపం మటుకు, మన సాంస్కృతిక చైతన్యంలో, ఒక్కటిగానే భాసించేది. అలాంటిది భారతదేశ విభజన జరగడంతో, మరుక్షణమే యీ సమైక్య స్వరూపం వికలమై, రెండు ముక్కలైంది. అదొక ఆఘాతం - ఎగుడు దిగుళ్ళతో కూడిన మన దేశ సుదీర్ఘ చరిత్రలో దీనికి సాటివచ్చే సంఘటన మరొకటిలేదు. ప్రళయ సదృశమైన భూకంపంలా అది సారస్వత, సాంస్కృతిక ఉద్యమాలన్నింటినీ కుదిపివేసింది.

దేశ విభజన దుష్ఫలితాలు

దేశ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమంలో అగ్రశ్రేణిలో వున్న మన అభ్యుదయ రచయితల ఉద్యమంపై ఈ సంఘటన ప్రభావం మరింత తీవ్రంగా పడింది. దేశ విభజనకు ముందు ఉత్తరాన మన ఉద్యమం చాలా బలంగా ఉంది. అటువంటిది, విభజనతో అది అకస్మాత్తుగా రెండు చెక్కలై సగమిటు వచ్చింది, సగమటు పోయింది, యీ రెండింటికీ మధ్య పెద్దఅడ్డుగోడ లేచింది. అభ్యుదయ భావాలు చాలా బలీయంగా నాడు కొన్న బెంగాలీ భాష విషయంలోకూడా యిదే జరిగింది. బెంగాలీ జాతి అకస్మాత్తుగా రెండు ముక్కలైంది. ఆనాటి ఆఘాతం నుండి సున్నిత మనస్కులయిన బెంగాలీలు యీ నాటికీ పూర్తిగా కోలుకో లేదంటే అతిశయోక్తి కాదేమో. పంజాబీ భాష కూడా యిదే దౌర్భాగ్యానికి గురైంది. విభజనానంతరం చెలరేగిన మత కల్లోలంలో మన కామ్రేడ్లు కొందరు అసువులు కోల్పోయారు. ఒక్కొక్కసారి నాకు అనిపిస్తూ ఉంటుంది. తొందరపడి దేశవిభజనకు మన మెందుకంగీకరించామా అని! అల్జీరియాలో లాగా మనం కూడా కొంతకాలం ఓపిక పట్టి మన దేశ సమైక్యతను కాపాడుకొని ఉండాల్సిందేమో!

* * *

రచయిత ఎప్పుడూ జీవిత సత్యాలతోనే సరిపెట్టుకోడు. ప్రజల అంతరాంతరాల్లోని ఆవేశాలతోను, భావ శకలాలతోను అతను కుస్తీపట్లు పడుతుంటాడు. ఆ ప్రాతిపదిక దృష్ట్యా పరిశీలించినప్పుడు విభజనకు

శ్రీ కిషన్ చందర్

సరిగాముందు ప్రజలమనసుల్లో [illegible], కరిగినకలలు, చెరిగినలక్ష్యాలుచోటుచేసుకున్నాయని చెప్పవచ్చు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల మన భావాలు - సగం సంతోషంతో, సగం విచారంతో - కలగాపులగంగా ఉన్నాయి.

స్వాతంత్ర్యం పొందినందుకు సంతోషం, విభజన జరిగినందుకు విషాదం, భారత ఉపఖండంలోని రెండు తునకల్లోనూకూడా మనం ఆశించిన, కలగన్న జాతీయ సంస్కృతి కుసుమించలేదు. ఇది మనకి మరొక ఆఘాతం, ఆటు తర్వాత తెలంగాణా ఉద్యమం భగ్నం కావడం. ఇది మనకు తగిలిన దెబ్బలన్నింటిలోనూ పెద్ద దెబ్బ. మన కలలు కరిగి పోయాయి. మన ఎదల్లోని ఆశాకిరణం ఆరిపోయింది. మన మనస్సులను గాఢతిమిరం ఆవరించింది. ఎప్పుడైతే తెలంగాణా రైతుల వీరోచిత పోరాటం ఆగిపోయిందో, మనలోమనకు కీచులాటలు ప్రారంభమయాయి. మనచేతుల్లో లేని విషయాలను తీసుకొని పరస్పర నిందారోపణలు ప్రారంభమయాయి. బహిష్కరణ దశ అది, అయిన వారినీ కాని వారినీ కూడా దూరం చేసుకున్న ఫలితంగా తర్వాత అనేక సంవత్సరాలపాటు మన ఉద్యమం ఛిన్నాభిన్నమై పోయింది.

మన ఉద్యమంలోని చేవ

ఇటువంటి వినాశనకరమైన ప్రమాదాలు ఎదురై యుంటే, మరో ఉద్యమం మరో ఉద్యమం అయ్యుంటే సమూలంగా శాశ్వతంగా నాశనమైపోయి ఉండేది. మన ఉద్యమం అలాకాక యీనాటికీ బ్రతికి ఉంది, నెమ్మదిగా పునరుజ్జీవం పొందుతున్నదంటే, అందుకు మన ఉద్యమంలోని చేవయే కారణం. ఆ కష్ట కాలంలో మనం ఉపయోగకరమైన అనేక పాఠాలు నేర్చుకొన్నాం. 1930 దశాబ్దం చివర, 1940 దశాబ్దమంతట్లోనూమిసమిసలాడే యవ్వనంలో ఉన్న మనం 'విప్లవం' అనే పదంతో ఆటలాడు తూండే వాళ్ళం. అయితే తీవ్ర క్రమంలో మనకు తగిలిన దెబ్బలతో, ఆటు పోట్లతో, మనలోని స్వాప్నికత పైదొలగి, వాస్తవిక దృష్టి చోటు చేసుకుంది. మన రచనలలో గొప్ప మార్పు వచ్చింది. దానిలో వివాదాలు, వదికి మాలిన అనుభూతులు తగ్గి, సహజత్వం, సూటిదనం పెరిగాయి. వచనపద్యం ప్రాముఖ్యం లోకివచ్చింది, సులలితవిరాగాలూ, లయాలూ మరుగునపడి, సరళమైనరాగాలు, లయాలు, తాళాలు రంగంలోకి వచ్చాయి. మారిన పరిస్థితుల్లో మన సృజనాత్మకశక్తులు వాస్తవికతను, స్థాయినీ, పరిణతినీ సంతరించుకున్నాయి. సంవత్సరాల తరబడిగా స్తబ్దంగా ఉండిపోయిన మన ఉద్యమ నిర్మాణకాల యిప్పుడిప్పుడే మరల కోలుకుంటోంది. అందుకు ప్రత్యక్ష నిదర్శనమే నేటి మన యీ మహాసభ.

* * *

పోతే, భవిష్యత్తు సంగతేమిటి? భారత దేశ సమైక్యత విచ్ఛిన్నమవుతున్న విషయం నేను ముందే చెప్పాను. ఆ విచ్ఛిన్నం యీనాటికీ కొనసాగుతూనేవుంది. పైగాయీనాటది ఆదుర్దా కలిగించే స్థాయికి చేరుకుంది. భారత దేశ స్వరూపం మన కళ్ళముందరే వికలమైపోతోంది. అది ముక్కలు చెందిన విస్తరిలా చీలికలు పీలికలవుతోంది. అందులో ప్రతి ఒక ముక్కా దాదాపు సంపూర్ణ స్వాతంత్ర్య ప్రతిపత్తిని డిమాండు చేస్తోంది.

భాషా, ప్రాంత, కుల, మత వివాదాలు

ఎటుచూసినా భాషా వివాదాలు, రాష్ట్రాల మధ్య సరిహద్దు తగాదాలు, పట్నాలకోసం, కడకు పల్లెల కోసం—తామేదో భారతదేశం వెలుపల ఉన్నట్టు, తాము భారతదేశంలో అంతర్భాగం కారన్నట్టు తామేదో ఏదేశ ప్రాంతంలో ఉండి గోడ దోపిడీ చెయ్యబడుతున్నట్టు — భయంకరమైన కీచులాటలు జరుగుతున్నాయి. గోమాతను కాపాడమనే వాడేగాని, దేశ మాతను కాపాడేందుకు ప్రయత్నించే వాడెవడూ కనిపించడం లేదు. మన దేశస్థుల మనస్సుల్లో మూఢాంధ భావాలు గూడుకట్టుకున్నాయి. కులమేమిటి, రాష్ట్రమేమిటన్న అంశానికి యిన్ని-టికన్న ఎక్కువ ప్రాముఖ్యత చేకూరింది. స్థానిక మహానుభావులు ఉక్కు కర్మాగారాలు, ఆనకట్టల సమస్యపై పోరాటాలకు ముందుకు వస్తున్నారు, జాతి ప్రయోజనాలు, ఉమ్మడి సోదర రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు వారి మనస్సులకు పట్టవు. స్వాతంత్ర్యమొచ్చి యిన్నేళ్ళయి పోయినా నేటికీ మన విదేశీపాలకుల భాషలోనే మాట్లాడవలసి వస్తోంది. మీ జాతీయ భాషను మీరు గౌరవించగల స్థితిలో లేకపోవడమే యిందుకు కారణం.

ఈ విచ్ఛిన్నక్రమం ఫలితంగా సహజంగానే రచయితలు, వారి సృజనాత్మక చింతనా క్రమం దెబ్బతిన్నాయి. రచయిత ఎవడికివాడే తానొక ప్రభువు ననుకుంటున్నాడు.

ప్రజలపై అచంచల విశ్వాసం

సాంఘిక బాధ్యతల నతడు తిరస్కరిస్తున్నాడు. తనను తానొక ద్వీపంలాగ, ఓ చిన్న స్వతంత్ర రాజ్యంలాగ అతడు రూపొందాడు. వెనకటి పిల్లజమీందారుల లాగా వారి అహంకారానికికూడా అంతులేకుండా పోయింది. బీహారు, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, అస్సాం వంటి యిరుగు పొరుగు రాష్ట్రాల్లో తనతోటి మానవులు చచ్చిపోతూంటే, అలాంటిరచయితలు ఆకలు అందని పోకను పొందని అర్థం పర్థం లేని భావాలతో అతి వాస్తవిక రచనలకు పూనుకొంటున్నారు. ఇదీ పరిస్థితి. ఈ పరిస్థితుల్లో, భవిష్యత్తులో మన విధాన కార్యక్రమాలెలా ఉండాలన్న అంశాన్ని ప్రతినిధులందరూ క్షుణ్ణంగా చర్చించవలసి ఉంటుంది. పాత పద్ధతి వ్యాఖ్యాకరణ సరిపోకపోవచ్చు. పాత ప్రణాళిక కూడా సరిపోక పోవచ్చు. బహుశా, వెనకటిలా "మానవతా వాదం" అన్న నినాదంపై రచయితలందర్నీ కూడగట్టడం యీనాడు సాధ్యంకాకపోవచ్చు. అస్పష్టము, అవర్ణనీయము, నిర్వచన రహితము, నిష్ఫలము, చప్పు, పుచ్చుదైన మానవతా వాదం - రక్తం పీల్చే పీడకునికీ, పీడితునికీ మధ్య భేదం చూపని మానవతా వాదం - సమాజంలో వర్గాలు, సామాజిక కూటముల అస్తిత్వాన్ని గుర్తించని మానవతా వాదం - ఆధునిక జీవితానికి సంబంధించిన క్లిష్ట సమస్యలకు శాస్త్రీయ పరిష్కారమార్గం చూపజాలని మానవతావాదం-మూతికో కప్పులా సాహిత్య కార్యకలాపాన్నంతటినీ సుషుప్త చైతన్య పరిధికే పరిమితం చేసే మానవతావాదం ప్రస్తుత పరిస్థితులలో పూర్తిగా అసమగ్రమైనదని చెప్పే పొరపాటు కాదనుకుంటాను.

ముగింపుగా నేను చెప్పదలచేదేమంటే, మన మేదిచేసినా కూలంకషంగా చర్చలు జరిపి మహత్తరమైన మన గతానికి అనుగుణంగా, యీ మధ్యకాలంలో మనం చేసిన పొరపాట్లను గుర్తుంచుకొని, భవిష్యత్తులో పొరపాటు పడకుండా జాగ్రత్తలు తీసికొంటూ, పరిణతమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంది. మన ఉద్యమం ఎప్పుడూకూడా సాంఘిక బాధ్యత తెలిసిన ఉద్యమం. గత మూడు దశాబ్దాల కాలంలోనూ సాంస్కృతిక రంగంలో మన ఉద్యమమే మిక్కిలి పెద్దది. ప్రస్తుత క్లిష్ట పరిస్థితి నుండి మనం తప్పకుండా బయటపడతామని నేను విశ్వసిస్తున్నాను. మన కవులేమి, రచయితలేమి ప్రజల పట్ల సదా విశ్వాసం ప్రదర్శించాలి. మనం ఏ ఆలోచనలు, చర్చలు చేసినప్పటికి కూడా అవన్నీ మన ప్రజలలో విశ్వాసాన్ని, ఆశనూ, నూత్న ధృతినీ కలిగించేందుకే తోడ్పడాలని నేను భావిస్తున్నాను.

స్వీకారం

ఇంద్రచాపం
(కవిత)
రుద్రశ్రీ
20 పేజీలు : ఒక రూపాయి.
ఆంధ్ర విశ్వసాహితి
208, న్యూ బోయిగూడ
సికిందరాబాదు - 3.

జాతీయ అంతర్జాతీయ సమీక్షలకు ★
విశాలాంధ్ర
★ రాజకీయ వారపత్రిక_చదవండి!

గ్రామ్స్ : ద్వారక్ లాడ్జి
ఫోన్సు { 884 885 886
మా అభిమానులకు, కష్టమర్లకు
స్వాతంత్ర్య దినోత్సవ అభినందనలు
*
అతిథి మర్యాదకి, శుచికి, శుభ్రతకి, ఆదరణకి
ద్వారక (ఎయిర్ కండిషన్డు)
కాఫీ, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్
కోటగుమ్మం :: రాజమండ్రి-1
మా ద్వారకలో బసచేసి ఆతిధ్యాన్ని పొందినవారు మమ్మల్ని సర్వదా గుర్తుంచు కుంటారు.




నేడే
23 వ రోజు
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు!
స్త్రీలను..పిల్లలను అద్భుతంగా ఆకర్షించిన నాగరాజు అపూర్వ సాహస గాథ!
టైగర్ ప్రొడక్షన్స్
అఖండుడు
దర్శకత్వం: వి. రామచంద్రరావు B.A.(Hons)
నిర్మాతలు: వెలూరి కాంతారావు, పి. ఆర్. కె. ఎస్. హెచ్. హస్సేన్
స్టార్ రిలీజ్
NAVRANG
Geetha

అఖిలాంధ్రప్రజానీకానికి మాస్వాతంత్రదినోత్సవశుభాకాంక్షలు
ఆంధ్రదేశంలో విజయఢంకా మ్రోగిస్తున్న

అగ్గిరాముడు | **బాలనాగమ్మ**

సంసారం
సతీసులోచన
చిన్నారిపాపలు
స్వర్ణమంజరి
అమ్మలక్కలు
శ్రీతిరుపతమ్మకథ
బొబ్బిలియుద్ధం
ఋణానుబంధం

కీలుగుఱ్ఱం
బందరాముడు
కృష్ణలీలలు
మంచిమనసుకుమంచిరోజులు
వారసత్వం
వినాయకచవితి
ముగ్గురువీరులు

మనోహర
అర్థాంగి
దేవాంతకుడు
హరిశ్చంద్ర
అన్నతమ్ముడు
చంద్రరేఖ
అల్లావుద్దీన అద్భుతదీపం
ప్రతిజ్ఞ

వివరములకు
శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్స్
గాంధీనగరం...విజయవాడ-3

TWINKLERS



"బాక్సాఫీసు" వద్ద కొత్త రికార్డులను సృష్టించి
అశేష ఆంధ్రప్రజలను విశేషంగా
ఆకర్షిస్తున్న అత్యుత్తమ చిత్రం.

అన్నాచెల్లెళ్ల అనురాగానికి అపూర్వ రూపకల్పన
ఏవి.ఎమ్.ప్రొడక్షన్స్ సమర్పించు మురుగన్ బ్రదర్స్ వారి

చిట్టిచెల్లెలు

దర్శకత్వం: ఎమ్.కృష్ణన్
సంగీతం: యస్.రాజేశ్వరరావు
రచన: డి.వి.నరసరాజు.బి.ఏ

ఈ చిత్రంలోని
పాటలు
కొలంబియా
రికార్డులతో
వినండి!

AVM PRODUCTIONS

నిర్మాతలు: ఎమ్.మురుగన్, ఎమ్.కుమరన్, ఎమ్.శరవణన్

24 వ స్వాతంత్ర్యదినోత్సవ శుభసందర్భాన
మా ఎగ్జిబిటర్లకు...ప్రేక్షకులకు...అందరికీ శుభాకాంక్షలతో
సమర్పించు మా నూతన హిందీ కలర్ చిత్రాలు!

రాజేష్‌ఖన్నా ముంతాజ్
నటించిన...సిప్పీఫిలిమ్స్
బంధన్ BANDHAN
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

ప్రప్రథమంగా షమ్మీకపూర్
ద్విపాత్రాభినయం!

పంకజ్‌ఫిలిమ్స్
ఛోటేసర్కార్
సాధనా శశికళ హెలెన్
CHHOTE SARKAAR
సంగీతం: శంకర్ జైకిషన్

విజయవంతంగా నడుస్తున్న చిత్రాలు!

రాజేంద్రకుమార్
సమర్పించు
గఁవార్
Ganwaar
ఈస్ట్‌మన్‌కలర్
రాజేంద్రకుమార్
వైజయంతిమాల
సంగీతం: నౌషాద్

పుష్పాపిక్చర్స్
మన్ కీ ఆంఖే
ఈస్ట్‌మన్‌కలర్
వహీదా-ధర్మేంద్ర
సంగీతం
లక్ష్మీకాంత్
ప్యారేలాల్

మోహన్ [illegible]

Geetha
VIJAYA



అశేష ఆంధ్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో!
కుదరవల్లి సీతారామస్వామి సమర్పించు
శ్రీస్వరాజ్యలక్ష్మి ప్రొడక్షన్స్ వారి

రైతే రాజు

దర్శకత్వం
B.V.శ్రీనివాస్
నిర్మాత
కుదరవల్లి శ్రీరామమూర్తి
రచన
G.K.మూర్తి
సంగీతం
T.V.రాజు
ఛాయ
H.S.వేణు

ఆంధ్ర: విజయా కంబైన్స్
నైజాం: దివ్యదత్తా

గంగాధర
VIJAYA